Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 84, పేజీలు - 12

శుక్రవారం, జూన్ 9, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION.,
CHATRINAKA

# బీజేపీకి ఎందుకీ గందరగోళం.?



??తెలుగు రాష్ట్రాల్లో బీజేపీని ఎదగకుండా చేస్తోంది హైకమాండేనా.?
??కేసీఆర్‌తో రాజీ చేసుకున్నారన్న ప్రచారం జరుగుతున్నా ఎందుకు సైలెంట్.?
??ఏపీలో రెండు ప్రాంతీయ పార్టీలతో అంటకాగడం ఎందుకు.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ పెరుగుతున్నట్లుగా కనిపిస్తోంది కానీ ఎదగడం లేదు. దేశం మొత్తం ఎంతో కొంత ప్రభావాన్ని చూపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లు అయింది పరిస్థితి. అధికారానికి పోటీ పడుతున్నట్లుగా కనిపించినా తెలంగాణ బీజేపీ పరిస్థితి ఇప్పుడు ఇబ్బందికరంగా మారింది. ఏపీలో అయితే చెప్పాల్సిన పని లేదు. అయితే హైకమాండ్ వ్యూహాలు, ఢిల్లీ బీజేపీ రాజకీయాల కోసమే తెలుగు రాష్ట్రాల బీజేపీని హైకమాండ్ బలిపశువుల్ని చేస్తోందన్న అభిప్రాయం ఇప్పుడు గట్టిగానే వినిపిస్తోంది.

### తెలంగాణ బీజేపీ ఊపు ఒక్కసారిగా ఎందుకు తగ్గిపోయింది.?

తెలంగాణలో కొద్ది కాలం క్రితం వరకు బీజేపీ వర్సస్ బీఆర్ఎస్ గా పోటీ కనిపించింది. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అంటూ చాలా మంది పార్టీలో చేరిపోయారు. కానీ కర్ణాటక ఎన్నికల తర్వాత సీన్ మారిపోయింది. ఇప్పుడు తెలంగాణ బీజేపీలో అంచనాలు మారుతున్నాయి. నాయకత్వం మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. ఒకరి పైన మరొకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. పార్టీలో కొత్తగా చేరికలు లేవు. ఇదే సమయంలో కర్ణాటక ఎన్నికల తరువాత తెలంగాణ కాంగ్రెస్ లో మార్పు కనిపిస్తోంది. కొత్తగా చేరికలను ప్రోత్సహించేలా పార్టీ అగ్ర నాయకత్వం రంగంలోకి దిగింది. అందులో భాగంగా మాజీ ఎంపీ పొంగులేటి , మాజీ మంత్రి జూపల్లి తో సహా కొందరు బీజేపీలోకి వెళ్లిన నేతలు కాంగ్రెస్ లోకి తిరిగి వచ్చేందుకు లైన్ క్లియర్ అయింది. ఇదంతా ఎందుకు అంటే.. కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పినట్లుగా బీఆర్ఎస్‌తో బీజేపీ గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ అన్నట్లుగా ఉండటమేనని చెప్పాల్సిన పని లేదు. ఇలాంటి భావన రావడానికి అవకాశం కల్పించింది బీజేపీ హైకమాండే. లిక్కర్ స్కాంలో అందర్నీ అరెస్ట్ చేసినా కవితను అరెస్ట్ చేయకపోవడం.. బీజేపీ పై కాలు దువ్విన కేసీఆర్ సైలెంట్ కావడంతో ఏదో రాజీ ఒప్పందం జరిగిపోయిందన్న భావన అందరిలో ఏర్పడింది.

### ఢిల్లీ రాజకీయాల కోసం ఉమ్మడి ఏపీలోనూ బీజేపీ నిర్వీర్యం

గుజరాత్, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లలో ఒకప్పుడు బీజేపీకి ఒక్క సీటే ఉండేది. ఇప్పుడు గుజరాత్ లో తిరుగులేని స్థానంలో ఉంది. కర్ణాటకలో నిన్నటి వరకూ అధికారంలో ఉంది. కానీ ఏపీలో ఒక్క శాతం ఓట్లు కూడా తెచ్చుకోలేకపోతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులు ఉన్నా లేకపోయినా బీజేపీకి పది శాతం వరకూ ఓట్లు ఉండేవి. కొందరు బీజేపీ నేతలు గట్టి పోటీ ఇస్తూండేవారు. పొత్తులు లేనప్పుడు కూడా ఉభయగోదావరి జిల్లాలో బీజేపీకి పద్దెనిమిది శాతం వరకూ ఓట్లు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో కిషన్ రెడ్డి వరుసగా గెలుస్తూ వస్తున్నారు. చాలా నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ ఉంది. కానీ ఢిల్లీ రాజకీయాల కోసం పొత్తుల ప్రయోగాలు చేయడంతో పార్టీ బలం రాను రాను తగ్గిపోయింది.

### బీజేపీ బలపడకపోవడానికి కేంద్ర నాయకులే కారణం

బీజేపీ ఎదగలేకపోవడానికి రాష్ట్ర నాయకులు కారణం కాదు.. కేంద్ర నాయకత్వమే అసలు కారణం. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ అవసరాల కోసం.. ఏపీలో ప్రాంతీయ పార్టీలతో పరోక్షంగా అయినా సన్నిహిత సంబంధాలు కొనసాగించడం వల్ల సమస్యలు వస్తున్నాయి. కొన్ని సార్లు టీడీపీతో పొత్తు పెట్టుకోవడం.. కొన్ని సార్లు వైఎస్ఆర్‌సీపీ లాంటి పార్టీలతో అంతర్గత అవగాహనతో పోరాటాలు చేయకుండా ఉండటంతో సమస్య జటిలమవుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్ తో యుద్ధం చేయడానికి రెడీ అయిపోయారు. ఇప్పుడు సైలెంట్ అయ్యారు. కేసీఆర్ కు వ్యతిరేకం కాదు అన్న భావన రావడం వల్ల ఎక్కువ మంది పార్టీకి గుడ్ బై చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ అగ్రనేతల ఢిల్లీ రాజకీయ వ్యూహాలను ఆసరాగా చేసుకుని ప్రాంతీయ పార్టీల నేతలు ఎదిగే బీజేపీని మరింత పాతాళంలోకి నెట్టే ప్లాన్లు చేస్తున్నారు.

కేసీఆర్ .. ఇప్పుడు బీజేపీ పార్టీని పల్లెత్తు మాట అనడం లేదు. దీంతో అందరూ చేస్తున్న విమర్శలు నిజమేనన్న అభిప్రాయం కలుగుతోంది. దీని వల్ల కేసీఆర్ కు ఎలాంటి నష్టం జరగదు కానీ బీజేపీకి మాత్రం పూర్తి స్థాయిలో మైనస్ అవుతుంది. ఏపీలో రెండు ప్రధాన పార్టీలతో సన్నిహితంగా ఉండటం వల్ల బీజేపీ ఎదగలేపోతోంది. ఎప్పటికప్పుడు బీజేపీ నాయకత్వం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల పైన ఫోకస్ పెట్టిందని చెబుతూ ఉటారు. కానీ ఆ ఫోకస్ ఢిల్లీలో మద్దతు కోసమే. తమ పార్టీని తెలుగు రాష్ట్రాల్లో బలపరచాలని వారు అనుకోవడం లేదు. బలపడుతుందనుకునే సమయంలో ప్రాంతీయ పార్టీల ట్రాప్‌లో పడిపోతున్నారు. ఫలితంగా బీజేపీ ఎదగడం లేదు.

## వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికకు ఈసీ ఏర్పాట్లు

- వయనాడ్ లో మాక్ పోలింగ్ నిర్వహణ
- పిటిషన్ పెండింగ్ లో ఉన్న సమయంలో ఏర్పాట్లపై కాంగ్రెస్ ఆగ్రహం
- అధికారికంగా లేని ఎలాంటి నోటిఫికేషన్
- బరిలోకి ప్రియాంక గాంధీ.?



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేరళలోని వయానాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ సీనియర్ లీడర్, మాజీ చీఫ్ రాహుల్ గాంధీ సారథ్యం వహించారు. అయితే, మోడీ ఇంటి పేరు కేసులో గుజరాత్‌లోని సూరత్ కోర్టు ఆయనను దోషిగా నిర్ధారించిన తదనంతరం ఆయన పార్లమెంటు సభ్యత్వంపై అనర్హత వేటు వేశారు. దీంతో అప్పటి నుంచి వయానాడ్ సీటు ఖాళీగానే ఉన్నది. సూరత్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ గుజరాత్ హైకోర్టులో ఇంకా పెండింగ్‌లోనే ఉన్నది. ఇదంతా ఒక వైపు ఉండగా.. తాజాగా, వయానాడ్ లోక్‌సభ పరిధిలోని కోజికోడ్ జిల్లాలో మాక్ పోల్ నిర్వహించడం మిగతా 8లో

## రగులుతున్న రాజకీయ వేడి, గుంభనంగా తెలంగాణ ఓటర్




- అన్ని పార్టీలలో గుబులు పుట్టిస్తున్న తెలంగాణ ఓటరు
- హ్యాట్రిక్ కొట్టాలని బీఅర్ఎస్, అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాలు
- కాంగ్రెస్ పుంజుకోవడం తట్టుకోలేక పోతున్న బీఅర్ఎస్.
- కాంగ్రెస్ ను నిలవరించేందుకు పూర్తిస్థాయి దృష్టి సారించిన గులాభి పార్టీ

మిగతా 8లో

## ఏ-8 నిందితుడిగా అవినాష్ రెడ్డి

- సీబీఐ వెల్లడి



అమరావతి (ప్రశ్న న్యూస్) మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు వైఎస్ భాస్కర్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై నేడు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కోర్టు తీర్పు వెలువరించనుంది. వైఎస్ భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇవ్వొంటూ ఈ నెల 5వ తేదీన దాఖలు చేసిన కౌంటర్‌లో సీబీఐ పలు కీలక విషయాలు వెల్లడించింది. ఈ కేసులో వైఎస్ అవినాష్‌రెడ్డిని సీబీఐ ఎనిమిదో నిందితుడిగా చేర్చింది. గతంలో దాఖలు చేసిన మిగతా 8లో

## వేటాడకపోతే పులులు కూడా పిల్లులవుతాయ్

- కడప జిల్లాలో లోకేశ్ యువగళం

- పులివెందుల టీడీపీ కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమావేశం
- ఢీ అంటే ఢీ అనేవాళ్లనే తాను గుర్తిస్తానని స్పష్టీకరణ
- కేసులకు భయపడి ఇంట్లో ఉంటామంటే ప్రజలు హర్షించరని వెల్లడి
- ఇన్చార్జి వ్యవస్థలను ఎత్తివేస్తున్నామని వివరణ



**పులివెందుల (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో విపరీతంగా పన్నులు పెంచి ప్రజల్ని పీడిస్తున్నారని తెలుగు దేశం పార్టీ (టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. సొంత నియోజకవర్గం పులివెందుల ప్రజలు కూడా సీఎం జగన్ బాధితులే అని అన్నారు. ఈ మేరకు మిగతా 8లో

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు షాక్

- మహిళా కమిషన్ కీలక ఆదేశం



న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య లైంగిక వేధింపులకు పాల్పడినట్టుగా ఓ యువతి జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై జాతీయ మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. మిగతా 8లో

## ప్రతి మండలానికి 2 జూనియర్ కాలేజీలు

- అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు



అమరావతి (ప్రశ్న న్యూస్) ప్రతి మండలానికి రెండు జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి జూనియర్ కళాశాలలు ఏర్పాటు కావాలని ఆయన నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ పై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల అమలు తీరును, వాటి పురోగతిని గురించి అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఏడాది అన్ని తరహా ప్రభుత్వ స్కూళ్లలో టాప్ 10 ర్యాంకులను 64 మంది విద్యార్థులు సాధించారని సీఎంకు అధికారులు తెలిపారు. స్కూళ్లలో పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండేలా, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ అమలు జరిగేలా బదిలీలు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. యూనిట్ టెస్టుల్లో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి మరింత బోధన, శిక్షణ ఇచ్చేలా కార్యక్రమాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

### ప్రతి మండలానికి రెండు జూనియర్ కాలేజీలు

ప్రతి మండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు సూచించారు. ఒకటి బాలికలకు, రెండోది కో%--%ఎడ్యుకేషన్ ద్వారా నడిచే విధంగా చర్యలు ఉండాలని చెప్పారు. జనాభా అధికంగా ఉన్న ఆ మండలాల్లో రెండు గ్రామాలు లేదా, మిగతా 8లో

## శాంతి భద్రతల నిర్వహణలో తెలంగాణ నెంబర్ వన్

- రాచకొండ కమిషనరేట్ కార్యక్రమంలో పోలీసు సామాజిక సమ్మేళనం
- కార్యక్రమానికి హజరైన మంత్రులు తలసాని, మహమూద్ అలీ, మల్లారెడ్డి
- ఆహూతులను ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శాంతి భద్రతల నిర్వహణలో దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ నెంబర్ వన్ స్థానంలో ఉందని హెూం మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పోలీసు సామాజిక సమ్మేళనం కార్యక్రమం మేడిపల్లిలోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిగింది. మిగతా 8లో

## మేధోమథనం ముగిసింది.. ముహూర్తం ఫిక్సయ్యింది

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరికపై క్లారిటీ
- అధికారికంగా ప్రకటించేందుకు సిద్ధమవుతున్న పొంగులేటి
- వారంలోపు ఏరోజైనా ప్రకటించే అవకాశం



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజల్లో వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు అనే చర్చ కంటే ఖమ్మంలోని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో చేరబోతున్నారనే అంశంపైనే ఎక్కువ ఆసక్తి ఉంది. బీఆర్ఎస్ రెబల్‌గా మారిన పొంగలేటి శ్రీనివాస్ రెడ్డిని చాలా రోజులు భరించిన గులాబీ అధిష్ఠానం చివరిని సస్పెండ్ చేసింది. ఇక అప్పటి నుంచి పొంగులేటి ఎందులోకి వెళ్తారు, ఏ పార్టీ కండువా కప్పుకుంటారు అనే అంశాలపై గత కొంత కాలంగా తీవ్ర చర్చ మిగతా 8లో

## యువత స్కిల్ సంపాదించాలి ఉద్యోగం దానికదే వస్తుంది

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేటీఆర్




**మహబూబ్‌నగర్ (ప్రశ్న న్యూస్)** డబ్బులు చాలా మందికి ఉండవచ్చు కానీ మంచి చేయాలన కొందరికే ఉంటుందని, ఆ ఆలోచన రావడం గొప్ప విషయమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్ అంటే మైగ్రేషన్ అని ఇప్పుడు ఇరిగేషన్ అనేలా జిల్లా మారిందని అన్నారు. మహబూబ్‌నగర్ పిల్లలమర్రి రోడ్డులో ఉన్న బాలికల మిగతా 8లో

## 50 కొత్త మెడికల్ కాలేజీలకు కేంద్రం ఆమోదం

- ఏపీకి 5, తెలంగాణకు 12




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా 50 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రెండు తెలుగు మిగతా 8లో

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని నాగారం గ్రామంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలక్రమేనా ఉపాధి హామీ పథకాన్ని వీర్యం చేసే విధంగా విధివిధానాలను తీసుకువచ్చి పేద కూలీలకు జీవనోపాధి కోల్పోయే విధంగా చర్యలు చేపడుతుందని అన్నారు. గతంలో ఉన్నటువంటి నీరు, గడ్డపార, తట్ట, కాలినడక, ఉన్నటువంటి బిల్లులను తీసివేసి కేవలం ఇప్పుడు కేవలం కొలతలనే ఆధారంగా వారికి డబ్బులు ఇస్తా అనడం దీన్ని తీసేసే ధోరణిలో బిజెపి ప్రభుత్వం ఉందని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. గతంలో పనిచేసినటువంటి కూలీలకు గ్రూపులు ఉండేవి కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం గ్రూపులను తీసేసి వారిని కూలీ చేసుకుంటే అసలు ఎంత పడుతుందో అని కూడా అర్థం కాని విధంగా ఉపాధి హామీ పనులను ఉన్నటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ఆలోచన మానుకోవాలని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు రవి, కూలీలు రామ్ రాజయ్య, గోపి సతీష్, రాజ్యలక్ష్మి, తదితర కూలీలు పాల్గొన్నారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశంనలుమూలల నుండి వచ్చిన ఆఫీస్ బేరర్లు. రాష్ట్ర అధ్యక్షులను ఉద్దేశించి ప్రసంగించిన ఏఐసీసీ సెక్రెటరీ, మంథని నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అతని వెంట పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# త్వరితగతిన వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి.

### వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

### పెద్దపల్లి జిల్లా సహకార అధికారి మైఖల్ బోస్



మంథని (ప్రశ్న న్యూస్ ) వర్షాలు పడే సూచనలు ఉన్నందున వరి ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా సహకార అధికారి మైఖల్ బోస్ అన్నారు. గురువారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని మంథని ఏఎంసి, గోపాల్ పూర్, చిన్న ఓదాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి జిల్లా సహకార అధికారి మైఖల్ బోస్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సహకార అధికారి మైఖల్ బోస్ మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్నందున వరి ధాన్యం కొనుగోళ్లను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోనే అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న సంఘం మంథని కావడంతో ఇక్కడి ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయడంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు ఆయన తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు ధాన్యం వెనువెంటనే తూకం వేస్తూ రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ట్యాబ్ ఆపరేటర్లు కూడా వెనువెంటనే ధాన్యం కొనుగోలు, ట్రాన్స్పోర్టు వివరాలను ట్యాబ్లో నమోదు చేయాలని సూచించారు. డిసిఓ వెంట సహకార శాఖ మానిటరింగ్ అధికారి ముఫాసిర్ అహ్మద్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ ఉన్నారు.

# కట్టమైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊర చెరువుల పండగ సందర్భంగా ధర్పల్లి గ్రామ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో బోనాలు తయారుచేసి డప్పు సప్పులతో గ్రామపంచాయతీ నుండి చెరువు



కట్ట పైన ఉన్న మైసమ్మ తల్లి వద్దకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి చెరువు తొందరగా నిండి రైతులకు పంటలు ఉండాలని కోరుతూ చెరువు కట్ట మైసమ్మకు పూజలు నిర్వహించారు. కోడి,మేకల బలితో ఘనంగా జరుపుకున్నారు మధ్యాహ్నం భోజనాలు అనంతరం సాయంత్రం బతుకమ్మ ఉత్సవాలు ధర్పల్లి ఎంపీపీ నల్లసారిక హనుమంతరెడ్డి ధర్పల్లి మండల కేంద్రమైన గ్రామపంచాయతీ లో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హనుమంత్ రెడ్డి,వి డి సి చైర్మన్ రంజిత్, మిట్టపల్లి వెంకటేశ్వర్,గుండ్ల రాజన్న, ముదిరాజ్, మేరా శ్రీనివాస్, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చెలిమెల రాములు, గ్రామ సెక్రెటరీ సయిపొద్దీన్, ఆయకట్టు మాజీ చైర్మన్ అబ్దుల్ హమీద్, మజీద్, నజురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# సోడా హబ్ ను పరిశీలించిన మంత్రి కేటీఆర్

# పారిశ్రామికాభివృద్ధి ప్రభుత్వం చర్యలు



చౌటుప్పల్ (ప్రశ్న న్యూస్) పారిశ్రామికాభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీ రామారావు పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని సోడాహబ్ యూనిట్ ను మంత్రి కేటీఆర్ పరిశీలించారు. మల్కాపురంలో బొమ్మల తయారీ పార్కు శంకుస్థాపన సందర్భంగా మంత్రి హరిత పారిశ్రామిక పార్కులో పర్యటించారు. పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. సకల సౌకర్యాలతో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు తగిన ప్రోత్సహం కల్పిస్తున్నామని తెలిపారు. మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి పర్యటించారు.టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపన, అనుమతులు సరళతరంగా మారాయన్నారు.





సోడాహబ్ పరిశ్రమలోని యంత్రాలను , వాటి పనితీరును మంత్రి కేటీఆర్ ఆసక్తిగా తెలుసుకుని గోలిసోడా రుచిచూశారు. ఈ సందర్భంగా సోడా తయారీ విధానాన్ని కంపెనీ ప్రతినిధులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో సోడాహబ్ ఎండీ నందశ్రీనివాస్, కంపెనీ ప్రతినిధులు వెంకట్రావు, ఖాదర్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సోడాహబ్ పరిశ్రమ ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు.

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరురా చెరువుల పండుగ

### రాష్ట్రం జల కళ తో కళ కళ లాడుతోంది
### దశాబ్ది ఉత్సవాలు పండుగ
### వాతావరణాన్ని తీసుకొచ్చాయి.
### రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు.
### రాష్ట్ర ప్రజల సంక్షేమ%శీ% కోసం కృషి
### చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి



శంషాబాద్ (ప్రజా ప్రశ్న)తెలంగాణ రాష్ట్రం జల కళ తో కళ కళ లాడోతుందని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ పురపాలక పరిధి అదే విధంగా మండల పరిధి లోని తోండుపల్లీ నర్కుడా గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆరవ రోజు మన ఊరు మన చెరువు చెరువుల పండుగ కార్యక్రమం లో ఎంతో గనంఘ జరుగుతున్నాయి. గొల్లపల్లి కౌన్సిలర్ అశోక్ నర్కుడా గ్రామ సర్పంచ్ అదే విధంగా మండల జెడ్పీటీసీ నీరేటి తన్వి రాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పురపాలక చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి ప్రజా ప్రతి నిధులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శంషాబాద్ మున్సిపల్ పర్దిలోని గొల్లపల్లిలో గొల్లపల్లి చెరువు,శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో మల్లెవని చెరువు లో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మిషన్ కాకతీయ ద్వార



చెరువులలో పూడిక తీసి, కట్టలను పటిష్ట పరిచి తూములను,కాలువలను ,మరమ్మతులు చేసినందుకే ఈరోజు నియోజకవర్గంలోని అన్ని చెరువులు నిండుకుండల్లా మారాయని రైతన్నలకు వెన్ను దన్నుగా మూడు పంటల పంటకై సాగునీరు అందిస్తున్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలలో వలసలు లేవని, వేరే రాష్ట్రం నుంచి తెలంగాణకు పని కోసం వస్తున్నారని అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని 120 చెరువులు మరమ్మత్తు పనులకు గాను రూ.780 లక్షల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసి పనులను చేపట్టి ఆధునీకరించడం జరిగిదన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఆర్డీవో చంద్రకళ గారు,ఇరిగేషన్ ఈ ఈ కుశలకర్,జడ్పీటీసీ తన్వి రాజు, ఎంపీపీ జయమ్మ గారు,ప్రజాప్రతినిధులు, అధికారులు, మత్స్య కారులు,నాయకులు,రైతులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బిఅరెస్ వాళ్ళు వీలైతే పేద రైతల పొలాలకు

# పట్టాలు ఇప్పించండి కానీ వాళ్ల పొట్టమీద కొట్టకండి

### - బిఎస్పీ నాయకుడు రాచమల్ల జయసింహ

శంషాబాద్ (ప్రశ్న న్యూస్.)అన్యాయంగా లాక్కున్న గిరిజన కుటుంబాల భూములను తిరిగి వారికి ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్. పేద గిరిజనుల కోసం ప్రభుత్వం కేటాయించిన భూములను నయానో, భయానో కొంతమంది రియాల్టర్ వ్యాపారస్తులు లాక్కోవడం దారుణం. వారి భూములను వారికి ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు రాచమల్ల జయసింహ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండా గ్రామ శివారులోని సర్వేనెంబర్ 50/35, 50/85, 50/119 లో గిరిజనులకు చెందిన భూములను కొంతమంది రియాల్టర్ వ్యాపారస్తులు డబ్బులు ఎరవేసి భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా అన్యాయంగా తీసుకున్నారని బాధితులు సమాచారం ఇవ్వగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. అక్కడున్న కొంతమంది గిరిజనులను సంప్రదించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కొంతమంది అధికారులతో కుమ్మక్కై గిరిజనుల బిడ్డలకు చెందిన భూమిని అడ్డుకి పావుసేరుల బెదిరించి తీసుకుని దానికి ప్రహరీ నిర్మించి పొలంలోకి వారిని రాకుండా గేట్లు నిర్మించారు. అయితే తమ భూమి ఉందని వెళితే కొంతమంది స్థానిక బిఆరెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు స్థానిక గిరిజన రైతులు తెలిపారు. గతంలో పేద కుటుంబాలకు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన సీలింగ్ పట్టా భూమిని కొనేందుకు అధికారం ఉంటుందా? ఒకవేళ ఇట్టి భూమిని కొన్న వారిపై రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉంటుందా? ఇట్టి భూమిలో ప్రహరీ నిర్మించేందుకు అనుమతులు ఎవరిచ్చారు? ఇదే భూమిలో వెంచర్లు వేసేందుకు అనుమతులు ఎక్కడ నుంచి తీసుకొచ్చారు? ఈ మొత్తం వ్యవహారం అధికారులకు తెలిసిందా లేదా? ఇంత జరుగుతున్నా అధికారులు దీనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? దీని వెనుక అధికార పార్టీ పెద్దలు ఎవరైనా ఉన్నారా? ఇలాంటి ప్రశ్నలకు జవాబులు ఎవరిస్తారు? రెక్కాడితే గాని డొక్కాడని ఈ గిరిజన బిడ్డలకు న్యాయం ఎలా జరుగుతుంది? దీనిపై బహుజన్ సమాజ్ పార్టీ పోరాటం చేస్తుంది. సర్వేనెంబర్ 50 కి సంబంధించిన భూములను పూర్తిగా పరిశీలించి దీనిపై గిరిజన రైతులకు అన్యాయం చేస్తున్న వారు ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే వారిపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైతే మదనపల్లి గిరిజన బిడ్డల సమస్యను బిఎస్పీ పార్టీ రాష్ట్ర



అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి గిరిజన బిడ్డల భూములను కాపాడేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీని పై చట్టపరమైన పోరాటం చెయ్యటానికి కోర్ట్ కి కూడా వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు యాపచెట్టు యాదగిరి, చిన్నగండు భాస్కర్, , ఊటు అశోక్ ,పెద్దగండు నర్సింగరావు, కొమ్మూరి యాదయ్య గౌడ్, రాచమల్ల క్రాంతి మరియు రైతులు పాల్గొన్నారు.

# మురుమూరులో వైద్య శిబిరం





వాజేడు (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా వాజేడు మండలంలో మురుమూరు పంచాయతీ పరిధిలోని బిజినపల్లి మురుమూరు జి జెడ్ లోని గ్రామాలలో మండల మాత శిశు సంరక్షణ అధికారి క్రాంతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి గర్భవతులు బాలింతలు ఉన్న ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు గ్రామస్తులు వడదెబ్బ గురికాకుండా ఉండేందుకు సలహాలు సూచనలు వివరించి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేసి మీకు ఎప్పుడు కావలసిన ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఆశా కార్యకర్తల దగ్గర ఉంటాయని తెలియజేశారు ఈ సందర్భంగా వైద్య పరీక్ష చేయించుకున్న వారు 42 గర్భవతులు నాలుగు బాలింతలు ఐదు రక్తపూత సేకరణ 3 ఆర్ డి టి మూడు ఈ కార్యక్రమంలో వైద్య అధికారి క్రాంతి వైద్య సిబ్బంది కోటిరెడ్డి కన్యాకుమారి రాజేశ్వరి ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆర్థికంలో బ్రైట్ స్పాట్‌గా ఇండియా

ప్రస్తుత మాంద్యం పరిస్థితులను ఎదుర్కొంటూ మంచి వృద్ధితో ముందుకు సాగుతున్న దేశం ఏదైనా ఉంది అంటే అది కేవలం ఇండియా మాత్రమే. ప్రపంచ ఆర్థికంలో ఓ బ్రైట్ స్పాట్ గా పలు అంతర్జాతీయ స్థాయి సంస్థలు భారత్ ను ప్రశంసలతో ముంచెత్తిన సంగతులు విన్నాం. అయితే 24 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ వృద్ధిపై తన అంచనాలను ప్రపంచ బ్యాంకు సవరించింది. భారతదేశ జీడీపీ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంక్ తగ్గించింది. అదే సమయంలో ప్రపంచ వృద్ధి పట్ల సానుకూల దృక్పథాన్ని కనబరిచింది. తాజా గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ నివేదిక ప్రకారం.. జనవరిలో ప్రకటించిన మునుపటి అంచనా 6.6 శాతతో పోలిస్తే 24 ఆర్థిక సంవత్సరంలో ఇండియా జీడీపీ వృద్ధి కొద్దిగా మందగించి 6.3 శాతానికి పరిమితం అవుతుందని పేర్కొంది. అధిక ద్రవ్యోల్బణం మరియు పెరుగుతున్న రుణాల ఖర్చులు జీడీపీ వృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు ప్రపంచ బ్యాంకు తెలిపింది. అయితే ఇప్పుడిప్పుడే ద్రవ్యోల్బణం గాడిలో పడటం, ప్రభుత్వ సంస్కరణల ఫలితంగా 26 ఆర్థిక సంవత్సరం నాటికి వృద్ధి స్వల్పంగా మెరుగుపడుతుందని నివేదిక వెల్లడించింది. తలసరి జీడీపీ వృద్ధి పరంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని నిలుపుకోగలదని అంచనా వేసింది. గతేడాది 3.1 శాతం వృద్ధి అనంతరం 2023లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గణనీయమైన మందగమనాన్ని ఎదుర్కొంటుందని అంచనా వేయబడింది. ఈ సమయంలో వృద్ధి అంచనా 2.1 శాతం మాత్రమే. అధిక ద్రవ్యోల్బణ రేట్లను అరికట్టే లక్ష్యంతో కొనసాగుతున్న ద్రవ్య విధానాన్ని కఠినతరం చేయడమే దీనికి కారణమని చెప్పవచ్చు. ప్రపంచ వృద్ధి రికవరీ అంచనాలు జనవరిలో 1.7 శాతం కాగా.. ప్రస్తుత అంచనాలు ప్రపంచ వృద్ధిని 2.4 శాతం వద్దకు చేరుకోనున్నట్లు తెలుస్తోంది.2023-24 ఆర్థిక సంవత్సరానికి భారత ఆర్థిక వృద్ధి రేటు అంచనాను ప్రపంచ బ్యాంకు 6.3 శాతానికి తగ్గించింది. గత జనవరిలో ప్రపంచ బ్యాంకు ప్రకటించిన అంచనా కంటే ఇది 0.3 శాతం తక్కువ. అయితే.. ప్రైవేట్ కన్‌జంప్షన్, పెట్టుబడుల్లో భారతదేశం హాట్ స్పాట్‌లో ఉందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. సేవల రంగం వృద్ధి కూడా బలంగా ఉందని చెప్పింది. 2022 ద్వితీయార్థంలో క్షీణత తర్వాత, 2023లో తయారీ రంగంలో పరిస్థితి మెరుగుపడుతోంది. "2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వృద్ధి రేటు మరింత మందగించి 6.3 శాతానికి చేరుకుంటుందని అంచనా.

ఇది, జనవరి అంచనా కంటే 0.3 శాతం తక్కువ" - ప్రపంచ బ్యాంక్‌భారత్‌లో వృద్ధి రేటు మందగించడానికి అధిక ద్రవ్యోల్బణం, రుణ వ్యయాలు పెరగడం కారణమని, దీని వల్ల ప్రైవేట్ వినియోగంపై ప్రభావం పడుతుందని ప్రపంచ బ్యాంక్ తన రిపోర్ట్‌లో పేర్కొంది.వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్ ప్రకారం, "భారత్‌లో వివిధ సంస్కరణలు అమలు చేస్తున్న నేపథ్యంలో, ఆశించిన స్థాయికి ద్రవ్యోల్బణం దిగి రావడం వల్ల 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి కొంతమేర పుంజుకోవచ్చు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ు వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారతదేశం నిలుస్తుంది".2023 ప్రారంభంలో, భారతదేశ ఆర్థిక వృద్ధి మహమ్మారి ముందు దశాబ్దంలో సాధించిన స్థాయి కంటే తక్కువగా ఉంటుందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. అధిక ధరలు, పెరుగుతున్న అప్పుల వ్యయం కారణంగా ప్రైవేట్ పెట్టుబడులు ప్రభావితం కావడమే దీనికి కారణంగా వెల్లడించింది.గ్లోబల్ ఎకనమిక్ ప్రాస్పెక్ట్స్‌పై తన తాజా నివేదికలో, 2022లో 3.1 శాతంగా ఉన్న ప్రపంచ వృద్ధి రేటు 2023లో 2.1 శాతానికి తగ్గుతుందని వరల్డ్ బ్యాంక్ వెల్లడించింది. చైనా మినహా, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ు వర్ధమాన ఆర్థిక వ్యవస్థల వృద్ధి రేటు గత సంవత్సరంలో నమోదైన 4.1 శాతం నుంచి ఈ సంవత్సరం 2.9 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ఇది, వృద్ధి రేటులో భారీ క్షీణతను చూపుతోంది.ప్రపంచ బ్యాంక్ గ్రూప్ ప్రెసిడెంట్‌గా కొత్తగా పగ్గాలు చేపట్టిన అజయ్ బంగా, "పేదరికాన్ని తగ్గించడానికి, సంపద పెంచడానికి ఖచ్చితమైన మార్గం ఉపాధి కల్పన. వృద్ధి మందగిస్తే ఉద్యోగాల సృష్టి కూడా కష్టమవుతుంది.

వృద్ధి రేటు అంచనాలు 'విధి రాత' కాదని గమనించడం ముఖ్యం. దీనిని మార్చడానికి మనకు అవకాశం ఉంది. అయితే మార్పు కోసం మనమందరం కలిసి పనిచేయాలి" అని చెప్పారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా, భారత సంతతికి చెందిన అజయ్ బంగా గత శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు.

## పోలీస్ స్టేషన్ ఫేస్ బుక్ హ్యాక్

**హైదరాబాద్ :** సైబర్ మోసాలు ప్రపంచానికి అతిపెద్ద సవాలు. ఒక్క చోటే కాదు.. అన్ని చోట్లా ఈ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్ల అకృత్యాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా పేజీలను హ్యాక్ చేసి డబ్బులు దండుకుంటున్నారు. సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తులు, సంస్థల సోషల్ మీడియా పేజీలను హ్యాక్ చేస్తూ సందడి చేస్తున్నారు. ఇక తాజాగా హ్యాకర్లు పోలీసులనే టార్గెట్ చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ ఫేస్‌బుక్ పేజీనే హ్యాక్ చేశారు. విదేశాల నుంచి వచ్చిన హ్యాకర్ ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ అధికారిక పేజీకి వీడియోను ట్యాగ్ చేశాడు. ఈ పరిణామంతో అప్రమత్తమైన పోలీసులు విషయాన్ని బయటకు తీసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. పోలీసు శాఖ అధికారిక సోషల్ మీడియా ఖాతాల నిర్వహణపై పౌరులుగ్ర్గ్భుంతి వ్యక్తం చేశారు.హైదరాబాద్ ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్‌లోని ఫేస్‌బుక్ పేజీని హ్యాక్ చేసి అక్కడ అసభ్యకర వీడియోలను అప్‌లోడ్ చేశారు. మొత్తం నాలుగు వీడియోలను హ్యాకర్లు పోస్ట్ చేశారు. అన్ని వీడియోలు ఒకేసారి అప్‌లోడ్ చేయబడినట్లు కనిపిస్తోంది. ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారిక ఫేస్‌బుక్ పేజీ హ్యాక్ చేయబడింది. సైబర్ నేరగాళ్లు ఈ పేజీని హ్యాక్ చేసి.. అందులో న్యూడ్ వీడియోలను అప్‌లోడ్ చేశారు. కొందరు విదేశీ మహిళలు ఈ పేజీలో అసభ్యకరమైన వీడియోలను పోస్ట్ చేశారు. వెంటనే అప్రమత్తమైన ఆసిఫ్ నగర్ పోలీసులు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పుడు కూడా ఫేస్ బుక్ పేజీలో వీడియోలు డిలీట్ కాకపోవడం గమనార్హం. పోలీస్ స్టేషన్ ఫేస్‌బుక్ పేజీలో ఈ వీడియోలను ఎవరు అప్‌లోడ్ చేశారు? హ్యాకింగ్ ఎవరు చేయాలనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జూన్ 8 అర్ధరాత్రి దాటిన తర్వాత ఫేస్‌బుక్ పేజీ హ్యాక్ అయినట్లు అధికారులు గుర్తించారు.కానీ ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్‌లోని ఫేస్‌బుక్ పేజీ కొన్ని రోజులుగా యాక్టివ్‌గా లేదు. ఈ పేజీ నుండి చివరి పోస్ట్ డిసెంబర్‌లో ఉంది. ఇదిలా ఉండగా ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ ఫేస్‌బుక్ పేజీ ఇటీవల యాక్టివ్‌గా లేదు. ఈ పేజీ నుండి చివరి పోస్ట్ డిసెంబర్‌లో ఉంది. మొత్తం నాలుగు వీడియోలను హ్యాకర్లు పోస్ట్ చేశారు. అన్ని వీడియోలు ఒకేసారి అప్‌లోడ్ చేయబడినట్లు కనిపిస్తోంది.

## సచివాలయ విధులతోబాటు శుభ్రత పాటించండి

**- కమిషనర్ హరిత**

**తిరుపతి** సచివాలయ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించడంతోబాటు కార్యాలయాన్ని శుభ్రంగా వుంచుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి నగర పరిధిలోని 5 డివిజన్ 1,2 సచివాలయాలను కమిషనర్ హరిత కార్పొరేటర్ పుల్లూరు అమరనాధ రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ కార్యాలయానికి పనిపై వచ్చే ప్రజలతో ఓపికగా, అర్థమయ్యేలా మాట్లాడాలని, ప్రభుత్వ పథకాల గురించి విపులంగా వివరించాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలన్నారు. శానిటేషన్ విషయంలో ఎప్పటికప్పుడు ప్రజలని చైతన్యవంతం చేయాలని, తడి పొడి చెత్తలను వేరు వేరుగా అందించేలా చూడడంతోబాటు, క్రమం తప్పకుండా యూజర్ చార్జీలు సకాలంలో వసూళ్ళు చేయాలన్నారు. యూజర్ చార్జీలు వసూలు చేసే భాధ్యతను వాలంటీర్లపైకి వదిలేయ కుండా శానిటేషన్ సెక్రటరీ, అడ్మిన్లు కూడా పర్యవేక్షించాల్సిందేనని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ స్పష్టం చేసారు. కార్పొరేటర్ అమరనాధ్ రెడ్డి మాట్లాడుతూ తమ వార్డుకు ఆధార్ సెంటర్ మంజూరు అయిందని చెబుతూ, ఆధార్ సెంటర్ నిర్వహణకు సచివాలయం ముందర ఒక రూము ఏర్పాటు చేయించాలని చెప్పడంతో, పరిశీలిస్తామని కమిషనర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.రామ్మోమోహన్ రెడ్డి, అడ్మిన్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పల్నాడులో మృగజీవులు.. భయంతో జనాలు

**గుంటూరు :** ఈ మధ్య జనావాసాలోకి పులులు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. నెలరోజుల క్రితం రెండు పెద్ద పులులు పల్నాడు జిల్లాలో ప్రత్యక్షమవ్వడం కాగా ఇప్పుడు మరో చిరుత పులి సంచరించడం కలకలం రేపుతోంది. నాగార్జునసాగర్ శ్రీశైలం రిజర్వ్ ఫారెస్ట్ ను పులుల అభయారణ్యంగా మార్చిన విషయం తెలిసిందే. అయితే పులుల ప్రాణానికి అత్యంత సమీపంలోనే ఈ ఎన్?ఎస్?టీ?ఆర్ ఉంది. అభయారణ్యం నుండి నెల రోజుల క్రితం బయటకొచ్చిన రెండు పులులు పల్నాడు అటవీ ప్రాంతంలోకి ప్రవేశించాయి. అంతేకాకుండా దుర్గి మండలం గజాపురం పొలాల్లో ఆవుపై దాడి చేసి చంపేశాయి. ఆ తర్వాత రాజానగరం, కాకిరాలలో సంచరించినట్టు స్థానికులు గుర్తించారు.దీంతో ఒక్కసారిగా అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రెండు పులులు సంచరిస్తున్నట్లు గుర్తించామని అయితే అవి మనుషులని తినేవి కావని ప్రజలు భయపడవద్దని చెప్పారు. ఆ తర్వాత ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి పులులు కదలికలను ట్రాక్ చేశారు. ఇరవై రోజుల తర్వాత తిరిగి అవి ఎన్?ఎస్?టీటీఆర్?లోకి వెళ్లిపోయినట్లు ట్రాప్ కెమెరాల ఆధారంగా గుర్తించారు. దీంతో పల్నాడు జిల్లా వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

ఇది జరిగిన నెల రోజుల తర్వాత గురజాల పట్టణంలో మరో చిరుత సంచారం కలకలం రేపింది. పట్టణంలోని మాడుగుల రోడ్డులోని జియో టవర్ వద్ద చిరుత సంచరించినట్లు స్థానికులు గుర్తించారు.వెంటనే అటవీ శాఖ అధికారులు సమాచారం ఇచ్చారు. పాద ముద్రలను బట్టి నాలుగేళ్ళ వయస్సున్న చిరుతగా అధికారులు గుర్తించారు. ఈ చిరుత ఎటు వైపు నుండి వచ్చింది ఎటు వెళ్లింది అన్న అంశాన్ని తేల్చేందుకు ఐదు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షిస్తున్నారు. స్థానికులు ఎవరు భయపడవద్దని పల్నాడు జిల్లా డీఎఫ్ఓ రామచంద్రరావు చెప్పారు. చిరుతలు మనుషులపై దాడి చేసే అవకాశం లేదని కేవలం వన్య ప్రాణులపైనే మాత్రమే దాడి చేస్తాయంటున్నారు. చిరుతను అడవిలోకి మళ్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అయితే పెద్ద పులులు భయాందోళనలు తొలగిపోకముందే చిరుత సంచారంతో పల్నాడు వాసులు బెంబేలెత్తి పోతున్నారు.

**ఇటీవలే ఏలూరు జిల్లాలో పులి సంచారం** ఏలూరు జిల్లాలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో చిరుత సంచారం కనిపించింది. ఈరోజు తెల్లవారుజామున ప్రాజెక్టులో కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారుకు చిరుత పులి అడ్డం వచ్చింది. ఒక్కసారిగా కారుకి అడ్డంగా చిరుత రావడంతో వాళ్లంతా భయపడ్డారు. అయితే కారును చూసినా.. అందులో ఉన్న వ్యక్తులు చూసినా... చిరుత పులి ఏమీ అనకుండా అక్కడ నుండి వెళ్లిపోయింది. పోలవరం మండల గ్రామాలను అధికారులు గతంలోనే ఖాళీ చేయించడంతో... ప్రస్తుతం ఖాళీగా ఉన్న గ్రామాల్లో అడవి జంతువులు తిరుగుతున్నాయి. ఇక్కడికి చాలా దగ్గరలోనే పాపికొండల అభయారణ్యం ఉండడంతో ఖాళీ అయిన 19 గ్రామాలలో.. అడవి జంతువులు సంచరిస్తున్నాయి. రాత్రి వేళలో గోదావరి నది వద్దకు వచ్చి నీరు తాగుతున్నట్లు కార్మికులు చెబుతున్నారు. కార్మికులతోపాటు అక్కడ పని చేస్తున్న అధికారులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు, ఎటు నుంచి చిరుత పులి వస్తుందో తెలియక గజగజా వణికిపోతున్నారు.

## చంద్రబాబుపై మారుతున్న ఏపీ బీజేపీ నేతల స్వరం

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల ఢిల్లీకి వెళ్లి అమిత్ షా , జేపీ నడ్డాలతో సమావేశం అయ్యారు. అప్పటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ, బీజేపీ పొత్తులపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీతో పొత్తులు ఉండవని బండి సంజయ్ చెబుతున్నారు. అదే సమయంలో చంద్రబాబు వెళ్లి అమిత్ షాను కలిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు కూడా దాదాపుగా అదే చెబుతున్నారు. అయితే పొత్తులు ఉండవని నేరుగా ప్రకటించడం లేదు. గతంలోలా టీడీపీపై ఘాటు విమర్శలు చేయలేదు. చంద్రబాబు రాజకీయాల్లో సీనియర్ నాయకుడని.. ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిస్తే తప్పేమిటని సోము వీర్రాజు విజయవాడలో ప్రశ్నించారు. చాలా మంది నేతలు కలుస్తూనే ఉంటారని చెప్పారు. అయితే చంద్రబాబు, అమిత్ షా భేటీపై ఏపీ నేతలకు సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు.

అంటే చంద్రబాబుతో భేటీ మొత్తం పూర్తిగా ఢిల్లీ స్థాయి రాజకీయాల కోణంలోనే జరిగిందని చెబుతున్నారు. అయితే సోము వీర్రాజు గతంలో మాదిరిగా టీడీపీ, చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేయడం లేదు. చంద్రబాబుపై వీలైనంత గౌరవం చూపిస్తూండటం బీజేపీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఉదయం శ్రీవారిని దర్శించుకున్న విష్ణువర్ధన్ రెడ్డి ఆలయం వెలుపల టీడీపీతో పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు కాలం చెల్లిందని, కేవలం బీజేపీతో మాత్రమే అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి అమిత్ షాను కలవడంలో ఎలాంటి రాజకీయం లేదని, ఎలాంటి పొత్తు ఉండబోతుందని స్పష్టం చేశారు... ఈ నెల 9, 10 తేదీల్లో బిజెపి జాతీయ అధ్యక్షుడు తిరుపతి, శ్రీకాళహస్తిలో పర్యటించనున్నారని, ఈనెల 11వ తేదీ విశాఖలో జరిగే బీజేపీ బహిరంగ సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరు కానున్నారని చెప్పారు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని చెప్పిన ఆయన, రానున్న పది నెలల పాటు 20 లక్షల ఇళ్లకు కరపత్రాల ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజలకు అధికార పార్టీ వైఫల్యంను తెలియజేస్తామన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయో లేదో ఎవరికీ తెలియదు. సొంత పార్టీ నేతలకూ తెలియదు. అయితే చంద్రబాబు వెళ్లి కలవడం మాత్రం .. వారిలో గందరగోళానికి కారమం అవుతోంది. పొత్తులు ఉంటాయని మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది.

## మంత్రి ప్రశాంత్ రెడ్డి పర్యటనలో అపశృతి

**నిజామాబాద్** గురువారం నాడు జరుగుతున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి పర్యటనలో అపశృతి దొర్లింది. భీంగల్ మండలం పురానీపేట్ లో ఊరూరా చెరువుల పండగ లో పెను ప్రమాదం తప్పింది. మంత్రి ప్రశాంత్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ కార్యకర్తలు బాణా సంచా కాల్చారు. ప్రమాదవశాత్తూ టెంట్ కు మంటలను అంటుకుని వ్యాపించాయి. ఎవరికీ ఏమీ కాలేదు.

## విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంముందు బీజేవైఎం అందోళన

**హైదరాబాద్** విద్యారంగ సమస్యలపై లకిడికాపూల్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. రాష్ట్రం లోని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల వసూళ్లను అరికట్టేందుకు... వెంటనే ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలని అందోళనకారులు డిమాండ్ చేసారు. ప్రభుత్వ పాఠశా లల నిర్వీర్యం కాకుండా పాఠశాలలో మెరుగైన మౌలిక, ఆధునిక వసతులు కల్పిస్తూ... విద్యా శాఖ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి. ఒకే పేరుతో అక్రమంగా నడుస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను నిషేధించాలని నినాదాలు చేసారు. నిరసనకారులు ?? కార్యాలయ గేటు లోపలికి వెళ్లేందుకు యత్నించడం తో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

## డబ్బులకోసం రైతుల ధర్నా

**జగిత్యాల** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి లో ధాన్యం కొనుగోలు చేసి 15 రోజులు గడుస్తున్నా డబ్బులు చెల్లించడం లేదని రైతులు ధర్నాకు దిగారు. రైతు పన్నాల నారాయణరెడ్డి పురుగుల మందు డబ్బాతో ఉమా మహేశ్వర ఆలయ కమాన్ ఎక్కి నిరసన తెలిపాడు

## నగరంలో ముసుగు దొంగల హల్ చల్

**నిజామాబాద్** నిజామాబాద్ నగరంలో ముసుగు దొంగలు హల్ చల్ చేసారు. అర్ధరాత్రి ముసుగులు ధరించి షో రూమ్ లోకి ప్రవేశించారు. లక్ష రూపాయల నగదు అపహరించారు. సెక్యూరిటీ గార్డు ఉండగానే దుండగులు వెనక నుంచి చొరబడ్డారు. మహారాష్ట్ర కు చెందిన ముఠా గా పోలీసులు అనుమానిస్తున్నారు. సిసి ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏసీబీ వలలో అవినీతి ఎస్ ఈ బి అధికారులు



**శ్రీకాకుళం** జి సిగడం మండలం నిద్దం గ్రామానికి చెందిన ఒక యువకుడు పొందూరు సమీపంలో ఐదు మద్యం సీసాలతో ఎస్ ఈ బి అధికారులకు పట్టుపడ్డాడు. దీనిపై కేసు నమోదు చేయకుండా ఉండే అందుకు ఎస్ ఈ బి సిఐ శ్రీనివాసరావు ఎస్సై కే మురళి 15 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసాడు. రూ 15 రూపాయలు ఇస్తే నీకు బదులుగా వేరే వ్యక్తిని పెడతామని చెప్పారు. ఘటన జరిగిన రోజు నుండి బాధితుడిని ప్రతిరోజు స్టేషన్స్ చుట్టూ తిప్పుతున్నారు. దీనితో విసుగు చెందిన బాధితుడు ఏసీబీ అధికారులకు ఆశ్రయించాడు. అధికారులు సలహా మేరకు డబ్బులు ఇస్తానని సిఐ శ్రీనివాస్ కు ఫోన్ చేశాడు. తను విశాఖపట్నంలో ఉన్నానని చెప్పగా అక్కడ ఉన్న ఎస్ఐ మురళి రూ: 15000 రూపాయలు ఇమ్మని చెప్పారు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ 15000 రూపాయలు ఇస్తుండగా పట్టుకున్నారు. గతంలో 2016 సిఐ శ్రీనివాసరావు గంజాయి స్మగ్లింగ్ కేసులో ఏసీబీ అధికారులు పట్టుబడ్డాడు అని తెలిపారు. ఈ దాడిలో డిఎస్పి తో పాటు సిఐలు భాస్కరరావు, హరి ,ఎస్సై సత్య రావు, చిన్నం నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అమర్ నాథ్

**పెందుర్తి** రాష్ట్రంలో అన్ని ప్రధాన రోడ్లు సుందరంగా తయారు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తిలో అనకాపల్లి నుంచి ఆనందపురం వెళ్లే మార్గాన్ని 12 కోట్ల రూపాయలతో నిర్మించి నున్న రోడ్డు విస్తరణ పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే ప్రధాని రహదారిని 6500 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని ప్రధాని ప్రాంతాలను రోడ్డు పనులను సర వేగంగా నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజు, పెందుర్తి 96 వార్డు వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు దాడి ఉమామహేశ్వరరావు కొంతమంది వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై కాలిపోయిన కారు

**చిత్తూరు** చెన్నై నుండి తిరుపతికి వస్తున్న కారు నగిరి లో ప్రమాదానికి గురైంది. నగిరి దగ్గర వస్తున్న కారులో కాలిన వాసన రావడం గమనించిన ప్రయాణికులు అప్రమత్తమై ఒక్కసారిగా కారుని ఆపి కారులో నుంచి దిగేశారు. ఒక్కసారిగా చెలరేగిన మంటలు ఫైర్ సిబ్బందికి తెలియజేయగా ఫైర్ వచ్చేసరికి కారు పూర్తిగా కాలిపోయింది. కారులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు

## నకిలీ విత్తనాల ముఠా గుట్టు రట్టు

**వరంగల్** నకిలీ విత్తనాల తయారీదారులను ముఠా సభ్యులను వరంగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుండి సుమారు రెండు కోట్ల 11 లక్షలు విలువ గల నకిలీ విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాలతో పాటు ఒక డీసీఎం ఒక కారులతో పాటు విత్తనాల తయారీ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. 15మందిని అరెస్ట్ చేసిన పోలీసులు 21లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాల తయారు చేస్తున్న ముఠాలో మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీస్ కమిషనర్ రంగనాథ్ తెలిపారు. రైతులను మోసం చేసిన నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మకం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో దాడులు చేశామని.. నిందితుల పై పీడీ యాక్ట్ పెడుతున్నామని తెలిపారు.

## మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారుల దాడులు

**హైదరాబాద్ :** నగరంలోని మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. గత మూడు రోజులుగా డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మెడికల్ షాపుల్లో నాసిరకం మందుల విక్రయాలతో పాటు అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న వారిపై డ్రగ్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. అనుమతులు లేకుండా మందులు విక్రయిస్తున్న దుకాణాలపై డ్రగ్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అనుమతులు లేకుండా డ్రగ్స్ టాబ్లెట్స్ అమ్ముతున్న మెడికల్ షాప్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.నగరంలోని 20 మెడికల్ షాప్ లపై డ్రగ్స్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. హెచ్ న్యూ తోపాటుగా డ్రగ్స్ కంట్రోల్ జాయింట్ ఆపరేషన్ లో అక్రమ దందా బయటపడింది.యువతకు మెడికల్ షాప్ యజమానులు మత్తు టాబ్లెట్స్ అల్ప్రాజూలు అమ్ముతున్నట్లు గుర్తించారు. మత్తు టాబ్లెట్స్ కు అలవాటు పడ్డ యువకులు నేరాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. డబ్బుకు ఆశపడి మెడికల్ యజమానులు మొత్తం టాబ్లెట్స్ అమ్ముతున్నట్లు తెలిపారు. అక్రమంగా మందులు అమ్మకాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. పలు మెడికల్ షాపులపై అధికారులు దాడులు నిర్వహించి.. లైసెన్సులను రద్దు చేశారు.లైసెన్సులను రద్దు చేసిన మెడికల్ షాపులు ఇవే..× కోఠి ఇందర్ బాగ్ లోని గణేష్ ఫా ర్మాస్యూటికల్స్, అంబర్ పేటలోని బయోస్పియర్ ఎంటర్ప్రైజెస్ అంబర్పేట్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేసినట్లు వెల్లడించారు.× నాంపల్లిలో సర్దార్ మెడికల్ హాల్ 3 రోజులు సస్పెండ్ చేశారు.× అక్షయ మెడికల్, జనరల్ స్టోర్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేసినట్లు వెల్లడించారు.× నాంపల్లిలోని హైదరాబాద్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ వారం రోజుల పాటు అమ్మకాలు నిలిపివేతకు ఆదేశాలు జారీ చేశారు.× లంగర్ హౌస్ ఆర్ఎస్ వైద్య సాధారణ దుకాణాలు రద్దు× చార్మినార్ లోని భారత్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ మూడు రోజుల సస్పెన్షన్.× హుమాయున్ నగర్ లో అల్హమా మెడికల్ అండ్ జనరల్ స్టోర్ 15రోజులు అమ్మకాలు నిలివేశారు.× ఉప్పల్లోని శ్రీ అయ్యప్ప మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్× గౌలిగూడలోని గోకుల్ మెడికల్ షాప్ రెండు రోజులు,× చార్మినార్ లోని మీరా మెడికల్ షాప్ ను వారం మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

## మిత్రమా ఇది ప్రమాదం..
## రహదారుల పై ప్రమాదకర ప్రయాణం.



శంషాబాద్ (ప్రశ్న న్యూస్) ఇలా ప్రమాదకరం తెలిసినా నిర్లక్ష్యంగా ప్రయాణం చేస్తున్నారు.పై దృశ్యం చూస్తే ఎంత ప్రమాదమో చూడండి బుధవారం రాళ్ల గూడా లో మధ్యాహ్నం ఓ బైక్ పై.ప్రయాణం చేస్తున్న వ్యక్తి తాను హెలిమెంట్ లేకుండా డ్రైవింగ్ చేయడమే కాకుండా సెల్ ఫోన్ మాట్లాడుతూ ముందు ఓ వాహనం ఉంది అని కూడా చూడకుండా తన పక్కన ఉన్న ఓ బాలుడు సైకిల్ నడిపిస్తున్న బాలుణ్ణి సైకిల్ నెట్టుతూ ప్రమదాకరంగ.నిర్లక్ష్యంగా రహదారి పై ఇలా ప్రయాణం చేయడం ఎంత దారుణం బైక్ నడిపే వ్యక్తి ప్రమాదకరం ముందు.ప్రమాదకరం తను పక్క నున్న బాలుడు కూడా ప్రమాదకరం ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలు చేయడం చాలా తప్పని గ్రహించాలి.

## అనాధ పిల్లల మధ్య పాత్రికేయుడు "సురేష్"
# జన్మదిన వేడుకలు
### - అనాధ ఆశ్రమం కుఫ్యాన్ వితరణ



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గూడూరు పట్టణంలోని అడివి కాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీ అనాధ ఆశ్రమంలో గురువారం అనాధ పిల్లల మధ్యసీనియర్ పాత్రికేయులు, బెస్ట్ ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు. సురేష్ గురువారం జన్మదిన వేడుకలు వృద్ధులు పిల్లలు మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పిల్లలకు కేక్ కట్ చేసి మిఠాయిలు, కేకులు పంచిపెట్టారు. సీలింగ్ ఫ్యాను ఆశ్రమానికి అందజేశారు. అనంతరం పాత్రికేయులు ఆత్మకూరు సురేష్ మాట్లాడుతూ పిల్లలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. పిల్లలు బాగా చదువుకుని విద్యావంతులుగా ఎదిగి పదిమందికి సేవ చేయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. వృద్ధులు పిల్లలు అందరు కలిసి గాడ్ గ్రేస్ సొసైటీ అనాధ శరణాలయం తరపున పాత్రికేయులు ఆత్మకూరు సురేష్ కు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. నిండు నూరేళ్లు కలకాలం జీవించాలని పాత్రికే రంగంలో ఎన్నో ఉన్నత పదవులు పొందాలని వృద్ధులు, పిల్లలు, ముస్లిం మైనార్టీ నేత అబ్దుల్ సయ్యద్ గఫూర్, గాడ్ గ్రేస్ సొసైటీ నిర్వాహకులు కూరపాటి రవీంద్ర బాబు, సురేష్, పాత్రికేయులు కిషోర్ కుమార్ , ,నిరంజన్ , లక్ష్మణ్ తదితరులు దీవించారు.

## ప్రజలకు సేవ చేయడంలో బిఎల్ఆర్ కు సాటి లేరు
### : మంత్రి జగదీశ్వర్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందినా నర్సింహా రావు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమార్తె ఎస్.గీతాంజలి మెడిసిన్ సీటు సంపాదించి మమత మెడికల్ కాలేజీ ఖమ్మం లో మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని ద్వితీయ సంవత్సరంచదువుతుంది.మొత్తం 5 సంవత్సరాల ఫీజు ను చెల్లిస్తామని ప్రకటించిన నే పథ్యంలో మొదటి సంవత్సరం ఫీజు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చెల్లించిన బి ఎల్ అర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ద్వితీయ సంవత్సరం ఫీజు ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినికి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా,సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న బండారి లక్ష్మారెడ్డి ప్రజాసేవ చేయటంలో ఉప్పల్ నియోజకవర్గంలో తనకు ఎవరూ సాటి లేరని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి తన వంతు సహాయం చేయడంలో బండారి లక్ష్మారెడ్డి లాంటి నాయకులు భారస పార్టీలో ఉండడం పార్టీ కి కార్యకర్తలకు నియోజకవర్గ నాయకులకు బలమని ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి ని మంత్రి జగదీశ్వర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ కంటేస్టెడ్ కార్పొరేటర్ కటార్ల భాస్కర్, బాబు, నరేష్, కాల్వల అంజి ,ప్రవీణ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల
## చెరువు గట్ల మీద వనభోజనాలు



వాజేడు (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించే సాగునీరు మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ అధ్వర్యంలో జరిగే పూరూరా చెరువు పండుగ కార్యక్రమంలో. ఏడు చర్లపల్లి గ్రామ సర్పంచ్.వాసం మల్లేశ్వరి ఆధ్వర్యంలో బోనం ఎత్తుకొని బతుకమ్మలతోని. ఏ డ ం చెర్లపల్లి.గ్రామపంచాయతీ నుండి డబ్బు సప్పులతోటి బోనాలు బతుకమ్మలతో. గ్రామస్తులంతా కలిసి జయమ్మ చెరువు కట్ట కాడికి ర్యాలీగా వెళ్లి. ఏడిచర్లపల్లి. గ్రామపంచాయతీ. సెక్రటరీ.కోరం రాజు. సర్పంచ్ వాసం మల్లీశ్వరి ఆధ్వర్యంలో చెరువు కట్ట వద్ద భోజనాలు ఏర్పాటు చేసి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు. చెరువు కట్టమీద గ్రామస్తులతో కలిసి భోజనాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ. కోరం రాజు. సర్పంచ్ వాసం మల్లేశ్వరి ఆదినారాయణ పంచాయతీ సిబ్బంది వార్డ్ మెంబర్స్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# అండగా ఉంటాం ..ఆదుకుంటాం

**-గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు**

**-మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే 30000లు ఆర్థిక సాయం**





నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గూడూరు మండలం విందూరు గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన గూడూరు రూరల్ మండలం విందురు గ్రామానికి చెందిన కొండ వెంకటేశ్వర్లు (35), పముకుల శ్రీనివాసులు (50 కుటుంబాలను గురువారం గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు, గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్, మృతుల కుటుంబాలను పరామర్శించారు. గురువారం మున్సిపల్ కార్యాలయం లో వారి కుటుంబ సభ్యులకు వైసీపీ పార్టీ నాయకులు అబ్దుల్లా తో కలిసి 30,000 రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే ,కమీషనర్ చేతుల మీదుగా అందజేశారు.మధ్యలో ఉన్న కవల్య నది దాటే సమయంలో నీటిలో పడి మరణించడం జరిగింది సమాచారం తెలిసిన ఎమ్మెల్యే వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించామని ఎమ్మెల్యే తెలిపారు.వారి పేదరికాన్ని గుర్తించి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఒక్కొక్క కుటుంబానికి 15000 చొప్పున మొత్తం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వారి స్థితిగతులను గమనించానని సీఎం సహాయ నిధి నుంచి , సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకం ద్వారా మృతుల కుటుంబాలకు ఎంత మేరకు సహాయం చేయగలము ఆ ఆర్థిక సహాయాన్ని మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలు రెక్కాడితే ఏ గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలు అయినందున వారి జీవన స్థితిగతులను కళ్ళారా చూశానని ప్రభుత్వ సహాయం మంజూరు కొరకు ఏ పథకం అమలులో ఉన్న ఆ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలను ఆదుకుంటానని అధికారులు, నాయకులు , మృతుల సమాచారం తన దృష్టికి తెచ్చినందున పార్టీలకు అతీతంగా వారి పేదరికాన్ని గుర్తించి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. రాజకీయాలను పక్కనబెట్టిపార్టీలకు అతీతంగా మానవత దృక్పథంతో ఆలోచించి ఆ కుటుంబ యజమానులు కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలను ఓదార్చి తమకు అండగా నేనున్నానని ఎమ్మెల్యే ఆ కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట వైసీపీ పార్టీ నాయకులు, దువ్వూరు సుధాకర్ రెడ్డి, కొండా నారాయణ, పురిటిపాలెం దయాకర్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

# పాఠశాలల కిరణా షాపులా.?

**పాఠశాలలో అప్పుడే మొదలైన పుస్తకాల అమ్మకం**

**విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు గా మారాయా.?**

**డీఈఓ ఎంఈఓ లు పుస్తకాలు అమ్మే పాఠశాలలపై చర్యలు తీసుకోరా.?**

**పుస్తకాలు, డ్రెస్సులు అన్నీ మావద్ద కొనాల్సిందే**

**విద్యాశాఖ అధికారులకు కాసుల పంట**








(ఆర్ కె-ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో) రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య మధ్యతరగతి ప్రజల పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలో చదివించాలంటే అప్పు చేసి చదివించక తప్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లలు ఆ పాఠశాల లోనే పుస్తకాలు స్కూల్ యూనిఫామ్, టై,బెల్ట్, స్పోర్ట్స్ డ్రెస్, ఇలా రకరకాల పేర్లు చెప్పి పాఠశాలలో మాత్రమే ఇవన్నీ కొనాలని ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు చెప్పడం స్కూల్లో పుస్తకాల వ్యాపారం జరుగుతుందా అని తల్లిదండ్రులు ఆశ్చర్యపోతున్నారు. పాఠాలు చెప్పే పాఠశాలలో ఇలాంటి అక్రమ వ్యాపారాలు ఏమిటని ఇలాంటి వారిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోరా అని తల్లిదండ్రులు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాలే కాకుండా ఫీజుల్లో కూడా ప్రవేట్ పాఠశాలల యజమానులు ఇస్తా రాజ్యాంగ స్కూల్ ఫీజులు పెంచి వారికి తోచిన విధంగా వసూల్ చేస్తున్నారని ప్రభుత్వం అనుమతితో నడిచే ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ అనుమతులకు పూర్తి విరుద్ధంగా అన్ని వ్యాపారాలు జరుగుతున్నాయని ఫీజుల్లో పాఠశాలలకు చెందిన యజమాన్యం పాఠశాలలో ఇస్తా రాజ్యాంగ ఫీజులు పెంచేసి నిలువునా దోచుకుంటున్నారని ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రైవేట్ పాఠశాలలో ఎక్కడ అమలు కావడం లేదని పేరెంట్ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూలుకు గ్రౌండ్, పేరెంట్ కమిటీలు ఇవేవీ లేకుండా కూడా ఇష్టారాజ్యంగా అనుమతులు తీసుకొని ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు అనుమతులు తీసుకొని పదవ తరగతి వరకు పాఠశాలలు అక్రమ మార్గంలో తరిచాక నడుస్తున్నాయని 8, 9, 10 వేరే పాఠశాలలో పరీక్షలు రాయించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులకు ఈ విషయాలు ఏవి తెలియకపోవడంతో పాఠశాలకు 10వ తరగతి వరకు అనుమతులు ఉన్నాయని వారి పిల్లల్ని అదే పాఠశాలలో చదివిస్తూ పదవ తరగతి ఆ పాఠశాలలో చదివితే ఉత్తీర్ణత తర్వాత వేరే పాఠశాల మెమోలు రావడం చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇదేమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తే సమాధానం దాటవేస్తున్నారని విద్యాశాఖ అధికారులు పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోరని లంచాలు ఇస్తే విద్యాశాఖ అధికారులు మౌనం వహిస్తారా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపిద్దాం అంటే మా పాఠశాలలో సీట్లు లేవని తెలుపుతున్నారని ఏమి చేయాలో తోచక ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తే ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని ఎంఈఓ, డీఈవో పాఠశాల ఉన్నతాధికారులు ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పాఠశాలలో పుస్తకాలు అమ్మిన స్కూల్ డ్రెస్సులు అమ్మిన ఆ పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్యులకు అందుబాటులో పాఠ్యపుస్తకాలను ఉంచాలని కోరారు. ప్రభుత్వము విద్యను అందరికీ అందే విధంగా చూడాలని పేద మధ్యతరగతి ప్రజలు ఫీజులు కట్టలేక పుస్తకాలు కొనలేక పిల్లల్ని పాఠశాలలకు పంపియలేకపోతున్నారని ప్రభుత్వ పాఠశాలలో పంపిద్దాం అన్న అక్కడ కనీస సదుపాయాలు లేవని అందరికీ విద్యానందే విధంగా ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని అనుమతులు లేని పాఠశాలలు ఎక్కడ ఉన్నా వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది ప్రధానోపాధ్యాయులు రాజకీయ అవతారాలు ఎత్తి వారి పాఠశాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్నారని మేము రాజకీయ నాయకులం మాకు ఎవరు ఏమి చేయలేరని ధీమాగా స్కూల్లలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తూ మార్కెట్ రేటు కంటే ఎక్కువ ధరలకు పుస్తకాలు అమ్ముతూ సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది:ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ( ప్రశ్న న్యూస్) ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము సెర్బియాలో రాష్ట్ర పర్యటనలో ఉన్నారు. ఈ దశాబ్దం ముగిసేలోపు భారతదేశం ప్రపంచంలోని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి మార్గం సుగమం చేస్తున్న భారతదేశం వేగవంతమైన అపూర్వమైన మార్పును గురించి మాట్లాడింది. సెర్బియా రాజధాని బెల్గ్రేడ్‌లో భారతీయ కమ్యూనిటీని ఉద్దేశించి ప్రెసిడెంట్ ముర్ము కూడా మాట్లాడుతూ భారతదేశం అంతటా కొత్త మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని భావిస్తున్నారు. భారతదేశంలోని లింగ నిష్పత్తి మహిళలకు అనుకూలంగా ఉందని ముందస్తు సూచనలు చూపిస్తున్నాయని, సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాలను ఉదహరిస్తూ అందులో మొదటి నాలుగు స్థానాలను మహిళలు కైవసం చేసుకున్నారని ఆమె అన్నారు.

భారతదేశం, సెర్బియా రెండూ పురాతన భూములని పేర్కొన్న రాష్ట్రపతి ఆధునిక యుగంలో సెర్బియాతో భారతదేశ సంబంధాలను అలీన ఉద్యమం నేపథ్యంలో ప్రత్యేకంగా నిర్వచించారని అన్నారు. ఆమె రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాలను కూడా ప్రశంసించింది, టెన్నిస్ ఆటగాడు నోవాక్ జకోవిచ్ భారతదేశంలోని మిలియన్ల మందికి రోల్ మోడల్ ప్రేరణగా కనిపిస్తాడని అన్నారు.

### భారతదేశపు మొట్టమొదటి
## ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడీ

ఐపిఎస్ 1972 బ్యాచ్‌కు చెందిన కిరణ్ బేడీ పోలీసు శాఖలో అనేక పదవులు చేపట్టి, అనేక సంస్కరణలు చేపట్టి, మెగసెసె అవార్డుతో సహా పలు అవార్డులను పొందిన డైనమిక్ పోలీస్ ఆఫీసర్. బ్యూరో అఫ్ పోలీస్ రీసెర్చి అండ్ డెవెలప్‌మెంట్ డైరెక్టర్ జనరల్ గా పనిచేస్తూ డిసెంబర్ 2007లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకొంది. బేడీ 29 మే 2016న పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. బేడీ అమృత్‌సర్ లోనే విద్యాభాసం కొనసాగించింది. 1968-70లో రాజనీతి శాస్త్రంలో పంజాబ్ విశ్వవిద్యాలయం, చండీగర్ నుంచి ఎం.ఏ.పట్టా పొందినది. ఉద్యోగంలో చేరిన తరువాత 1988లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ పట్టా పొందినది. 1993లో ఢిల్లీ ఐ.ఐ.టి. పి.హెచ్.డి. పట్టాను ప్రధానం చేసింది. కిరణ్ బేడీ చిన్న వయస్సులో మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందినది. గతంలో అఖిల భారత టెన్నిస్ టైటిల్ ను, ఆల్ ఏషియన్ టెన్నిస్ టైటిల్‌ను గెలుపొందింది. 22 ఏళ్ళ వయసులో ఏషియా మహిళల టైటిల్ ను గెలుపొందినది. 1972లో జూలైలో మొట్టమొదటి ఐ పి యస్ గా ఎన్నికైనారు.1973 జనవరి 26న జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్ సందర్భంగా మొట్టమొదట మహిళా ఐ పి యస్ ను చూసిన ప్రజలు ఆనందాశ్చర్యాలకి లోనయ్యారు. ఆ మరుసటిరోజే అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈమెను అల్పాహారానికి ఆహ్వానించింది.1982లో ప్రధాని ఇందిరాగాంధి కారుని ప్రవేశంలేని చోట ఆపివుంచిన కారణంతో క్రేన్ సహాయంతో అక్కడనుండి తీయిన్చివేసింది. ఆసమయాన ఆమెచూపిన కర్తవ్యనిర్వాహణపట్ల ముగ్దులైన ప్రజలు ఆమెను క్రేన్ బేడి అని పిలిచేవారు. 1987లో నవజ్యోతి, 1994లో ఇండియావిజన్ ఫౌండేషన్ అనే రెండు స్వచ్ఛంద సంస్థలను ఏర్పరిచారు.కిరణ్ బేడీ పంజాబ్లో అమృతసర్లో జూన్ 9 1949 న జన్మించింది. ఈమె తల్లిదండ్రులు ప్రకాష్ లాల్ పేష్వారియా ,ప్రేమ్ లత. ఈమెకు ముగ్గురు సోదరులు ఉన్నారు. వారిలో ఈమె రెండవ కుమార్తె. కిరణ్ బేడీ అమృత్‌సర్ లోని ఖాల్సా మహిళల కళాశాలలో రాజనీతి శాస్త్రంలో ఉపన్యాసకురాలిగా (లెక్చరర్) జీవితం ప్రారంభించినది (1970-72) . 1972లో ఆమె ఇండియన్ పోలీస్ సర్వీసుకు ఎంపైకైంది. ఢిల్లీలో ట్రాఫిక్ పోలీస్ కమీషనర్‌గా, మిజోరాంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా, చండీగర్ లెఫ్టినెంట్ గవర్నర్ సలహాదారునిగా, ఐక్యరాజ్య సమితిలోను పనిచేసింది. ఢిల్లీ ట్రాపిక్ పోలీస్ కమీషనర్ గా ఉన్నప్పుడు రోడ్లపై ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన కార్లను క్రేన్లతో పారద్రోలి క్రేన్ బేడీగా ప్రసిద్ధి చెందినది. తీహారు జైలులో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందింది. వాటి ఫలితంగా ప్రభుత్వ సర్వీసు రంగంలో రామన్ మెగసెసె అవార్డు పొందినది. 16-07-1972న భారత పోలీస్ వ్యవస్థలోనే సంచలనం చోటు చేసుకుంది. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఒక మహిళ ఐపీఎస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీక రించింది. అమృత్‌సర్‌కు చెందిన డా. కిరణ్ బేడి ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించింది. పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి రాజనీతి శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన కిరణ్ బేడి ఢిల్లీ ఐఐటీ సోషల్ సైన్సెస్ విభాగం నుండి డాక్టర్‌ను కూడా పూర్తి చేసింది. ఢిల్లీ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) గా ధైర్యసాహసాలతో తన బాధ్యతలను నిర్వహించింది. 9 వేల మంది ఖైదీలున్న తీహార్ జైలకు బదిలీ అయ్యాక అక్కడ ఖైదీల పట్ల సేవాదృక్పథాన్ని ప్రదర్శించింది. ఎన్నో సంస్కరణలు చేసింది.

# రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది



రెడ్ వైన్ తాగడం వల్ల ఎన్నో అనారోగ్యాలను దూరం పెట్టవచ్చని శాస్త్రీయంగా నిరూపణ అయింది. రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది రెడ్ వైన్లో ఆల్కహాల్ కలిపినదే కాదు, ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ కూడా ఉంటుంది. ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది. ఈ విషయాన్ని సైన్స్ నిర్ధారించింది. అధ్యయనాల ప్రకారం స్త్రీలు, పురుషులు మితంగా రెడ్ వైన్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను దూరం పెట్టవచ్చు. ఈ పానీయంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడతాయి.

## మధుమేహుల కోసం

డయాబెటిస్ ఉన్నవారు రెడ్ వైన్ తాగవచ్చా లేదా అనే సందేహం వారిలో ఉంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ఆల్కహాల్ లేని రెడ్ వైన్ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు ఎంతో మంచిది. రెడ్ వైన్ రక్తంలో చక్కెరను నియంత్రించడానికి సహాయపడుతుంది. రెడ్ వైన్ తాగాక 24 గంటల వరకు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచగలుగుతుంది. అందుకే మితంగా డయాబెటిక్ రోగులు రెడ్ వైన్ తాగడం వల్ల మంచే జరుగుతుంది.

## జ్ఞాపక శక్తికి

రెడ్ వైన్లో పాలీఫెనాల్స్ ఉంటాయి. ముఖ్యంగా రెస్వరాట్రాల్ అనే పాలీఫెనాల్ అధికంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సరిగా నిద్రపోకపోవడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం ఉంది. అలాంటి సమయంలో ఆ శక్తిని తగ్గకుండా కాపాడుతుంది రెడ్ వైన్. అభ్యాస సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

## క్యాన్సర్‌కు చెక్

రెడ్ వైన్ తాగడం వల్ల శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించవచ్చు. ముఖ్యంగా రొమ్ము, అన్నవాహిక క్యాన్సర్‌ను తగ్గించే సామర్థ్యం రెడ్ వైన్‌లో ఉన్నట్టు శాస్త్రీయంగా నిరూపణ అయింది.

## గుండె కోసం

రెడ్ వైన్‌లో ఉత్తమమైన పాలీఫెనాల్స్ ఉంటాయని ముందే చెప్పుకున్నాం. అవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచి కొలెస్ట్రాల్ ను బయటకు పంపేందుకు ప్రయత్నిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు రెడ్ వైన్ ఎంతో సహాయపడుతుంది.

## కళ్ళకు

రెడ్ వైన్‌లో ఉండే రెస్వరాట్రాల్ కంటి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వయసు సంబంధంగా వచ్చే చూపు క్షీణత, మధుమేహం వల్ల కలిగే డయాబెటిక్ రెటినోపతి వంటి కంటి సంబంధిత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.

## దంతాల ఆరోగ్యానికి

రెడ్ వైన్ తాగడం వల్ల నోటిలో హానికరమైన బ్యాక్టీరియా కూడా బయటికి పోతుంది. ఆ బాక్టీరియా నోట్లో ఉంటే దంత క్షయం, చిగుళ్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి రెడ్ వైన్ తాగడం వల్ల దంతాలు కూడా శుభ్రపడతాయి. ఆ ల్కహాల్ కలిపిన రెడ్ వైన్ తాగడం వల్ల ఇన్ని ప్రయోజనాలు కలిగే అ వ కా శ ం త క్కు వ. కాబట్ట నాన్ ఆల్కహాలిక్ రెడ్ వైన్ ఎంచుకుని తాగడం ఉత్తమం. **గమనిక:** పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి..ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ ఆర్టికల్‌లో పేర్కొన్న అంశాలకు 'ఏబీపీ దేశం', 'ఏబీపీ నెట్‌వర్క్' ఎటువంటి బాధ్యత వహించవని గమనించగలరు.

# మెదడుకు హాని చేసే ఆహారాలు ఇవే

## - వీటికి దూరంగా ఉండండి



మెదడు శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో ఒకటి. నిద్ర, తిండి దగ్గర నుంచి ఎప్పుడు ఏం చేయాలనేది నిర్ణయించేది మెదడు. అన్ని వ్యవస్థలు బాగా పని చేయడంలో సహాయపడటమే కాకుండా గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి ఇతర అవయవాలు తమ విధులను చక్కగా నిర్వహించడంలో సహాయపడుతుంది. అందుకే మెదడు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. అందుకోసం పోషకాహారం తీసుకోవాలి. మనం తీసుకునే ఆరోగ్యకరమైన ఆహారాలు మెదడు ఆరోగ్యంపై అద్భుతమైన ప్రభావాన్ని చూపిస్తాయి. తాజా పండ్లు, కూరగాయలు, కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు మెదడు కణజాలాన్ని నిర్మించడంలో, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. పోషకాహారం తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మెదడు చురుకుగా ఉంచే ఆహారం తీసుకోకపోతే డీమెన్షియా, అల్జీమర్స్, పార్కిన్సన్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల మందిపై చిత్త వైకల్యం ప్రభావం చూపే ప్రమాదముందని ఒక నివేదికలు వెల్లడించాయి. ఈ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకుంటే మీ మెదడుని మీరే ప్రమాదంలోకి నెట్టుకున్న వాళ్ళవుతారు. అలాగే తరచూ ఈ పదార్థాలు తీసుకుంటే మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది.

## మెదడుకి ఉత్తమమైన ఆహారాలు

### బెర్రీలు

బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు శక్తిని పెంచుతాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, బ్లాక్ బెర్రీస్ వంటి బెర్రీ పండ్లు సలాడ్, లేదా అల్పాహారం కోసం స్మూతీస్ లో తీసుకోవచ్చు. ముదురు రంగు పండ్లలో ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మంటని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు పనితీరుని వేగవంతం చేస్తాయి.

### గుడ్లు

ప్రోటీన్స్ కి గుడ్లు పవర్ హౌస్ లాంటివి. రుచికరంగా ఉండటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కొలిన్, లూటిన్ వంటి పోషకాలతో నిండిన గుడ్లు మెదడు పనితీరుకి మద్దతునిస్తాయి. ఏకాగ్రత పెంచుకునేందుకు రోజుకొక గుడ్డు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

### కొవ్వు చేపలు

సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు ఆలోచనా శక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అభిజ్ఞా క్షీణతని నెమ్మదించేలా చేస్తుంది. మెదడు వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కొవ్వు ఆమ్లాలు పొందటం కోసం ఆహారంలో చేపలు చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

### నట్స్

ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో ముందుండేవి నట్స్. రోజువారీ ఆహారంలో నట్స్ చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. వాల్ నట్స్ మెదడుకి సూపర్ ఫుడ్. ఇతర గింజలలో లేని వివిధ రకాల పాలీఫెనొలిక్ సమ్మేళనాలు ఇందులో లభిస్తాయి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఇవి రెండు బలమైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలని కలిగి ఉంటాయి. వాల్ నట్స్ తినడం వల్ల మతిమరుపు, అభిజ్ఞా క్షీణత వంటి సమస్యల నుంచి బయటపడొచ్చు.

### చక్కెర

చక్కెర, సోడా, ఎనర్జీ డ్రింక్స్, పండ్ల రసాలు మెదడుకి మాత్రమే కాదు సాధారణ ఆరోగ్యానికి కూడా హాని చేస్తాయి. చక్కెర పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బరువు పెరుగుతారు. చక్కెర పానీయాలు అధికంగా తీసుకోవడం వల్ల అల్జీమర్స్, చిత్త వైకల్యం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### ప్రాసెస్ చేసిన ఆహారాలు

చిప్స్, స్వీట్లు, ఇన్స్టంట్ నూడుల్స్, సాస్, రెడీ మేడ్ మీల్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలు మొత్తం ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. వీటిలో కెలరీలు ఎక్కువగా ఉంటాయి. పోషకాలు తక్కువ. మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

### మద్యం

ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లు మెదడు పనితీరుకి ఆటంకం కలిగిస్తాయి. దీర్ఘకాలికంగా మద్యపానం చేయడం వల్ల జీవక్రియలో మార్పులు సంభవిస్తాయి. మెదడుని దెబ్బతీస్తుంది.

# పది నిమిషాల్లోనే నోరూరించే చాకోచిప్ కుకీస్

నచ్చిన వంటలు చేసుకుని తినడంలో వచ్చే కిక్కే వేరు. ఇక ప్రస్తుతం లాక్‌డౌన్‌లో ఇంట్లో బోరింగ్ ఫీల్ అవుతున్నవారు రకరకాల వంటలతో బిజీగా గడుపుతున్నారు. సాధారణ ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు లాక్‌డౌన్‌లో గరిటె తిప్పడంపై శ్రద్ధ పెడుతున్నారు. వంటలు, స్నాక్స్, సలాడ్స్ ఇలా ఎన్నో రకాల రుచికరమైన వాటిని చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఎప్పుడూ ఒకే విధమైన వంటకాలు చేయడం నచ్చలేని వాళ్లు కొత్తగా ఏదైనా తయారు చేయాలనుకుంటారు. అలాంటి వారు ఓ సారి చాకోచిప్ కుకీలను తయారు చేసి చూడండి. ఇది తెలిసిన వంటకమే అయినా తక్కువ పదార్థాలతో, చాలా తొందరగా చేయడం తెలిస్తే ఇక ఎప్పుడు దీనిని వదలరు. ఈ రకమైన బిస్కెట్లు తయారు చేయడానికి కేవలం పది నిమిషాలే సరిపోతుంది. అలాగే దీనికి ఓవెన్, ఎగ్స్ కూడా అవసరం లేదు. కావున శాఖాహార ప్రియులు కూడా లాగించేయవచ్చు. చిన్న వాళ్ల నుంచి ముసలి వాళ్ల వరకు అందరికి ఈ చాకోచిప్ కుకీలు నచ్చుతాయి. బయట భాగంలో క్రంచీగా, లోపల మృదువుగా ఉంటాయి. దీని తయారీకి మీకు కావలిసిందల్లా కేవలం మూడు పదార్థాలు. మరి అవేంటో తెలుసుకుందాం.

**దీనికి కావాల్సిన పదార్థాలు** 2 టేబుల్ స్పూన్లు - చాకో చిప్స్ 100 గ్రా - వెన్న 1/2 కప్పు - పొడి చేసిన చక్కెర 1 కప్పు - మైదా పిండి

**చాకోచిప్ కుకీలు ఎలా తయారు చేయాలో చుద్దాం..**

ముందుగా ఒక గాజు గిన్నె తీసుకొని అందులో 100 గ్రాముల వెన్న వేసి మెత్తటి మిశ్రమంలా అయ్యే వరకు గిలకొట్టండి. అందులో అర కప్పు పొడిగా చేసిన చక్కెర కలపండి. దీనిని మెత్తగా కలపాలి. తరువాత ఇందులో ఒకటి పావు మైదా పిండిని జోడించండి. రుచికి సరిపడా ఉప్పు వేసి మరీ మెత్తగా, మరీ గట్టిగా కాకుండా మామూలుగా ఉండే పిండి ముద్దలా తయారు చేసుకోవాలి. 2 టేబుల్ స్పూన్ల చోకో-చిప్ కుకీలను వేసి పూర్తిగా కలపాలి. నాన్-స్టిక్ పాన్ తీసుకోని ఆయిల్ వేసి దానిపై వెన్న కాగితాన్ని ఉంచి మరోసారి నూనెతో తడపాలి. చేతులోకి కొద్దిగా పిండి ముద్దను తీసుకొని చిన్న బంతి లాగా చేసి అరచేతులతో దాన్ని కొంచెం వెడల్పు చేయాలి. పాన్‌లో సరిపోయేంతలా చిన్నగా చేసుకుని ప్రతి పిండి ముద్దకు మధ్యలో సరైన గ్యాప్ ఉంచాలి.ఇప్పుడు కుకీలకు కొద్దిగా చోకో-చిప్స్ జోడించండి. మీకు కావాలంటే కొంచెం ఎక్కువ వేసుకోండి. పాన్‌పై మూత పెట్టి తక్కువ మంటతో 10 నిమిషాల పాటు వేడి చేయండి. స్టవ్ కట్టేసి,గా పాన్‌పై మూత తీసి కుకీలు పూర్తిగా చల్లబడేదాకా ఆగండి. అంతే నోరూరించే టేస్టీ, క్రంచీ కుకీలు రెడీ. ఇంకేందుకు ఆలస్యం టెస్ట్ చేయండి.



# బరువు తగ్గే ప్లాన్ వేసుకుంటున్నారా? జాగ్రత్త, ఈ అపోహలు నమ్మొద్దు

**సోషల్ మీడియాలో టిప్స్ చూసి బరువు తగ్గే డైట్ ఫాలో అవుతున్నారా? అలా చేస్తే ప్రమాదంలో పడిపోతారు**

ఏ విషయం తెలుసుకోవాలనుకున్నా ఎక్కువ మంది ఫాలో అయ్యేది సోషల్ మీడియానే. ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం వల్ల ప్రతిదీ సోషల్ మీడియాలో చూసి ఫాలో అయిపోతున్నారు. బరువు తగ్గాలనుకున్న వాళ్ళు కూడా ఇంటర్నెట్ లోనే మార్గాలు వెతుక్కుంటున్నారు. అయితే అవి కొంతమందికి ఉపయోగంగా ఉన్న మరికొంతమందికి మాత్రం తీవ్ర హాని కలిగిస్తాయి. ఎందుకంటే ప్రతీ ఒక్కరి శరీర విధానం ఒక్కోలా ఉంటుంది. వైద్యులు, పోషకాహార నిపుణులు, డైటీషియన్లు సలహా లేకుండా బరువు తగ్గడం కోసం డైట్ ఫాలో అయితే చిక్కుల్లో పడతారు. అందుకే ఏది నిజం, ఏది అపోహ అనే విషయం మీద స్పష్టమైన అవగాహన ఉండాలి. నిజానికి చాలా మంది తక్కువ కార్బ్ ఆహారం తీసుకుంటే బరువు తగ్గుతారని అనుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ఫాలో అవుతున్న డైట్ కీటో. ఇది కూడ సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి వచ్చింది. అయితే తక్కువ కార్బ్ ఆహారాలు తినడం అనేది అందరికీ సరిపోదు. కొంతమందికి తక్కువ కార్బ్ ఆహారం దీర్ఘకాలంలో శరీరానికి శాశ్వత నష్టాన్ని కలిగించవచ్చు. అందుకే ధాన్యాలు, బీన్స్, చిక్కుళ్ళు, పాల ఉత్పత్తులు, మాంసం, పండ్లు, కూరగాయలు వంటి అన్ని ఆహార సమూహాలతో కూడిన ఆహారాన్ని తినాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తారు. వాస్తవం: బరువు తగ్గాలని అనుకున్నపుడు ఎక్కువ మంది చేసే పని కొన్ని ఆహారాలు తీసుకోకూడదని లిస్ట్ ప్రిపేర్ చేసుకుంటారు. అంతే కాదు డైట్ ఫాలో అవుతున్నప్పుడు శక్తి కోసం కాఫీ తాగమని సలహా ఇస్తారు. కాఫీ అనేది మెదడుకి మరింత చురుకుదనం కలిగించే ఒక పానీయం మాత్రమే. ఇది శరీరానికి ఎటువంటి పోషణ, శక్తి అందించదు. పైగా అతిగా కెఫీన్ తీసుకోవడం వల్ల శరీరానికి ఇతర అనారోగ్య సమస్యలు తీసుకొచ్చి పెడుతుంది. కెఫీన్ తీసుకోవడం వ్యసనంగా మారిపోతుంది.



దీని వల్ల నిద్రలేమి పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. వాస్తవం: డిటాక్స్ వల్ల కాసేపు రీఫ్రెష్ గా ఉంటారు కానీ శరీరంలోని ద్రవాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల డీహైడ్రేట్ కి గురి కావడం, మలబద్ధకం వంటి సమస్యలకు దారి తీస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జీవక్రియ, కార్డియో వాస్కులర్ సమస్యలను క్లెన్సింగ్ లేదా డిటాక్స్ డైట్ పాటించడం వల్ల తగ్గించగలదని ఎటువంటి ఆధారాలు లేవు. వాస్తవం: కొన్ని మందుల కంపెనీలు తమ మార్కెట్ ను పెంచుకోవడం కోసం అలా చెప్తారు కానీ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారనేది పూర్తిగా అవాస్తవం అని నిపుణులు అంటున్నారు. సప్లిమెంట్స్ తీసుకుంటే బరువు అదుపులో ఉంటుందనేది చాలా అరుదుగా జరుగుతుంది. అందుకే బరువు తగ్గాలని అనుకున్నప్పుడు చేయాల్సిన మొదటి పని వైద్యులను కలిసి సరైన డైట్ ఫాలో అవడం. సమతుల ఆహారం తీసుకుంటే తగినంత శారీరక శ్రమ కూడా ఉండటం చాలా ముఖ్యం. అప్పుడే అనుకున్న విధంగా బరువు తగ్గాలనే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు.

# పెరుగు కంటే మజ్జిగ తీసుకోవడం మంచిదా? ఆయుర్వేద శాస్త్రం ఏం చెబుతోంది?

**పెరుగు తింటే ఎన్నో లాభాలు ఉన్నాయి. కానీ ఈ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడమే ఉత్తమం.**

పాలు, పెరుగు లేకుండా అసలు ఉండలేరు కొంతమంది. పాల నుంచి పెరుగు దాని నుంచి మజ్జిగ వచ్చినప్పటికీ మూడింటి మధ్య తేడాలు చాలా ఉన్నాయి. అవి అందించే పోషకాలు కూడా భిన్నంగా ఉంటాయి. కానీ చాలా మంది మాత్రం పెరుగు కంటే మజ్జిగ తీసుకోమని సూచించడానికి కారణం ఏంటి అంటే.. ఈ మూడు శరీరంలో ప్రతి స్పందించే విధానంలోని మార్పులే అందుకు కారణమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది వేడిని తాకినప్పుడు పులియబెడుతుంది. అది కడుపులోకి వచ్చినపుడు కూడా పొట్టలోని వేడి ఆమ్లాలు కారణంగా పులియబెట్టడం జరుగుతుంది. దాని వల్ల పేగులు వేడెక్కుతాయి. కానీ పెరుగు నుంచి వచ్చిన మజ్జిగ మాత్రం శరీరాన్ని చల్లబరుస్తుందని అంటారు. మజ్జిగ అన్ని రకాల శరీరాలకు, సీజన్లకు అనుకూలంగా ఉంటుంది. అందుకే పెరుగు కంటే మజ్జిగ చాలా ఆరోగ్యకరమైనదని స్పష్టం చేశారు. పెరుగు కొవ్వు, బలాన్ని పెంచుతాయి. వాత అసమతుల్యతను తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగుని అందరూ తినలేరు. ఊబకాయం, కఫ రుగ్మతలు, రక్తస్రావం, వాపు, రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వాళ్ళు పెరుగుకి దూరంగా ఉండాలి. అంతే కాదు రాత్రిపూట పెరుగు తినకూడదని ఆయుర్వేద శాస్త్రం నొక్కి చెప్తుంది. ఎందుకంటే ఇది జలుబు, దగ్గు, సైనస్ లు ప్రేరేపిస్తుంది. ఒకవేళ రాత్రిపూట పెరుగు తినకుండా ఉండలేరని అనుకుంటే అందులో చిటికెడు మిరియాలు లేదా మెంతులు వేసుకుని తినడం అలవాటు చేసుకోవాలి. పెరుగుని వేడి చేయకూడదు. అందులోనీ మంచి బ్యాక్టీరియా నాశనం అవుతుంది. కొంతమంది పెరుగుని వేడి చేసి మజ్జిగ చారు వంటివి తయారు చేస్తారు. అయితే అది తరచూ తింటున్న వారి శరీరం మాత్రమే తట్టుకోగలదు. చర్మ రుగ్మతలు, పిత్త అసమతుల్యత, తలనొప్పి, నిద్రలేమి, జీర్ణ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడం మంచిది. అయితే పెరుగుకి బదులు దాని నుంచి వచ్చే మజ్జిగ ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, పింక్ సాల్ట్, కొత్తిమీర వేసి తాగితే రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వ్యాధులను నయం చేస్తుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది. వాపు, జీర్ణ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు ఆకలి లేకపోవడం, రక్తహీనత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. చలికాలంలో అయితే అజీర్ణం సమస్య రాకుండా నివారిస్తుంది. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల జీర్ణం కావడం సులభం. ఆకలిని ప్రేరేపించడానికి సహాయపడుతుంది. అదే పెరుగు తీసుకుంటే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వంటి జీర్ణ సమస్యలు ఉంటే మజ్జిగ చక్కని ఎంపిక బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. బరువు పెరగాలంటే పెరుగు తగ్గాలంటే మజ్జిగ ఎంచుకోవాలి. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల శరీరానికి చల్లదనం ఇస్తుంది. వేడికి దూరంగా ఉంచుతుంది.



ప్రజాప్రశ్న
హైదరాబాద్, శుక్రవారం 9, జూన్ 2023

## తెలంగాణలో చెరువులు

# నిండు కుండలా మారాయి

**-ఎమ్మెల్యే రమేష్ బాబు**



**చందుర్తి :** చందుర్తి మండలంలోని కట్టలింగంపేట గ్రామంలో 12లక్షలతో నిర్మించబోతున్న గంగమ్మ దేవాలయానికి శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమి వచ్చిందంటే ఒక్క కట్టలింగంపేట గ్రామానికే దేవాలయాల అభివృద్ధి కోసం 32 లక్షలు వచ్చాయంటే తెలంగాణ వస్తే ఏమి వచ్చిందో అర్థం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలలోకి అడుగుపెడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో చెరువుల పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. ఒక్క కట్టలింగంపేట లోని గురునాథం చెరువును అభివృద్ధి కోసం 42లక్షలు మంజూరు చేసుకొని మిషన్ భగీరథ ద్వారా అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని అన్నారు. ఇలాంటి వేసవికాలంలో మన చెరువులు నిండుకుండలుగా మరిపోయాయంటే ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనం అని అన్నారు. కట్టలింగంపేట చెరువు పెద్దచెరువు అప్పుడు 1999లో ఎర్రచెరువు, పటేల్ చెరువు రెండింటిని కలిపి పెద్ద చెరువుగా చేయడం కోసం జర్మనీ నుండి 1కోటి రూపాయలు తీసుకొని వచ్చి మొత్తం 2మాసాల్లో పనులు పూర్తి చేస్తే ఇప్పుడు కాలువ వచ్చి అన్ని చెరువులు అనుసంధానం చేసుకొని చెరువులు అన్ని నింపుకున్నామని అన్నారు. వేములవాడ గుడి చెరువు 165 ఎకరాల చెరువు ఎప్పటికి ఎండి పోదు శాశ్వతంగా పరిష్కారం చేసుకున్నామని అన్నారు. రాజరాజేశ్వరి జలాశయం నుండి గుడి చెరువుకు 16కోట్లతో లిఫ్ట్ వేసుకున్నామని, తద్వారా గుడి చెరువు ఎండిపోయే పరిస్థితి ఎప్పటికి ఉండదని అన్నారు. ఒకప్పుడు నాట్లు వేద్దామంటే నీళ్లు లేని పరిస్థితి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నీటి సంపదను పెంచుకొని ఇప్పుడు వడ్లు ఆరబోద్దామంటే జాగలేని పరిస్థితి ఏర్పడిందంటే 9సంవత్సరాలలో ఎంత అభివృద్ధి చెందామో అర్థం అవుతుందని అన్నారు. రానున్న కాలంలో బిసి బంధు కింద 1లక్ష రూపాయలు ఇచ్చే కార్యక్రమం రాబోతున్నదని, అర్హులైన వారికి విడతల వారికి అందరికి ఇచ్చుకుందామని అన్నారు. అలాగే దళితబంధు మొదటి విడతలో 100 యూనిట్లు పారదర్శకంగా మంజూరు చేసామని, రెండవ విడతలో 1100 యూనిట్లు రాబోతున్నాయని, పారదర్శకంగా అందిస్తామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో భాగంగా ఎవరిజాగలో వారు ఇండ్లు కట్టుకుంటే వారికే 3 లక్షలు ఇచ్చే కార్యక్రమం కూడా వచ్చే 2మాసాల్లో ప్రారంభం కాబోతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భైరగోని లావణ్య, రుద్రనీగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలను అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం

**– ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఆవుల శేఖర్**

**నంద్యాల** రాష్ట్ర ప్రభుత్వము జగనన్న కాలనీలను అరులైన లబ్ధిదారులకు ఇవ్వకుండా వార్డు వాలంటీర్. వార్డు కౌన్సిలర్ల బంధువులకు. ఇచ్చి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం విచారకరమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఆవుల శేఖర్. విమర్శించారు. నంద్యాల జిల్లా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం. ఆఫీస్ బేరర్ సమావేశము స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏ సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఆవుల. శేఖర్. సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ. కేంద్ర.రాష్ట్ర. ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు సక్రమంగా చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెంది జాబ్ కార్డు ఉన్న కార్మికులకు ఉపాధి హామీ పనులు చూపించలేకపోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు వేలాది మంది ఉన్నారని వారికి ఇండ్ల స్థలాలు చూపించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యం లో అనేక పోరాటాలు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జగనన్న గృహాల పేరిటిగా తూతూ మంత్రంలా ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారని కానీ అవి నిజమైన లబ్ధిదారులకు అందించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించారని అన్నారు. రాష్ట్రంలో కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలుచేసి భూములు లేని వారికి భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు ఆ క్రమంలో ఉన్న భూములను పేదవారికి పంచకపోతే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ భూములలో ఎర్రజెండాలు పాతి భూ పోరాటాలు నిర్వహించి పేదలకు పంచుతామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా మహాసభలు జులై ఆఖరి వారంలో నిర్వహించి జిల్లాలో వ్యవసాయ కార్మిక సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉండేందుకు ముందుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. కే. రాధాకృష్ణ.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు. టి.ప్రతాప్.మహేశ్వరమ్మ చిలక. ఏసేబు. ఆర్. వరదరాజులు. విజయుడు. తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రులను అకస్మాత్తుగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్వో

**బద్వేలు** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కడప,ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వై చంద్రహాస్రెడ్డి, గురువారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రథమ చికిత్స కేంద్రాలను అకస్మాత్తుగా తనిఖీ చేయడంనైనది ఈ కార్యక్రమంలో. డిప్యూటీ డీఎంహెచ్ఓ. డాక్టర్ వై. చంద్రహాసరెడ్డి డిప్యూటీ డి. యం. హెచ్. ఓ వారు మాట్లాడుతు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్.ఎం. పి, ఆసుపత్రి లో ప్రైవేటు ఆర్ఎంపీ డాక్టర్ల బోర్డులు పెట్టుకొని ప్రథమ చికిత్స చేయించే వారికి. నోటీసులు జారీచేసి వారికి. తగిన సలహాలు. సలహాలు, సూచనలు. ఇవ్వడమైనది.ఇందులో తమ పేర్ల ముందు డాక్టర్లని రాయకూడదు. బోర్డు నందు క్లీనిక్ గానీహాస్పిటల్ అని గానీ. రాయకూడదు. ప్రథమ చికి త్స. కేంద్రమని మాత్రమే రాయాలి. బెడ్స్ ఉండకూడదు. అడ్మిషన్ చేసుకోకూడదు. ఇంజెక్షన్స్ ఐ. వి ఫ్లూయిడ్స్. స్టెరాయిడ్ మందులు వాడకూడదు. ప్రసవాలు. అబర్షన్ . ఆపరేషన్ లో. చేయకూడదు. ఆక్సిజన్ నెబులైజర్ వాడకూడదు. అత్యవసర సేవలకు. అలోపతి మందులు . వాడకుండా. కేవలం . ప్రథమ చికిత్స మాత్రమే అందించాలి. పైనతెలిపిన నియమనిబంధనలు పాటించి. ప్రజల ఆరోగ్యం. కాపాడగలరని. పైన నియమాలను అతిక్రమించినట్లయితే వారి పై . తగిన చర్యలు తీసుకున్నబడును ఆర్. రమణ సాయి మందుల షాప్ జయచంద్ర బాబు బాలాజీ మందులు షాప్ వారికీ నోటీసు జారుచేయాడమైంది. ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య, హెల్త్ సూపెర్వైషర్ వి. శివరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్. యస్. శ్రీరామయ్య పాల్గొన్నారు

# రెండు ఎదురెదురు వాహానాల ఢీ - 30 మందికి గాయాలు

**నెల్లూరు** టాటా ఏసీ ట్రక్ వాహనం, ఇన్నోవా వాహనం ఎదురు ఎదురుగా ఢీ కొని 30 మందికి గాయాలు అయిన సంఘటన నెల్లూరు జిల్లా రాపూరు మండలం గోనుపల్లి సమీపంలో జరిగింది. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం వాలిచర్ల గ్రామం నుంచి టాటా ఏసీ ట్రాక్ ఆటో లో సుమారు 35 మంది అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు లో జరుగుతున్న మేరీమాత ఉత్సవాల్లో పాల్గొనేందుకు వెళ్తుండగా నెల్లూరు జిల్లా రాపూరు మండలం గోనుపల్లి సమీపంలోని నేషనల్ హైవే పై ఎదురుగా వస్తున్న ఇన్నోవా వాహనం ఢీ కొన్నాయి. దింతో ట్రక్ ఆటో బోల్తా పడడంతో ట్రక్ లో ఉన్న వారు చెల్లాచెదురుగా రోడ్డు పై పడిపోవడంతో కొంతమందికి తీవ్రగాయాలు, పలువురుకి స్వల్ప గాయాలయ్యాయి. దింతో నేషనల్ హై వే అంబులెన్స్ గాయపడిన వారిని రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఐపీఎస్ ర్యాంకర్ శివ మారుతి ని అభినందించిన స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ కమిటీ



**కోరుట్ల** మండలం లోని అయిలాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న అంజిరెడ్డి కుమారుడు శివ మారుతి రెడ్డి ఇటీవల వెలువడిన యూపీఎస్సీ పరీక్షల్లో ఐపీఎస్ లో 132వ ర్యాంకు సాధించిన సందర్భంగా గురువారం స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ కమిటీ సభ్యులు శివ మారుతి రెడ్డి పూలమాలలు,శాలువాతో సత్కరించారు.. పట్టుదల కృషి ఉంటే దేనికైనా సాధించ వచ్చునని నిరూపించిన శివ మారుతి రెడ్డి ని జిల్లా యువత స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను పొందాలన్నారు.. ఆయన సాధించిన ఐపీఎస్ 132 ర్యాంక్కోరుట్ల మండలానికి కాదు జిల్లాకే గర్వకారణం అంటూ వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాస భూమయ్య, రుద్ర నాగరాజు, టి వెంకట నర్సయ్య ,రాసబత్తుల రాజశేఖర్ ,ఆర్మూర్ శ్యామ్ సుందర్ ,మ్యాదరి మారుతి తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో



**పత్తికొండ** పత్తికొండ మండల ఎంపిడిఓ గా కవిత గురువారం బాధ్యతలు చేపట్టారు గతంలో కవిత ఆత్మకూరులో ఈవో ఆర్డీగా పనిచేస్తూ ప్రమోషన్ పై పత్తికొండ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపిడిఓ పార్థసారథి వెల్దుర్తి మండలం కు బదిలీపై వెళ్లారు. ప్రమోషన్ పై వచ్చిన ఎంపిడిఓ కవిత కుమండల పరిషత్ అధికారులు, సిబ్బంది సన్మానించారు.

## సబ్ ట్రెజరీ అధికారిగా ఉమాదేవి పదవి బాధ్యతలు



**పత్తికొండ** పత్తికొండ పట్టణంలో గల సబ్ ట్రెజరీ కార్యాలయ అధికారిగా సి. ఉమాదేవి పదవి బాధ్యతలను 8వ తేదీ గురువారం చేపట్టడం జరిగింది. ఉమాదేవి మడకశిర ట్రెజరీ కార్యాలయం నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు. నూతనంగా ట్రెజరీ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఉమాదేవికి, పత్తికొండ నియోజకవర్గం ఎన్జీవో అధ్యక్షులు సాయి బాబా ఆధ్వర్యంలో ఎన్జీవో సెక్రటరీ వెంకటరమణ సభ్యులు రవికుమార్, శ్రీనివాసులు, సంపత్, జయలక్ష్మి, లక్ష్మీదేవి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## నల్గొండ జిల్లాలో ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా?

**– ప్రగతి భవన్ మెట్లు ఎక్కడానికి గుత్తా భయపడతారు**



**నల్గొండ :** కాంగ్రెస్ హయాంలో తెచ్చిన 2013 భూ నిర్వాసితుల చట్టంలో భూ నిర్వాసితులకు అన్ని సదుపాయాలు పొందుపర్చామని కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రం మొత్తం భూ నిర్వాసితుల సమస్యలు ఉన్నాయన్నారు. భూ రికార్డులను భద్రపరిచే రెవెన్యూ చట్టాన్ని చిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో ఎస్ఎల్ బీసీ సొరంగం పనులు 30 కిలో మీటర్లు చేపడితే బీఆర్ఎస్ తొమ్మిదేళ్ళ పాలనలో 3 కిలోమీటర్లు తవ్వారన్నారు. తొమ్మిదేళ్ళ పాలనలో నల్గొండ జిల్లాకు ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా... ఏమి సాధించారని సాగునీటి ఉత్సవాలు అని ప్రశ్నించారు. పాలకులు కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టుల వద్ద ఫోటోలు దిగుతున్నారన్నారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా, మండలి చైర్మన్గా గుత్తా ఏమి తెచ్చారని.. ప్రగతి భవన్ మెట్లు ఎక్కడానికి, కేసీఆర్ను కలవడానికి భయపడతారని భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చేశారు.

# కోడెల శివరాం కు నీరసన సెగ

**పల్నాడు** పల్నాడు జిల్లా రుద్రవరంలో కోడెల శివరాంకు నిరసన సెగ తగిలింది. తన తండ్రి విగ్రహం ఏర్పాటుకు సిద్ధమవుతున్న కోడెల శివరాంకు ముప్పాళ్ల మండలం రుద్రవరంలో కొందరు బ్యానర్లతో నిరసన వ్యక్తం చేశారు.

తమకు ఇవ్వాల్సిన డబ్బులను కోడెల శివరాం ఇవ్వాలంటూ అందులో పేర్కొన్నారు. తమ డబ్బులు తమకు ఇచ్చి రుద్రవరంలో విగ్రహావిష్కరణకు రావాలన్నారు. లేకపోతే విగ్రహావిష్కరణ అడ్డుకుంటామని ఫ్లెక్సీలలో హెచ్చరించారు.

# లోకేష్ పై కోడిగుడ్ల దాడి.. ఇద్దరు అరెస్టు

**కడప** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై కోడిగుడ్లతో దాడిచేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసారు.

ఈ నెల ఒకటో తేదీన కడప జిల్లా ప్రొద్దుటూరులో పాదయాత్ర చేస్తున్న లోకేష్ పై ఇద్దరు దుండుగులు కోడిగుడ్లు విసరగా అవి భద్రతా సిబ్బందికి తగిలాయి. ఈ గుడ్ల దాడి వెనక అధికార వైసిపి నేతల హస్తముందని టిడిపి ఆరోపిస్తోంది. కానీ పోలీసులు మాత్రం ఇందులో రాజకీయాలేమీ లేవని... లోకేష్ పై కోపంతోనే దుండగులు గుడ్లతో దాడి చేసారని వెల్లడించారు.ప్రొద్దుటూరు పెన్నా నగర్ కు చెందిన శ్రీకాంత్, బాబు లోకేష్ పై కోడిగుడ్లు విసిరినట్లు పోలీసుల విచారణలో తేలింది.అయితే దీనిపై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ స్పందించారు.కోడి గుడ్డు వేసిన వ్యక్తి టిడిపి నేతతో దిగిన ఫోటోను ప్రదర్శిస్తూ ఇది టిడిపి ఆడుతున్న డ్రామాలో భాగమేనని చెప్పుకొచ్చారు.

# జనగణమన టీమ్ బీఆర్ఎస్ లో చేరిక



**జగిత్యాల** నిత్య జనగణమనతో ప్రజలను జాతీయ పండుగకు దగ్గర చేసేందుకు కృషి చేస్తున్న ఉత్తురి గంగాధర్ టీమ్ గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నిత్య జనగణమన తో జగిత్యాల ప్రజలకు జాతీయ భావాన్ని పెంచేందుకు వీరు కృషిచేస్తున్నారు. వీరు గతంలో కాంగ్రెస్ పార్టీ ని నమ్మినా ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణకు దిక్కని ధినితోనే ప్రజలకు మేలని భావించిన గంగాధర్ బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఒక్కసారిగా గంగాధర్ బీఆర్ ఎస్ లో చేరడంతో కాంగ్రెస్ తో సహా బిజెపి పార్టీలో చర్చ మొదలైంది. జాతీయ భావాన్ని ప్రజల్లో పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్న యు. గంగాధర్ లక్ష్యం బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని గంగాధర్ భావిస్తున్నట్లు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## జమ్మూలో ఆగమోక్తంగా శ్రీ వేంకటేశ్వరస్వామివారిఆలయ మహాసంప్రోక్షణ

**– భక్తులకు దర్శనం ప్రారంభం**

**తిరుపతి జూన్ 08** జమ్మూలోని మజీన్ గ్రామంలో తావి(సూర్యపుత్రి) నది ఒడ్డున టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ బుధవారం ఆగమోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతం అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 7 గంటల వరకు యాగశాలలో మహాపూర్ణాహుతి, ఆ తరువాత కుంభప్రదక్షిణ చేపట్టారు. ఉదయం 7.30 నుంచి 8.15 గంటల మధ్య మిథున లగ్నంలో మహాసంప్రోక్షణ, కళావాహన నిర్వహించారు. ఈ క్రతువుల ద్వారా యాగశాలలోని కలశాలలో ఇమిడి ఉన్న దేవతాశక్తిని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీ గోదాదేవి, శ్రీ గరుడాళ్వార్, ద్వారపాలకుల విగ్రహాల్లోకి ఆవాహన చేశారు. అనంతరం అక్షతారోపణ, బ్రహ్మఘోష, ఆచార్య బహుమానం అందించారు.భక్తులకు దర్శనం ప్రారంభం మహాసంప్రోక్షణ కార్యక్రమం అనంతరం ఉదయం 10 గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభమైంది. జమ్మూ నగరం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులందరికీ, తాగునీరు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రులు డా. జితేంద్ర సింగ్,శ్రీ కిషన్ రెడ్డి, టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి దంపతులు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జుగల్ కిషోర్ శర్మ, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ మెహతా, మేయర్ శ్రీరాజీందర్ శర్మ, జమ్మూ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఛైర్మన్ భరత్ భూషణ్, డివిజనల్ కమిషనర్ రమేష్ కుమార్, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణ దీక్షితులు, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, విజివోలు మనోహర్, గిరిధర్ రావు, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, శివప్రసాద్, గార్డెన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇఇ సుధాకర్, డెప్యూటీ ఇఇలు రఘువర్మ, చెంగల్రాయలు, ఏఈవో కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఈనెల 25వ తేదీన పెద్ద ఎత్తున బిసి గర్జన

**హైదరాబాద్ :** చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలంటూ జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి ఉద్యమాలలో భాగంగా విశాఖలో ఈనెల 25వ తేదీన పెద్ద ఎత్తున బిసి గర్జన కార్యక్రమం చేపట్టినట్టుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన బిసి 34 కులాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లయినా 56శాతం జనాభా గల బి.సి.ల డిమాండ్లు పార్లమెంట్ లో చర్చకు రాకపోవడం బాధాకరమని ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలో ఉన్నటువంటి ఓబీసీ పార్లమెంటు సభ్యులు ఏకతాటిపైకి రావడానికి కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. బి.సి ఉద్యమ విస్తరణలో భాగంగా కర్నాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ లో భారీ బహిరంగ సభలు పెట్టి జులైలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేస్తామని తెలిపారు. కర్రీవేణు మాధవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ విశాఖ బీసీ గర్జన నిర్వాహకుడు మాట్లాడుతూ 50 సంవత్సరాలు ఉద్యమ నాయకుడికి 2వేలకు ఉ.ూ లు సాధించి, పేదకులలు చదువుకోవడానికి హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు, ఫీజు రియంబర్స్ మెంట్ స్క్రీములు పెట్టించి, స్థానిక సంస్థలలో బి.సి లకు 34 శాతం రిజర్వేషన్లు పెట్టించినందుకు గుర్తింపుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్ కృష్ణయ్య గారికి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ద్వారా సమగ్ర కుల గణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టించిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కి ఇరువురికి స్వర్ణ కంకణ బహుకరణ కార్యక్రమం విశాఖపట్నం ఏయు కన్వర్షన్ హాల్లో జూన్ 25వ తారీఖున ఆదివారం ఏర్పాటు చేసినట్టుగా ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలోని బీసీ నాయకులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు బీసీ ఉద్యమ ముఖ్య నాయకులు హాజరవుతారని నిర్వాహకులు కర్రి వేణుమాధవ్ తెలిపారు.ఈ సమావేశం లో బిసి సంఘం నాయకులు రాజేందర్, నాని ముదిరాజు, హరిచంద్ర పితాని, మల్లికార్జున్, చిన్నబాబు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి చక్రస్నానం



**తిరుపతి** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన గురువారం ఉదయం చక్రస్నానం వైభవంగా జరిగింది. ముందుగా ఉదయం 7.30 నుండి 8.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఉదయం 8.45 నుండి 10.15 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా స్నపనతిరుమంజనం చేపట్టారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించారు. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు నవసంధి, మాడవీధి ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 7.30 గంటల మధ్య ధ్వజావరోహణం జరుగనుంది. ధ్వజావరోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ వాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ పాల్గొన్నారు.

## మద్దిలేటియ్య పునర్దర్శనంతో పులకరించిన భక్తులు

- స్వామి వారి ఆలయ పునర్ ప్రారంభం కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన
- భక్తిశ్రద్ధల మధ్య వేద పండితుల మంత్రోచ్ఛరణ నల మధ్య భక్తులకు పునర్దర్శనమిచ్చిన శ్రీ మద్దిలేటియ్య
- స్వామివారి ఆలయ ప్రారంభం మహా ప్రకారం మహా మండపం నిర్మాణాలకు ఆర్థిక మంత్రి బుగ్గన భూమి పూజ




**బేతంచర్ల** ఎర్రమల కొండలలోని మద్దు లేరు సెలయేరుల జలపాతం మధ్య సౌందర్యాల నడుమ కొలువైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా సంవత్సరానికి స్వామివారు పునర్ దర్శనం లభించడంతో భక్తులు స్వామి వారి దర్శించుకుని పులకరించిపోయారు ఈనెల5వ తేదీ నుండి ప్రారంభమైన స్వామి వారి ఆలయ పునర్ ప్రారంభం పునర్ ప్రతిష్ట ధ్వజస్వంబ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా గురువారం వేద పండితులు రాజేష్ గురు బృందంతో వేదమంత్రోత్సవాలమధ్య రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా పునర్ ప్రారంభం జరిగింది ముందుగా వేద పండితులు యజ్ఞం యాగాది హోమం వంటి కార్యక్రమాలలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి ఆలయ చైర్మన్ రామచంద్రుడు ఈవో పాండురంగారెడ్డి జడ్పిటిసి శివలక్ష్మి ధర్మకర్త మండలి సభ్యులకు కలసి పాల్గొనడం జరిగింది అనంతరం స్వామి పున్న ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులు రాజేష్ గురు తోపాటు జ్వాలా చక్రవర్తి కళ్యాణ్ చక్రవర్తి ప్రధాన అర్చకులు మద్దిలేటి స్వామి మరి కొంతమంది వేద పండితులు మంత్రోచ్చాలతో ఆలయ ప్రదేశలిన్న ఆద్మాకథనతో కనిపించాయి పున్న ప్రాణ ప్రతిష్ట అనంతరం ఆర్థిక మంత్రి, జడ్పీ చైర్మన్, ఇతర ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం వేద పండితులు స్వామివారి జ్ఞాపకలను తీర్థ ప్రసాదాలను అందజేసి స్వామివారి ఆశీర్వాద వచనాలను అందజేశారు ముందుగా3.90 కోట్లతో నిర్మించిన స్వామివారి ఆలయానికి సంబంధించిన శిలాఫలకాన్ని శ్రీ చక్రకారంలో స్వామివారి ప్రత్యేక అలంకరణ మక్కుటంగా నిలవనున్న మహా ప్రకారం మహా మండపం నిర్మాణానికై12.70 కోట్ల నిధుల పనులకు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట్ రెడ్డి తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ఎంపీడీవో వెంగన్న మాజీ ఆలయ చైర్మన్లు సిహెచ్ కలెక్షన్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి బాబు రెడ్డి పిఏలు ప్రతాప్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సముద్రంలో ఉండే జీవరాసులకు ప్రాణహాని ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాం...

**నంద్యాల** స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల నందు గురువారం నాడు "ప్రపంచ మహాసముద్ర దినోత్సవము" విజ్ఞానాత్మకముగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమం ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి మరియు కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి , సీనియర్ అనస్థీషియా రవికృష్ణ , ఉపాధ్యాయుని - ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా కళాశాల చైర్మన్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈరోజు మనం ఈ కార్యక్రమం జరుపుకోటనికి ముఖ్య కారణం ప్లాస్టిక్ మరియు వృదా పదార్థాలు సముద్రంలో ఎక్కువ వేయటం వలన సముద్రాలు అన్ని కలుషితం అవుతున్నాయి. కలుషితం కావటం వలన సముద్రంలో ఉండే జీవరాశులు అన్ని మరణిస్తాయి అని, ఇలాగే జరుగుతూ పోతుంటే భవిష్యత్తులో జీవరాశులు కనుమరుగౌతయని తెలియచేశారు. దీనికి కారణం ప్లాస్టిక్ అని ఆ ప్లాస్టిక్ వస్తువులను మనం ఎంత తక్కువగా వాడితే అంత మంచిదని వాటి స్థానంలో పేపర్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్ వాడాలని మరియు ప్లాస్టిక్ బాటిల్స్ స్థానంలో గాజు, స్టీల్, కాపర్, బాటిల్స్ వాడాలని తెలియచేశారు. సీనియర్ అనస్థీషియా డాక్టర్. జి.రవికృష్ణ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రామకృష్ణ ని అభినందిస్తూ, మన నివసించే ఈ భూ గ్రహంపై భూమి కేవలం 29 శాతం మాత్రమే ఉండగా, మిగిలినదంతా సముద్ర నీరే. ఈ గ్రహంలోని జీవులన్నీ ప్రత్యక్షంగా, పరోక్షంగా సముద్రాలపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. కానీ అటువంటి సముద్రాలన్నీ చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. దీని వలన రుతువులు మార్పులు చెందుతాయి అని దానితోపాటు సముద్రం మీద ఎందరైతే ఆధారపడి జీవిస్తున్నారో వారికి చాలా నష్టం కలుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సే, డ్రాయింగ్, ఎలక్యూషన్ వంటి పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచినవరికి రామకృష్ణ రెడ్డి , రవికృష్ణ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రవికృష్ణ కి సన్మానించడం జరిగింది. చివరిగా ఈ కార్యక్రమం జాతీయ గేయ ఆలపనతో ముగిసింది.

## డోన్ డివిజన్ నూతన ప్రధాన ఉపాధ్యాయుల సమావేశం

**డోన్** డోన్ డివిజన్ లోని నూతన ప్రధాన ఉపాధ్యాయుల సమావేశం జరింగింది. స్థానిక డోన్ డిప్యూటీ డి ఈ ఓ కార్యాలయం లో గురువారం మధ్యాహ్నం డోన్ డివిజన్ స్థాయి నూతన ప్రధాన ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా డోన్ డిప్యూటీ డి ఈ ఓ కె సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాడునేడు పనులను పరీసీలించాలి, అలాగే విద్యార్థుల గుంరించి యూనిఫామ్ లు, టెక్స్ట్ బుక్స్, షూ నోట్ బుక్స్,లను స్కూల్ రి ఓపెన్ అయినా వెంటనే ఆలస్యం చేయకుండా విద్యార్థుల కు అందచేయాలి,ప్రభుత్వం విద్యా కోసం, విద్యార్థుల కోసం ప్రణాళిక బద్దంగా కార్యక్రమం చేపట్టింది, దీనికి ప్రతి ప్రధాన ఉపాధ్యాయుడు ఆలస్యం చేయకుండా ఉండాలి అని అన్నారు, పాఠశాల కు ఉపాధ్యాయులు అందరూ టైమ్ కు వచ్చేవిధంగా చూడాలి, ఆ విధంగా పాఠశాలకు రాకుండా ఉంటే తగు చర్యలు ఉంటాయి అని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు, మీకు ఏమైనా పాఠశాల గురించి సమస్య ఉంటే వెంటనే నా దృష్టి తీసుకోని రావాలి,అని నూతన ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు, ఈ కార్యక్రమం లో డోన్ యం ఈ ఓ ప్రభాకర్, సి సి నాయక్, తదితరులు పాల్గొన్నారు...

## నంద్యాల నుండి మంత్రాలయంకు రైలు సర్వీస్

ప్రస్తుతం మచిలీపట్నం నుండి కర్నూల్ వరకు వారానికి మూడు రోజులు నంద్యాల మీదుగా నడుస్తున్న ఎక్స్ ప్రెస్ రైలు ను మంత్రాలయం వరకు పొడిగించనున్నారు. దీనికి సంబంధించిన సాధ్య సాధ్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. 07067 నెంబరు కల ప్రత్యేక రైలు మచిలీపట్నం నుండి మంగళ గురు శనివారాలలో బయలుదేరి నంద్యాలలో ఉదయం 3.30 గంటలకు బయలుదేరి 7.30 గంటలకు కర్నూలు చేరుకుని, గద్వాల, రాయచూరుల మీదుగా బుధవారం ఉదయం 11 గంటలకు మంత్రాలయం చేరుకుంటుంది.

07068 నెంబర్ కదా ప్రత్యేక రైలు బుధ శుక్ర ఆది వారాలలో మంత్రాలయం నుండి మధ్యాహ్నం 3.10 గంటలకు బయలుదేరి రాయచూరు, గద్వాల మీద కర్నూలుకు రాత్రి 8 గంటలకు చేరుకుని, నంద్యాలకు రాత్రి 10.30 గంటలకు చేరుకుని మచిలీపట్నానికి తిరిగి బయలుదేరుతుంది. ఈ రైలులో జనరల్, స్లీపర్ క్లాస్, 3ఏసీ, 2ఏసీ బోగీలు ఉంటాయి. ప్రస్తుతం మచిలీపట్నం నుండి కర్నూలు వరకు మాత్రమే తిరుగుతున్న ఈ రైలు మంత్రాలయం వరకు పొడిగింపు తేదీని ప్రకటించనున్నారు.

## ఆధునిక వసతులు కల్పించడం అభినందనీయం



**బద్వేలు** బద్వేలు పట్టణంలో కార్పొరేట్ స్థాయిలో సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమనిఎమ్మెల్యే అన్నారు. అలాగే ఆధునిక పరికరాలతో కొత్త భవంతులు నిర్మించి 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే సుధా పేర్కొన్నారు. బేస్తవారం నూతనంగా ఏర్పాటుచేసిన ప్రశూతి భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాన్పులకు సంబంధించిన అత్యాధునిక పరికరాలతో ప్రశూతి కేంద్రాన్ని నెలకొల్పడం ఎంతో ఆనందదాయకమన్నారు ఐదున్నరలక్షలతో రీమోడల్ చేయడం జరిగిందని తెలిపారు. మన ముఖ్యమత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బద్వేలు అభివృద్ధిపై ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు అతి తొందరలో డయాలసిస్ కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ప్రశూతి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డా"రాంప్రసాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి మున్సిపాలిటీ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేసిప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ ఆసుపత్రి సిబ్బంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...

**తుగ్గలి** తుగ్గలి మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తుగ్గలి మండలం ఎంపీడీవో సావిత్రి తెలియజేశారు. గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండల అధ్యక్షురాలు అనుమరాజు ఆదెమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు మండలంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు మరియు వాటి పురోగతి గురించి సమావేశం నందు వివరించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. మండల పరిధిలోని దేశాయి తాండ గ్రామం యొక్క నీటి సమస్య పరిష్కారం కొరకు ఐదు లక్షలతో జడ్పీ నిధులు మంజూరయ్యాయని ఆయన తెలియజేశారు. అనంతరం వెలుగు ఏపీఎం మాట్లాడుతూ మరి కొద్ది రోజులలో పొదుపు మహిళలకు ఆసరా డబ్బులు జమవుతాయని తెలియజేశారు. అనంతరం పశువైద్యాధికారిని ప్రణీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల పశువులకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేసిందని, ఈ సేవలను రైతులు వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ ఇన్సూరెన్స్ సేవలు ప్రతి ఒక్క సచివాలయంలో అందుబాటులో ఉంటాయని ఆమె తెలియజేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 5 నుండి 17వ తేదీ వరకు ఐడిఎఫ్సి... చిన్న పిల్లలలో వ్యాపిస్తున్న డయేరియా గురించి సర్వేను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఎస్సీడీసీ చర్మవ్యాధుల సంబంధిత సర్వేను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అనంతరం తహసిల్దార్ రవి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కొరకు అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, ఎటువంటి భూ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. అనంతరం పలువురు సర్పంచులు మరియు ఎంపీటీసీలు వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం లేదని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు తెలియజేశారు. మండల వ్యాప్తంగా విద్యుత్ సమస్యలు మరియు రోడ్డు సమస్యలు అధికంగా ఉన్నాయని,ఆ శాఖల అధికారులు సమావేశానికి హాజరు కానప్పుడు ఎవరికి చెప్పుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు ఎంపీడీవోకు తెలియజేశారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు, ఏపీవో రామకృష్ణ,ఇరిగేషన్ ఏఈ చంద్రశేఖర్, ఏఈఓ సరస్వతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబికా, హెల్త్ సూపర్వైజర్ నాగమ్మ,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 10 నుంచి 16 వరకు 12వ వార్షికోత్స మహోత్సవాలు

- ప్రతిరోజు హోమాలు అన్నప్రసాదాలు

**నెల్లూరు** శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ గురువాయర్ మహా విష్ణు 12వ వార్షికోత్సవ మహోత్సవాలు ఈనెల 10 నుంచి 16 వరకు ఘనంగా నిర్వహించబడతాయని శ్రీ అయ్యప్ప స్వామి సేవ సంఘం అధ్యక్షులు గూడెల శేషగిరిరావు పేర్కొన్నారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వీకులు1987 ఫిబ్రవరి 8న ఏర్పాటు చేయబడిన ఆలయ ప్రాంగణంలో 2011 జూన్ 8న దేవాలయ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇన్ని సంవత్సరం జూన్ 8న స్వామివారి వార్షిక మహోత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల పది నుంచి 16 వరకు శ్రీ స్వామివారి 12వ వార్షికోత్స మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా ప్రతిరోజు హోమాలు ప్రత్యేక పూజలు తోపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. శ్రీ స్వామి వారి భక్తులు సింహపురి ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదలు సేకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో.... తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక పంపిణీకి చర్యలు చేపట్టండి

- జగనన్నకు చెబుదాం పిర్యాదులు ఆలస్యం లేకుండా పరిష్కరించాలి



**తిరుపతి** జిల్లాలో ఈ నెల 12 న విద్యాకానుక పంపిణీకి సిద్ధంగా వుండాలని , శనివారం లోపు అన్ని పాఠశాలలకు చేరేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణా రెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నిజిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పలు పథకాలపై వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా తిరుపతి కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ , సంబంధిత అధికారులు హాజరయ్యారు . అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ విద్యార్థులకు అందించనున్న జగనన్న విద్యా కానుక నాణ్యతను మండల పరిధిలో పరిశీలించడం జరిగిందని , మండల స్టాక్ పాయింట్ నుండి పాఠశాలల కు సకాలంలో చేరాలని అన్నారు. నాడు నేడు పనులకు సంబంధించి మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ వంటివి పూర్తి స్థాయిలో అందుబా?లోకి రావాల్సి ఉంటుందని అన్నారు. రాగి జావ, జగనన్న గోరుముద్ద అమలు సక్రమంగా జరగాలని అన్నారు. డాక్టర్ కాన్సెప్ట్ విధానంలో గుర్తించిన డయాబెటీస్ , హైపర్ టెన్షన్ గల వారికి క్రమంతప్పకుండా నెలకు సరిపడా మందులు అందించడం, వైద్య పరీక్షలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 18360 గర్భవతులు వుంటే హైరిస్క్ ఇద్దరిని గుర్తించారని వారిని తరచూ సంబంధిత పి హెచ్ సి డాక్టర్ పరీక్షలు నిర్వహించడం , ప్రసవ సమయానికి 10 రోజుల మునుపే ఆసుపత్రి కి తీసుకెళ్లాలని అన్నారు. అవ్వ ?తాత కంటి వెలుగు క్రింద గుర్తించిన క్యాటరాక్ట్ ఆపరేషన్లు దృష్టి పెట్టి పూర్తీ చేయాలని అన్నారు. ఎన్ సి డి, సి డి సర్వే లో గుర్తించిన వ్యాధులకు తప్పనిసరి మందులు అందించడం జరగాలి అన్నారు. వై యస్ ఆర్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణాలు ప్రత్యేక శ్రద్ద తో సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని అన్నారు. జగనన్నకు చెబుదాం 1902 ద్వారా అందిన 1496 పిర్యాదులను 66 శాతం పూర్తి చేశారని మిగిలిన పిర్యాదులు నిర్దీత గడువు లోపు అర్థవంత పరిష్కారం చూపాలని అలాగే . స్పందన , గడప గడపకు మన ప్రభుత్వం లో అందిన వాటి పై దృష్టి సారించాలని అన్నారు. ఈ సమీక్ష లో సి పి ఓ అశోక్ కుమార్, డి ఎల్ డి ఓ సుశీల దేవి , పిడి ఐ సి డి ఎస్ జయలక్ష్మి , డి ఎం హెచ్ ఓ శ్రీహరి, విద్యాశాఖ అధికారులు, జిల్లా అ ధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రభుత్వ వైద్యం

# పేద ప్రజల ప్రాణాలకు ప్రమాదం

- గాంధీ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల పేద యువకుడి చెయ్యి స్పర్శ లోపం
- ఫిబ్రవరి 3 నెలలు ఆసుపత్రిలో ఉంచి ఆన్ లీవ్ పై ఇంటికి పంపిన వైద్యులు..
- ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి, 50 లక్షలు ఎక్స్రేషియా ప్రకటించాలి
- బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ వైద్యం పేద ప్రజలకు పెనుభూతంగా మారిందని బిఎస్పి రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో కెసిఆర్ గారు మండలానికి ఒక వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటించిన విషయం కేవలం మాటలు హామీలు గాని మిగిలిపోయిందని, కమిషన్ల కోసం కోట్ల రూపాయల ప్రజా ధనంతో అవినీతి చేసి దాదాపు 5లక్షల కోట్లు సంపాదించిన కెసిఆర్ గారి కుటుంబం వైద్య వ్యవస్థపై మాత్రం చిత్తశుద్ధి లేదని, రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలలో కనీసం మౌలిక సదుపాయాలు కరువు అయినాయని, వైద్యుల నిర్లక్ష్యం వల్ల పేద ప్రజల ప్రాణాలకు ప్రమాదాలు ఎదురవుతున్నాయని దుయ్యబట్టారు.

**వైద్యుల నిర్లక్ష్యం వల్ల:** కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామంలో గడ్డం రజనీకాంత్ అనే యువకుడు ఆరోగ్యం బాగోలేక ఫిబ్రవరి 6వ తేదీన హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరినాడు, కానీ అక్కడ వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఐవి కానల్ పెట్టడం విఫలమై ఎడమ చేయి పూర్తిగా పనిచేయడం లేదు. సర్జరీ చేసిన కూడా ఉపయోగం లేకుండా పోయింది. ఫిబ్రవరి 12 తారీఖు రోజు జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 12 నుంచి మే 28 వరకు దాదాపు మూడు నెలలు ఆసుపత్రిలో ఉన్నారు, డిశ్చార్జ్ చేయకుండా ఆన్ లీవ్ పై ఇంటికి పంపించారు. ఈ యువకుడి చెయ్యి పూర్తిగా పని చేయడం లేదు, ఒకవేళ అది నయం కావాలంటే దాదాపు ఆరు సంవత్సరాలు పడుతుంది అని వైద్యులు చెబుతున్నారు, చాలా నిరుపేద కుటుంబం, యువకుడు పనిచేస్తూనే వాళ్ళ కుటుంబం గడుస్తుంది, ఈ విషయంపై మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ దృష్టికి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్లిన కూడా వారు పట్టించుకోలేదు.. ఈరోజు గాంధీ ఆసుపత్రి నుంచి ఆన్ లీవ్ లో వచ్చిన గడ్డం రజనీకాంత్ ను వారి స్వగృహంలో పరామర్శించిన జక్కని సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం పేద ప్రజలకు పెనుభూతంగా మారిందని, రజనీకాంత్ చెయ్యి స్పర్శ లోపించడం దానిపైన చర్యలు తీసుకోవాలని మంత్రులు హరీష్ రావు కేటీఆర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడం బాధాకరమని, మెరుగైన వైద్య సదుపాయాల అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్ల వ్యవహరించడం వల్ల అనేకమంది ప్రాణాలు పోతున్నాయని, రాష్ట్రంలోనే అతిపెద్ద ఆసుపత్రి అయిన గాంధీ ఆసుపత్రిలో ఇలాంటి వ్యవహారం చోటు చేసుకోవడం నిజంగా బాధాకరమని, వెంటనే ప్రభుత్వం స్పందించి విషయంపై దర్యాప్తు చేసి నిర్లక్ష్యానికి గురిచేసిన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆ యువకుడికి 50 లక్షలు ఎక్స్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ కుమ్మరి సంపత్, మండల అధ్యక్షులు దేవునూరి భాస్కర్, అడ్వకేట్ సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి స్వశక్తికరణ సదస్సు కు ఆహ్వానం





**తుగ్గలి** ఈనెల 15,16 తేదీలలో పత్తికొండలో జరగనున్న "గ్రామస్థాయి నాయకుల స్వశక్తికరణ ప్రక్రియ" సదస్సు కు హాజరు కావాలని తుగ్గలి తహసీల్దార్ రవి, యంపిడిఓ సావిత్రి,తుగ్గలి ఎస్సై మల్లికార్జున ను రాయలసీమ డెవలప్మెంట్ సంస్థ వారు ఆహ్వానించారు. గురువారం రాయలసీమ డెవలప్మెంట్ సంస్థ రీజియన్ డైరెక్టర్ రామేశ్వరి బృందం సభ్యులు తహసీల్దార్,యంపిడిఓ మరియు తుగ్గలి పోలీస్ స్టేషన్ కార్యాలయాలకు వెళ్లి వారికి ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్గలి మండలంలోని వివిధ గ్రామాల్లోని యువతి, యువకుల నాయకత్వ నైపుణ్యాన్ని ప్రోత్సహించడం,గ్రామంలోని సమస్యలను గుర్తించడం,పరిష్కరించడం కోసం సమిష్టిగా కృషి చేయడం,ప్రభుత్వ,ప్రభుత్వేతర సంస్థలతో అనుసంధానమైన వారికి కావలసిన అర్హతలను, వనరులను సాధించడం కోసం ఆర్డీటి పనిచేస్తుందన్నారు. పత్తికొండ లోని గోపాల్ ప్లాజా ఫంక్షన్ హాల్ లొ సదస్సు నిర్వహిస్తున్నామని, తుగ్గలి మండలంలోని గ్రామస్థాయి యువ నాయకులు,అధికారులు పాల్గొనాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలొ ఏరియా టీం లీడర్ రెహానాబీ,ఏరియా కో ఆర్డినేటర్లు రామాంజినేయులు,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గ సమావేశంలో వీఆర్ఏ ల ప్రస్తావన లేకపోవడం అన్యాయం

## గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నల్లిపోగు నాగేశం

**బద్వేలు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెవెన్యూశాఖ లో సుమారు 27000 మంది వీఆర్ఏ లు పనిచేస్తున్నారు. కానీ వేతనం కేవలం 10500.రూ,, మాత్రమే. ఈ జీతం తో కుటుంబ పోషణ జరగక అర్ధాకలి తో అలమటిస్తున్నారని గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లిపోగు నాగేశం ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ పథకాలలో వీఆర్ఏ ల సంక్షేమం లేకపోవడం దురదృష్టం అని ఆయన అన్నారు. శ్రమకు తగ్గ వేతనం " పే స్కేల్ " ఇవ్వకపోవడం అన్యాయం అని ఆయన అన్నారు పైగా డి.ఏ. రికవరీ ఉత్తర్వులు ఇస్తామని ఊరించారని ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. నామినీ ఉద్యోగులను రెగ్యులర్ చేసే ప్రస్తావనే లేదు. ఎఖీం లు చేసిన పాపం ఏంటి. ప్రభుత్వం నిర్వహించే రీ సర్వే కార్యక్రమంలో అహర్నిశలు శ్రమిస్తున్నారు కదా. రాత్రింబవళ్లు తహసిల్దార్. ఆర్డీఓ. కార్యాలయాల లో టైపిస్టులుగా. అటెండర్లుగా డ్రైవర్లుగా వాచమెన్ లు గా కాపలా కాస్తున్నారు కదా. ఇవన్నీ ప్రభుత్వానికి తెలియదా. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంక్షేమం వైపు తగు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఏకమై ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు,

## సమగ్ర శిక్షణలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**జగిత్యాల** తెలంగాణ సమగ్ర శిక్షణలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆ ఉద్యోగుల పక్షాన తపస్ గొల్లపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు బోయిన నరేష్ మొగిలి రవి లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం గొల్లపల్లి మండల తపస్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులకు కూడా ఒక వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ తమ పక్షాన నిలబడి క్రమబద్ధీకరణకు కృషి చేయాలని కోరగా, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న సిఆర్పి, ఎంఆర్సి లో విధులు నిర్వహిస్తున్న ఎంఐఎస్, సిసిఓ, మెసెంజర్ లవి న్యాయమైన డిమాండ్లని అన్నారు. వారంతా గత 15 ఏళ్లుగా పని చేయడం జరుగుతున్నదన్నారు. వివిధ హోదాల్లో ఉన్న వారి సేవలను గుర్తించి వెంటనే క్రమబద్ధీకరించేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తపస్ గొల్లపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిన సురేష్ , మొగిలి. రవి తో పాటు సమగ్ర శిక్షణా ఉద్యోగులు శ్రీనివాస్, అశ్విని, లచ్చయ్య , రాజేందర్ , ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికకు ఈసీ ఏర్పాట్లు

చర్చనీయాంశమైంది. వయనాడ్ లోక్ సభ స్థానానికి ఉప ఎన్నిక కసరత్తులో భాగంగా ఈ మాక్ పోల్ నిర్వహిస్తున్నారని తెలిసింది. అయితే, ఇక్కడ ఎన్నికల షెడ్యూల్ విడుదల ఇంకా విడుదల కానేలేదు. కోజికోడ్ జిల్లా కలెక్టర్ బుధవారం మాక్ పోల్ నిర్వహించారు. దీనికి సంబంధించి రాజకీయ పార్టీలకు ఒక కమ్యూనికేషన్ పంపించారు. వయనాడ్ లోక్ సభ స్థానానికి ఉప ఎన్నికకు తయారీలో భాగంగా తొలి దశ పరీక్షలో ఈవీఎంలు, వీవీప్యాట్‌లను పరిశీలించడానికి మాక్ పోల్ నిర్వహిస్తున్నట్టు ఆ కమ్యూనికేషన్‌లో పేర్కొన్నారు.అయితే, అధికారులు మాత్రం ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదు. త్వరలో వయనాడ్ లోక్ సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తారా? లేదా? అనే విషయం తమ అవగాహనలో లేదని వివరించారు. తిరువంబడి అసెంబ్లీ సెగ్మెంట్ వయనాడ్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. ఈ అసెంబ్లీ సెగ్మెంట్ కోజికోడ్ జిల్లా కిందికే వస్తుంది. అందుకే ఈ జిల్లాలో మాక్ పోల్ నిర్వహించారు. సాధారణంగా ఒక సీటు ఖాళీ అయినప్పుడు.. ఆరు నెల్లలోపే ఉప ఎన్నిక నిర్వహిస్తారు. మళ్లీ ఎన్నికలు ఏడాది లోపు జరిగే పరిస్థితులు ఉన్నప్పుడు అక్కడ ఉప ఎన్నిక నిర్వహించే నిర్ణయం ఎన్నికల సంఘం విచక్షణపైనే ఆధారపడి ఉంటుంది. ఇదిలా ఉండగా వయనాడ్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేస్తారనే చర్చ కూడా నడుస్తుండటం గమనార్హం. ఇదిలా ఉండగా ఈ మధ్య కాలంలో బీజేపీ కూడా వయనాడ్ పై ఫోకస్ పెంచింది. కేంద్ర మంత్రులు, టాప్ లీడర్లు తరుచూగా ఈ నియోజకవర్గానికి వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ఈ జిల్లాలో ఎక్కువగా హైలైట్ చేస్తుండటం గమనార్హం. 2019లో రాహుల్ గాంధీ ఇక్కడ 4.3 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## రగులుతున్న రాజకీయ వేడి, గుంభనంగా తెలంగాణ ఓటర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నిజానికి ఏ ఎన్నికలలో నైనా కొద్ది నెలల ముందే ప్రజలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనే విషయాన్ని మీడియా పసిగడుతుంది ఓటర్లు ఎటు వైపు ఆకర్షితులవుచున్నారో, ఏ పార్టీకి దగ్గరవుచున్నారనే విషయలపై ఎన్నికలకు ముందే అంచనాలు వేస్తారు. కాని తెలంగాణలో మరికొన్ని నెలలోనే ఎన్నికలు జరగనుండగా ఆ వాతావరణం కనిపించడం లేదు, రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మూడోసారి హ్యాట్రిక్ కొట్టాలని పట్టుదలతో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒకవైపు, కర్ణాటక ఎన్నికల ఫలితాలతో ఊపు మీదున్న కాంగ్రెస్ నూతన ఉత్సాహంతో అధికారం దిశగా వ్యూహాలు పన్నుతుంటే మరోవైపు మునుగోడు ఉప ఎన్నికలతో కాస్త డీలా పడినప్పటికీ బీజేపి కూడా అధికారం మాదే అంటూ జబ్బులు చరుచుకుంటుంది. అయితే తెలంగాణ ఓటర్ ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నారన్న విషయం మాత్రం అంతు చిక్కడం లేదు. బీఆర్ఎస్ పై తీవ్ర వ్యతిరేకత ఉంది. నిజానికి రెండుసార్లు పరిపాలించిన ఏ పార్టీ అయినను వ్యతిరేకత సహజమే. అయితే సాగునీటి, తాగునీటి పథకాల ద్వారా తెలంగాణ వ్యవసాయ రంగానికి పూర్తి స్థాయిలో నిరందించిన కేసీఆర్ పట్ల గ్రామీణ పల్లెలలో అనుకూల వాతావరణం కనిపిస్తుంది ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ గోడు పట్టించుకోలేదని, కేసీఆర్ వచ్చిన తర్వాత మౌలిక వసతులు, సాగునీటి పథకాల పట్ల చిత్తశుద్ధితో పనిచేశారు కాబట్టి కృతజ్ఞత తీర్చుకోవాలనే భావన ఆయా వర్గాల నుంచి వినిపిస్తుంది. అయితే పట్టణ ప్రాంతాలలో మాత్రం బీఆర్ఎస్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని ఆయా వర్గాలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నాయి. అయితే కాంగ్రెస్ కి అవకాశం ఇస్తే స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుందా లేదా అన్న అనుమానాలు ఒకపక్క ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలు ఆగిపోతాయేమోనని భయం మరోపక్క వేదిస్తుండడం తో తెలంగాణ ఓటరు ఎటువైపు నిలబడలో తెలియని సందిగ్ధ వాతావరణం లో ఉన్నారని విశ్లేషణలు వస్తున్నాయి.

మరొక పక్క బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం మేమే అని చెప్పుకున్న బీజేపి మునుగోడు ఎన్నికల తర్వాత చాలా వెనకబడిందని చెబుతున్నారు. అలాగే నేతల మధ్య కూడా ఐక్యత లేకపోవడం, పార్టీని గెలుపు తీరాలకు చేర్చాలని ఉత్సాహం పార్టీ అధ్యక్షుడి లో కూడా కనిపించకపోవడం మైనస్ గా మారింది అంటున్నారు. ఎంత ప్రయత్నించినా కూడా కీలకమైన నేతలను పార్టీలోకి చేర్చుకోలేక పోవటం ఆ పార్టీకి ఎదురు దెబ్బగా మారింది. ముక్కోణపు పోటీ అంటు జరిగితే తప్పని సరిగా తమదే విజయమని భావించిన బీఆర్ఎస్ క్రమంగా బీజేపి థర్డ్ ప్లేస్ లోకి వెళ్లి కాంగ్రెస్ పుంజుకోవడంతో కాంగ్రెస్ బలంగా మారితే తమకు ఇబ్బంది తప్పదని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. తమ విమర్శలు అన్ని కాంగ్రెస్ కేంద్రంగానే ఉండేలా జాగ్రత్త పడుచున్నారు. మరి తెలంగాణ ఓటర్ ఎటువైపు ఉన్నాడు అన్న అంశాలపై మరికొన్ని రోజుల్లో ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది.

## ప్రతి మండలానికి 2 జూనియర్ కాలేజీలు

పట్టణాల్లో రెండు హైస్కూల్స్‌ను ఏర్పాటు చేసి వాటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. వచ్చే జూన్ నాటికి ఈ జూనియర్ కళాశాలలు ఏర్పాటయ్యేలా చూడాలని, నాడు %--% నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. ఇందుకు అవసరం అయిన మేరకు సిబ్బందిని కూడా నియమించాలని ఆదేశాలు ఇచ్చారు.

### జగనన్న విద్యా కానుక

వరుసగా నాలుగో ఏడాది జగనన్న విద్యా కానుక కార్యక్రమం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేశారు. విద్యాకానుక నాణ్యత విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నాణ్యత పాటించేలా క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియాతో నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, ఇప్పటికే 93 శాతం విద్యాకానుక వస్తువులు నిర్దేశిత కేంద్రాల్లో పంపిణీకి సిద్ధం చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. విద్యా సంవత్సరానికి అవసరం అయిన పుస్తకాలన్నింటినీ రెడీ చేయాలని, రెండో సెమిస్టర్ పుస్తకాలు అన్నీకూడా ముందుగానే సిద్ధం కావాలని జగన్ అన్నారు.

### ప్యానెల్స్ పై శిక్షణ కార్యక్రమాలు

మొదటి దశ నాడు%--%నేడు పూర్తిచేసుకున్న స్కూళ్లలో ఆరో తరగతి పైబడిన తరగతుల్లో ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటు కు సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. ప్యానెల్స్ వినియోగంపై టీచర్లకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్న తీరును గురించి జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్యానెల్స్‌ను ఎలా వినియోగించాలన్న దానిపై వీడియో కంటెంట్ టీచర్లకు పంపించాలని సీఎం సూచించారు. కంపెనీల ప్రతినిధుల ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫ్యాకల్టీలకు శిక్షణ ఇప్పించి, వీరి ద్వారా టీచర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. మరింత మందికి దీనిపై నైపుణ్యం పెంచేలా 20వేల మంది బీటెక్ స్టూడెంట్స్ ఇంటర్న్‌షిప్ చేస్తారని సీఎంకు అధికారులు వివరించారు. వీరంతా ప్రతినెలా వెళ్లి.. టీచర్లకు ఐఎఫ్‌పీ ప్యానెల్స్ వినియోగంలో సహాయకారిగా ఉంటారని వెల్లడించారు.

### అకడమిక్ క్యాలెండర్ 2023-24 ను విడుదల చేసిన సీఎం

జూన్ 12 నుండి పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న వేళ ముఖ్యమైన అంశాలతో పాటు స్కూల్ కాంప్లెక్స్ షెడ్యూల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల విధులు, లాంగ్వేజ్ మేళా, లాంగ్వేజ్ క్లబ్, లాంగ్వేజ్ ల్యాబ్, లెసన్ ప్లాన్ ఫార్మాట్ అండ్ గైడ్‌లైన్స్, లెర్న్ ఎ వర్డ్ ఎ డే, తెలుగు భాషా వారోత్సవాలు, కల్చరల్ యాక్టివిటీస్‌తో సహా స్కూల్లో చేపట్టాల్సిన పలు అంశాలతో అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారు. ఈ క్యాలెండర్ ను సీఎం జగన్ సమీక్షించారు. 2023లో టెన్త్, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుచే జగనన్న ఆణిముత్యాలు పురస్కారాలు ఇవ్వాలని నిర్ణయించారు. జగనన్న ఆణిముత్యాలు పేరుతో విద్యార్థులకు ఇవ్వనున్న మెడల్స్ ను సీఎం జగన్ పరిశీలించారు. స్టేట్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ 2023 ద్వారా మూడు దశలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించనుంది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జూన్ 15న, జిల్లా స్థాయిలో జూన్ 17, రాష్ట్ర స్థాయిలో జూన్ 20న అవార్డులు సర్కార్ అందజేయనుంది.

## కేరళకు రుతుపవనాల ఆగమనం

**హైదరాబాద్ :** ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం నాటికి వాయువ్య దిశగా పయనించి తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జూన్ 6 నుంచి 10వ తేదీ వరకు పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. తుపాను తీవ్రత, అరేబియా సముద్రంలో కేరళకు రుతుపవనాల ఆగమనాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది మరో 6 గంటల్లో ఉత్తర దిశగా పయనించి మధ్య తూర్పు అరేబియా సముద్రంలో తుపానుగా మారే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. జూన్ 6, 7 తేదీల్లో కేరళ తీరంలో బలమైన గాలులు, సముద్రాలు అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉంది. వచ్చే 5 రోజుల పాటు కేరళలో ఉరుములు, మెరుపులు, గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జూన్ 6 నుంచి 10 వరకు కొన్నిచోట్ల భారీ వర్షాలు ఇలాంటి వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. 2021లో అరేబియా సముద్రంలో ఇలాంటి తుపాను ఏర్పడింది. అప్పట్లో దీనిని సైక్లోన్ యస్ అని పిలిచేవారు. ప్రస్తుతం జూన్ 8 లేదా 9వ తేదీల్లో రుతుపవనాలు కేరళను తాకుతాయని అంచనా. రానున్న 5 రోజులపాటు కేరళలోని వివిధ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. 06-06-2023: పతనంతిట్ట, ఇడుక్కి 07-06-2023: పతనంతిట్ట, అలప్పుజ 08-06-2023: అలప్పుజ, ఎర్నాకులం 09-06-2023: తిరువనంతపురం, కొల్లాం 10-06-2023 సెంట్రల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ తిరువనంతపురం, కొల్లాం మరియు ఇడుక్కిలో అలర్ట్ ప్రకటించారు. అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు అంటే 24 గంటల్లో 64.5 మి.మీ నుండి 115.5 మి.మీ. వరకు ఉంటుంది.కేరళ-కర్నాటక-లక్షద్వీప్ తీరాల్లో చేపల వేటకు వెళ్లరాదని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. 06-06-2023: కేరళ - కర్ణాటక - లక్షద్వీప్ తీరాల వెంబడి గంటకు 35 నుండి 45 కి.మీ వేగంతో మరియు అప్పుడప్పుడు గంటకు 55 కి.మీ వేగంతో బలమైన గాలులు మరియు చెడు వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

### యువత స్కిల్ సంపాదించాలి

## ఉద్యోగం దానికదే వస్తుంది

ఐటీఐ కాలేజీలో సెయింట్ ఫౌండేషన్, శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఆ సర్టిఫికెట్లను మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి కేటీఆర్ అందజేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ మోహన్‌రెడ్డి ఇక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వెయ్యి గురుకులాలు ఏర్పాటు చేసిందని, 6 లక్షల మంది విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించి, పెద్ద వ్యవస్థల్లో సీట్లు సంపాదించారని గుర్తు చేశారు. అది తమకు ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు. హైదరాబాద్ గురించి మాట్లాడుతూ.. హైదరాబాద్ మారింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. 24 గంటల కరెంటు ఉండడం నిజం కాదా? ఈ తొమ్మిదేళ్లలో ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చాం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ రావడం.. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30 శాతంగా ఉన్న ప్రసూతి చేరికలు ఇప్పుడు 60 శాతానికి చేరిందని అన్నారు.పరిశ్రమల కల్పనకు ఆ రోజుల్లో రెడ్ టేప్ ఉంటే నేడు రెడ్ కార్పొరేట్ పరుస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అందిపుచ్చుకుంటే భవిష్యత్ మనదేనని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని, ఉపాధి అవకాశాలు అంతేలా ఉంటాయని అన్నారు. అందరూ స్కిల్ సంపాదించుకుంటే ఉద్యోగాలు వాటికవే వస్తాయని అన్నారు. అంతకుముందు భూత్పూర్‌లో మున్సిపల్ పార్కు, ఓపెన్ జిమ్‌లను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక చెక్‌డ్యాంలు నిర్మించిన నియోజకవర్గం దేవరకద్ర అని చెప్పారు. ఇక్కడ రెండు ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ కృషితోనే తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## 50 కొత్త మెడికల్ కాలేజీలకు కేంద్రం ఆమోదం

రాష్ట్రాలకు 17 కాలేజీలు రానున్నాయి. ఇందులో తెలంగాణకు 12, ఆంధ్రప్రదేశ్ కు 5 కాలేజీలకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. 2023-24 విద్యా సంవత్సరం నుండి ఒక్కో కాలేజీలో 150 సీట్లతో ప్రారంభమవుతాయని కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమండ్రి, విజయనగరం జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఏర్పాటు కానున్నాయి. తెలంగాణలోని మేడ్చల్, వరంగల్, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, అసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్, జనగాం, హైదరాబాద్‌లలో కొత్త కళాశాలల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మేడ్చల్-మల్కాజిగిరిలో అరుంధతి ట్రస్ట్, మేడ్చల్‌లో సీఎంఆర్ ట్రస్ట్, వరంగల్‌లో కొలంబో ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు కానున్నాయి. మిగిలిన అన్ని కాలేజీలను ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం లభించింది.

## ఏ-8 నిందితుడిగా అవినాష్ రెడ్డి

కౌంటర్‌లో వైఎస్ అవినాష్ రెడ్డిని సహ నిందితుడిగా పేర్కొన్నారు తప్ప.. ఎక్కడానిందితుడిగా చెప్పలేదు. కానీ, ఈ నెల 5వ తేదీన దాఖలు చేసిన కౌంటర్‌లో మాత్రం ఏ-8గా సీబీఐ ప్రస్తావించింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు కుట్ర, సాక్ష్యాలను చెరిపివేయడంలో వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని.. దీనికి సంబంధిత ఆధారాలు తమ వద్ద ఉన్నాయని సీబీఐ పేర్కొంది. ఈ కేసును పక్కదారి పట్టించే విధంగా, సాక్షులను ప్రభావితం చేసేందుకు వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి అడుగడుగునా ప్రయత్నిస్తున్నారని సీబీఐ పేర్కొంది. కాగా, ఎన్.శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే వైఎస్ అవినాష్‌రెడ్డి హత్యాస్థలికి చేరారని సీబీఐ పేర్కొంది. ఉదయం 5.20కి ముందే అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డితో గంగిరెడ్డి మాట్లాడినట్లు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చాడు. అయితే కేసు పెట్టొద్దని, పోస్టుమార్టం వద్దని సీఐ శంకరయ్యకు అవినాష్, శివశంకర్‌రెడ్డి చెప్పారని సీబీఐ తెలిపింది. సీబీఐకి, కోర్టుకు ఏమీ చెప్పొద్దని తనను ప్రలోభపెట్టే ప్రయత్నం చేశారని దస్తగిరి కూడా చెప్పారు.

ఇక, వైఎస్ వివేకానందరెడ్డి హత్య విషయం సీఎం జగన్మోహన్ రెడ్డికి ఉదయం 6.15 గంటలకు ముందే తెలుసని సీబీఐ పునరుద్ఘాటించింది. వివేకా పీఏ బయటికి చెప్పకముందే జగన్‌కు తెలుసని దర్యాప్తులో గుర్తించామని పేర్కొంది. ఈ దశలో భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే దర్యాప్తును, కీలక సాక్షులను ప్రభావితం చేస్తారని తెలిపింది. కడప, పులివెందుల ప్రాంతాల్లో వైఎస్ భాస్కర్ రెడ్డి చాలా ప్రభావితం చేయగల వ్యక్తి అని చెప్పింది. ఆయన్ను అరెస్టు చేసినప్పుడు కడపలో జరిగిన ధర్నాలు, ప్రదర్శనలే భాస్కర్ రెడ్డి బలానికి నిదర్శనని సీబీఐ తెలిపింది. వైఎస్ భాస్కర్‌రెడ్డి బయట ఉంటే చాలు పులివెందులలో సాక్షులు ప్రభావితమైనట్లే అని పేర్కొంది. వైఎస్ భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇచ్చి ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే అని.. సాక్షులను, ఆధారాలను ప్రభావితం చేస్తే కేసుకు పూడ్చలేని నష్టమని తెలిపింది. దర్యాప్తునకు సహకరించానని భాస్కర్‌రెడ్డి చెప్పడం పూర్తిగా అబద్ధమని.. కడప ఎస్పీ సమాచారం మేరకు భాస్కర్‌రెడ్డిపై గతంలో 3 కేసులున్నాయని సీబీఐ పేర్కొంది.

## వేటాడకపోతే పులులు కూడా పిల్లులవుతాయ్

గురువారం పులివెందుల టీడీపీ కార్యకర్తలు, నాయకులతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ పులివెందులలో గెలవకపోయినా ఈ నియోజకవర్గాన్ని ఎప్పుడూ చిన్నచూపు చూడలేదన్నారు. అన్ని నియోజకవర్గాల మాదిరిగానే పులివెందులను అభివృద్ధి చేశామని తెలిపారు. పులివెందులకు నీళ్లు ఇచ్చింది టీడీపీ అని లోకేష్ అని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని చెప్పారు. 90 వేలకు పైగా మెజారిటీతో గెలిపించినందుకు పులివెందులకు జగన్మోహన్ రెడ్డి చేసింది ఏంటని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి, వర్ధంతికి రావడం తప్ప ఈ నియోజకవర్గానికి జగన్ ఏం చేశారని నిలదీశారు. పులివెందులలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ జరగడం లేదన్నారు. నాడు- నేడు పేరుతో హడావుడి తప్ప పులివెందుల స్కూళ్లలో కనీసం మౌలిక వసతుల్లేవన్నారు. రూ. 100 కోట్లతో రోడ్ల నిర్మాణం కోసం జగన్ శంకుస్థాపన చేశారని.. కానీ, ఒక్క రోడ్డు కూడా పూర్తి చేయలేదన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధ్వర్యంలో వేయాల్సిన రోడ్లు పూర్తి చేయలేదన్నారు. కనీసం అదనంగా ఒక్క ఎకరాకు జగన్ సాగునీరు అందించలేదని లోకేష్ విమర్శించారు.టీడీపీలో సీనియర్, జూనియర్లను సమానంగా గౌరవిస్తామని లోకేష్ అన్నారు. అయితే, పని చేసే వారికే పదవులిస్తామని బూత్‌లో మెజారిటీ తెస్తేనే పదవులు ఇస్తామన్నారు. నాయకులు అందరూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కేసులకు భయపడి ఇంట్లోనే ఉంటే ప్రజలు హర్షించరన్నారు. పోరాడిన వారికే ప్రజల మద్దతు ఉంటుందన్నారు. పార్టీలో ఏనాడు గ్రూప్ రాజకీయాలని ప్రోత్సహించబోమని స్పష్టం చేశారు. 'భవిష్యత్తుకి గ్యారెంటీ' కార్యక్రమం పులివెందులలో పక్కాగా నిర్వహించాలన్నారు. ఇక, నియోజకవర్గంలో పని చేయకుండా ఎవరూ పదవులు అడగొద్దని తేల్చిచెప్పారు. వైఎస్సార్ జిల్లాలో టీడీపీకి పెద్ద ఎత్తున ఆదరణ ఉందని.. దీన్ని నాయకత్వం అందిపుచ్చుకోవాలని లోకేష్ అన్నారు. నాయకులంతా క్షేత్ర స్థాయిలో పోరాడాల్సిందే అని స్పష్టం చేశారు. పులివెందులకు చెందిన టీడీపీ నేతలకు ఎమ్మెల్సీ పదవులిచ్చి గౌరవించామన్నారు. ఓడిపోయినా ఇంఛార్జ్‌గా ఉండి పెత్తనం చేయాలనుకుంటే ఇక కుదరదని.. ఇన్‌ఛార్జ్ వ్యవస్థను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. టీడీపీ నాయకుల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టిన అధికారులపై జ్యుడిషియల్ ఎంక్వైరీ వేసి సర్వీస్ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులతో ఢీ అంటే ఢీ అనే వాళ్లనే తాను గుర్తిస్తానని లోకేష్ తేల్చి చెప్పారు.

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు షాక్

15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జాతీయ మహిళా కమిషన్ తెలంగాణ డీజీపీకి లేఖ రాసింది. ఈ ఏడాది మే 30వ తేదీన ఆరిజన్ డెయిరీ నిర్వాహకురాలు శేజల్ జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసింది. అంతే కాదు తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆమె ఢిల్లీలో ఆత్మహత్యాయత్నం కూడ చేసింది.

ఆత్మహత్యాయత్నం చేసిన తర్వాత ఆమెను ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత ఆమె ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై మహిళ ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తోసిపుచ్చారు. ఎమ్మెల్యేపై లైంగిక వేధింపుల ఆరోపణలపై పోలీసులకు పిర్యాదు చేసినా కూడ పట్టించుకోలేదని బాధితురాలు గతంలో మీడియా వేదికగా ఆరోపణలు చేసింది. తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కూడ ఆందోళనకు దిగింది. డెయిరీకి సంబంధించిన విషయమై మాట్లాడేందుకు పిలిచిన సమయంలో లైంగిక వేధింపులకు పాల్పడినట్టుగా ఆమె ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణల వెనుక రాజకీయ కుట్ర ఉందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై యువతి చేసిన ఆరోపణలపై జాతీయ మహిళా కమిషన్ ప్రస్తుతం స్పందించింది. ఈ విషయమై పోలీసుల విచారణలో ఏం తేలనుందోననేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## శాంతి భద్రతల నిర్వహణలో తెలంగాణ నెంబర్ వన్

ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యదవ్, మల్లారెడ్డి, సీఎస్ శాంతి కుమారితో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు జరుపుకోవడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి వంటిదని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సమష్టి పోరాటం, ఎన్నో వందల మంది అమరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపిన శాంతి కుమారి.. రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. శాంతి భద్రతలు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని, తద్వారా రాష్టానికి పెట్టుబడులు వచ్చి ఎన్నో రంగాల్లో ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. శాంతి భద్రతల నిర్వహణలో తెలంగాణా పోలీస్ శాఖ అద్భుతంగా పని చేస్తోందని మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. నగరంలోని మూడు కమిషనరేట్లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. మహిళా భద్రత కోసం షీ టీంలు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్ల మీద, మెట్రో రైళ్లు, బస్టాండు వంటి ప్రయాణ ప్రదేశాల్లో ఆకతాయిల నుంచి ఎదురయ్యే వేధింపులు తగ్గాయన్నారు. సీసీటీవీల ద్వారా నేర నియంత్రలో దేశం మొత్తంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో నూతనంగా ఎన్నో కొత్త పోలీస్ స్టేషన్లు, ఏసీపీ, డీసీపీ జోన్లు, కమిషనరేట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం మరిన్ని పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని.. పోలీసు శాఖకు అవసరమైన అన్ని రకాల తోడ్పాట్లు అందిస్తామని పేర్కొన్నారు."గతంలో రాష్ట్రంలో బలంగా ఉన్న నక్సలిజం వల్ల ఎన్నో ఏళ్ళ ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా జరిగేవి కావు. మరెన్నో మంచి సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రజలకు అందేవి కావు. దీని వల్ల రాష్ట్ర అభివృద్ధి కూడా కుంటుపడింది. కానీ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత పోలీసు శాఖలో చేసిన మార్పులు, చేపట్టిన కార్యక్రమాల వల్ల శాంతి భద్రతలు మెరుగుపడి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి." అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటు వల్ల ఎన్నో కొత్త కొత్త సాంకేతిక వనరులు, అధునాతన పెట్రోలింగ్ వాహనాలు పోలీసు శాఖను ఇచ్చామని.. తలసాని తెలిపారు. న్యూయార్క్ వంటి నగరంలో కనిపించే పోలీస్ పెట్రోలింగ్ స్థాయికి నగర పోలీసు వ్యవస్థ చేరుకుందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు కొన్ని దశాబ్దాలుగా సాధించలేని అభివృద్ధిని తెలంగాణ కేవలం దశాబ్ద కాలంలోనే సాధించగలిగామని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ విధానాల వల్ల మౌలిక వసతుల కల్పనతో పాటు, ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ప్రజలకు అందాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని శాంతి భద్రతల పరంగా ఉన్నత స్థానంలో ఉంచడానికి రాష్ట్ర పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారన్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొత్తగా 70 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని.. గతంలో ఉన్న హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లతో కలిపి ప్రస్తుతం తొమ్మిది కమిషనరేట్లు తెలంగాణలో పనిచేస్తున్నాయని మల్లారెడ్డి తెలిపారు.

## మేధోమథనం ముగిసింది.. ముహూర్తం ఫిక్సయ్యింది

నడుస్తోంది. ఖమ్మంలో తన అనుచరులందరితో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ తన బలగం విడిపోకుండా కాపాడుకుంటూ వస్తున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనాలతో తన బలగాన్ని కాపాడుకోవటంతో పాటు తనను ఆహ్వానించే పార్టీలకు తన బలమేంటో కూడా ఇన్‌డైరెక్ట్‌గా చూపిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే అధికార పార్టీపై కత్తులు నూరే రెండు ప్రధాన పార్టీలైన కమలం, కాంగ్రెస్ నేతలు పొంగులేటిని లాక్కునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ చేరికల కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ పొంగులేటీ, జూపల్లితో సమష్టిగా పలుమార్లు భేటీ అయ్యారు. బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అధికార పార్టీ అరచకాలను అడ్డుకునేందుకు కలిసి కట్టుగా పోరాడదామని రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ధీటైనా పార్టీ బీజేపీనేనంటూ చెప్పుకొచ్చారు. బీజేపీలోకి వెళ్తే మంచి భవిష్యత్తు ఉంటుందని కూడా కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారు. కానీ ఈటల వేసిన ఎత్తులేమీ అక్కడ పని చేయనట్టున్నాయి. బీజేపీలోకి వెళ్లేందుకు పొంగులేటి సిద్ధంగా లేరని స్వయంగా ఈటలనే వెల్లడించారు. దీంతో బీజేపీలోకి వెళ్లట్లేదన్న క్లారిటీ అయితే వచ్చింది.ఇక మిగిలింది రెండే రెండు రూట్లు ఒకటి కాంగ్రెస్ పార్టీలో చేరటం లేదా కొత్త పార్టీ పెట్టటం. దీంట్లో ఏ నిర్ణయం తీసుకోవాలని పొంగులేటి మేధోమథనం చేస్తున్నారు. కాగా ఈ మధ్య వస్తున్న లీకుల ప్రకారం పొంగులేటి తన భవిష్యత్ ప్రయాణంపై ఓ నిర్ణానికి వచ్చినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ గూటికి వెళ్లేందుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిద్ధమయ్యారని అందుకు పిచ్ సిద్ధం చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఉన్న అనుచరుల సూచన మేరకు కాంగ్రెస్ లో చేరాలని పొంగులేటి నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే.. ఈ నెల 12, 13, 14, 15 వ తేదీల్లో ఏదో ఒక రోజు అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. తన నిర్ణయాన్ని హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి వెల్లడించే అవకాశం ఉంది. ఈ నెల చివరిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రియాంక లేదా రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు వార్తలు అందుతున్నాయి. పొంగులేటితో పాటు జూపల్లి కృష్ణారావు, మరి కొందరు బీఆర్ఎస్ అసంతృప్తి నేతలు అదే బహిరంగ సభలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సమాచారం. ఇక ఖమ్మం లేదా కొత్తగూడెం ఏదో ఒక నియోజక వర్గం నుంచి పొంగులేటి బరిలో నిలవనున్నట్టు తెలుస్తోంది. తన అనుచరులకు టికెట్ల విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టత ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో జూన్‌లో తెలంగాణలో పొలిటికల్‌గా కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉండనుంది.

## మినీ జమిలీ ఎన్నికలకు కేంద్రం ప్లాన్ ?

**హైదరాబాద్ :** జమిలీ ఎన్నికలు అనేది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఓ టార్గెట్ . వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అనే పద్ధతికి ఎప్పటి నుంచో మద్దతు తెలుపుతుంది. జమిలీ కోసం లా కమిషన్ సిఫారసులు కూడా చేసింది. జమిలీ ఎన్నికలు అంటూ వస్తే నిర్వహించాడనికి తాము సిద్ధమేనని ఇందు కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉందని ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. ఇప్పుడు కేంద్రం జమిలీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో కాకపోయినా సగం రాష్ట్రాలకు పార్లమెంట్ తో పాటే ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచన చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది మార్చిలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్‌లోపు తెలంగాణ, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరం ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆ తర్వాత ఆరు నెలల్లోనే లోక్ సభ ఎన్నికలతో పాటు మరో 4 రాష్ట్రాల ఎన్నికలు జరగాలి. అంటే ఆరు నెలల్లోనే పార్లమెంట్ తో పాటు తొమ్మిది రాష్ట్రాల ఎన్నికలు జరుగుతాయి. అందులో ఐదు రాష్ట్రాలకు ముందుగా జరుగుతాయి. అయితే ఇప్పుడు ఇలా ఎందుకు అన్నింటినీ ఒకే సారి పెడితే ఎలా ఉంటుందన్న ఆలోచనలో కేంద్రం ఉందని అంటున్నారు. మహారాష్ట్రలో రాజకీయ పరిస్థితులు తేడాగా ఉన్నాయి. ఆ రాష్ట్రం ఎన్నికలు కూడా ఒకే సారి పెట్టేస్తే పనైపోతుందన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. లోక్‌సభతో పాటు మొత్తం 10 రాష్ట్రాల ఎన్నికలను మినీ జమిలీ తరహాలో జరపాలన్న ఆలోచనలో ఉందని చెబుతున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే మహారాష్ట్ర అసెంబ్లీని రద్దు చేసే యోచనలో బీజేపీ ఉందని ముంబై వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఇలా కేంద్రం అనుకుంటే అలా ఎన్నికలు పెట్టడం సాధ్యం కాదు. రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. ఇందుకు అనుగుణంగా వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో కేంద్రం.. బిల్లు ప్రవేశపెట్టబోతోందని ఢిల్లీలో విస్తృత ప్రచారం జరుగుతోంది.

ఈ బిల్లు పాస్ అయితే 'మిని జమిలి ఎన్నికలు' జరిగే అవకాశం ఉంది. వృధా ఖర్చును అరికట్టే ఉద్దేశంతో జమిలి ఎన్నికలు జరపబోతున్నామని ఆర్టికల్ 172 ప్రకారం అసెంబ్లీ గడువును పెంచే అధికారం తమకు ఉందని కేంద్రం వాదించే అవకాశం ఉంది. తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేసింది. అధికారుల బదిలీలు, పోస్టింగులకు సంబంధించి కీలక ఆదేశాలు కూడా జారీ చేసింది. ఇప్పుడు ఈ ఐదు రాష్ట్రాల అసెంబ్లీల గడువు పొడిగించాల్సి ఉంది. రాజ్యాంగం ప్రకారం అయితే అసెంబ్లీల గడువు ముగియడానికి ఆరు నెలల ముందే ఈసీ ఎన్నికలు నిర్వహించవచ్చు. కానీ లేటుగా నిర్వహించడానికి అవకాశం లేదు. ఐదేళ్ల గడువు పూర్తయితే ఆ ప్రభుత్వానికి కాలం తీరిపోయినట్లే. అయితే రాష్ట్రపతి పాలన విధించాల్సి ఉంటుంది. అసెంబ్లీ గడువు పొడిగింపు సాధ్యమా కాదా అన్నది రాజ్యాంగ నిపుణులు తేల్చాల్సి ఉంది. మినీ జమిలీపై స్పష్టత లేనప్పటికీ.. విస్తృతంగా ప్రచారం జరుగుతున్న కేంద్రం వైపు నుంచి ఎలాంటి క్లారిటీ రాకపోవడంతో ఎక్కువ మంది నిజమేనని నమ్ముతున్నారు.

## ట్రాక్టర్ ను ఢీకొన్న బైక్.. ముగ్గురు మృతి

**కాకినాడ** కాకినాడ జిల్లాలో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించారు. తొండంగి మండలం కొత్త ముసలయ్యపేట వద్ద ట్రాక్టర్ను బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ పై నున్న ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురం వాసులుగా గుర్తించారు.

# తెలుగుదేశం పార్టీలో సభ్యుడిని మాత్రమే..

- బీజేపీ, టీడీపీ పొత్తు పై స్పందించే స్థాయి నాది కాదు
- ప్రస్తుతం నాకు పార్టీ మారే ఆలోచన లేదు
- ఎంపీ కేశినేని నాని నేడు కీలక వ్యాఖ్యలు



**విజయవాడ :** ఎంపీ కేశినేని నాని నేడు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను తెలుగుదేశం పార్టీలో సభ్యుడిని మాత్రమేనన్నారు. తనకు ఎటువంటి పదవులూ లేవన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, టీడీపీ అధినేత చంద్రబాబు కలయికపై తాను ఏమీ చెప్పలేనన్నారు. అభివృద్ధి విషయంలో తాను పార్టీలు చూడబోనన్నారు. అందరినీ కలుపుకుని ప్రజల కోసం పనిచేస్తానన్నారు. ఎవరో ఏదో తన మీద ప్రచారం చేశారని తాను స్పందించబోనన్నారు. తాను ఏదీ చేసినా మెచ్చుకునే వాళ్లు, తిట్టుకునే వాళ్లు ఉంటారన్నారు. తాను రాజకీయాల్లో ఏం చేస్తాననే దాని పై తనకు స్పష్టత ఉందని కేశినేని నాని తెలిపారు.

**నన్ను తిట్టినోళ్ల ఫొటోలు కూడా..** "మోదీ, చంద్రబాబు, జగన్‌లను మంచిగా, చెడుగా చూసేవాళు ఉంటారు. సోషల్ మీడియాలో వాళ్లు ఏదో ప్రచారం చేస్తే నాకు సంబంధం లేదు. ప్రజాప్రతినిధిగా గెలిచాక ప్రాంతం, ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తా. నా గురించి ఎవరేమి అనుకున్నా నేను పట్టించుకోను. ప్రజలు కోరుకుంటే పార్టీ సీటు ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా గెలుస్తా అన్నాను. అంతిమంగా గెలుపోటములు ప్రజలు నిర్ణయిస్తారు. నా పార్టీ కార్యాలయంపై బ్యానర్లు చూడండి. నన్ను తిట్టినోళ్ల ఫొటోలు కూడా నా ఫ్లెక్సీలో ఉన్నాయి. అసలు పార్టీలో ఇన్‌చార్జిలు ఎవరు...? వాళ్లంతా గొట్టంగాళ్లు. విజయవాడ ప్రజలంతా నాతో కంఫర్ట్ బుల్‌గా ఉన్నారు" అని కేశినేని నాని అన్నారు.

**మహానాడుకు నాకు ఆహ్వానం లేదు..** "టీడీపీ మాహానాడుకు నాకు ఆహ్వానం లేదు. నేను ఒక ఎంపీని... అక్కడ రామ్మోహన్ నాయుడికి తప్ప ఇతర ఎంపీలకు పని లేదు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ ఆఫీసు పెట్టారు. ఎంపీగా నాకు అసలు ఆహ్వానం లేదు.. మా పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెళ్లారు. పార్టీ కార్యాలయం పెట్టిన వ్యక్తి.. పొలిట్ బ్యూరో సభ్యుడైన నన్ను పిలవ లేదు. ఇన్‌చార్జిల పేరుతో హడావుడి చేసే వాళ్లు గొట్టంగాళ్లు. ఢిల్లీకి చంద్రబాబు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. బాధ్యతగా వెళ్లి మా అధినేతను కలిశాను. బీజేపీ, టీడీపీ పొత్తు పై స్పందించే స్థాయి నాది కాదు. నాకు ప్రజల్లో మంచి పేరు ఉంది కాబట్టే అన్ని పార్టీల్లో నా పేరుపై చర్చ సాగుతోంది. ప్రస్తుతం నాకు పార్టీ మారే ఆలోచన లేదు.. చిర్రెత్తితే అప్పుడు ఆలోచిస్తా" అని కేశినాని నాని తెలిపారు.

# బీజేపీ యేతర కూటమి దిశగా అడుగులు

**పాట్నా :** సార్వత్రిక ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. వరుసగా మూడోసారి అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్నారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వస్తాయని.. బీజేపీ గద్దె దిగడం ఖాయమని అమెరికా పర్యటనలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తంచేశారు. బీజేపీని ఇంటికి సాగనంపే సత్తా ప్రతిపక్ష కూటమికి ఉందన్న ఆయన.. దీనికి సంబంధించి అన్ని ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమి ఏర్పాటుకు సంబంధించి కాంగ్రెస్ నేతలతో పాటు ఇతర విపక్ష నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా బీజేపీయేతర పార్టీలను ఏకంచేసేందుకు బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. గత నెల ముంబయిలో పర్యటించిన నితీష్.. ఎన్సీపీ అధినేత శరద్ పవార్, శివసేన(ఉద్ధవ్ వర్గం) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేలను కలిశారు. అలాగే కొల్‌కతాలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, లక్నోలో అఖిలేష్ యాదవ్‌లను నితీష్ కుమార్ కలిశారు. జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమిపై వారితో చర్చించి.. పాట్నాలో నిర్వహించే ప్రతిపక్ష పార్టీల సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు. అటు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతోనూ సమావేశమై ప్రతిపక్ష కూటమి ఏర్పాటుపై చర్చించారు. నితీష్ కుమార్ వెంట ఆర్జేడీ నేత, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి ప్రసాద్ యాదవ్ కూడా ప్రతిపక్ష నేతలను కలిశారు. ఈ నేపథ్యంలో ఐక్య విపక్ష కూటమి ఏర్పాటు దిశగా మరో ముందడుగు పడనుంది. పాట్నాలో నితీష్ నిర్వహించనున్న ప్రతిపక్ష పార్టీల ఐక్యతా సమావేశానికి ముహూర్తం ఖరారయ్యింది. జూన్ 23న నీతీష్ కుమార్ నిర్వహించనున్న ఈ సమావేశానికి.. వీలయినంత ఎక్కువ పార్టీలను ప్రతిపక్ష కూటమి కిందకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు హాజరవుతారని తెలుస్తోంది.ముందుగా జూన్ 12న ఈ సమావేశాన్ని పాట్నాలో నిర్వహించాలని జేడీయు, ఆర్జేడీ నేతలు భావించారు. అయితే తమను సంప్రదించకుండానే తేదీని ఖరారు చేయడంపై కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తంచేయడంతో ఈ సమావేశాన్ని వాయిదావేశారు. ఈ సమావేశాన్ని జూన్ 23న నిర్వహించాలని నిర్ణయించినట్లు పాట్నాలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో తేజస్వీ యాదవ్ వెల్లడించారు. ఈ సమావేశంలో యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, వామపక్ష సీనియర్ నేతలు డీ రాజా, సీతారాం ఏచూరి, దీపాంకర్ భట్టాచార్య తదితరులు కూడా పాల్గొంటారని తేజస్వి యాదవ్ తెలిపారు.బీహార్‌లో బీజేపీని గద్దె దించేందుకు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి మహాకూటమి ఏర్పాటు చేయడంలో తన తండ్రి, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, సీఎం నితీశ్ కుమార్ విజయం సాధించారని తేజస్వీ యాదవ్ కొనియాడారు. ఇదే తరహాలో జాతీయ స్థాయిలోనూ బీజేపీయేతర పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఇప్పుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యానికి బీజేపీ పాతరవేస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే విపక్షాలను ఏకం చేస్తున్నట్లు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చే అంశంపై విపక్ష నేతలు దృష్టిసారించనున్నారు.

బీజేపీ వ్యతిరేక ఓటు విపక్షాల మధ్య చీలిపోతే బీజేపీ గెలిచే అవకాశం ఉంటుంది.. అందుకే కనీసం 450 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీని ఢీకొనే ప్రతిపక్ష అభ్యర్థి ఒక్కరు మాత్రమే బరిలో నిలిచేలా చూడాలని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ విజయావకాశాలను అడ్డుకోవచ్చని భావిస్తున్నారు. పాట్నాలో ఈ అంశంపై ప్రతిపక్ష నేతలు ప్రధానంగా చర్చించే అవకాశముంది. ఈ ప్రతిపాదన మేరకు కాంగ్రెస్ ? బీజేపీ మధ్య ప్రధాన పోటీ ఉండే రాష్ట్రాల్లో ఇతర విపక్ష అభ్యర్థులు ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటారు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో బీజేపీకి కాంగ్రెస్ పోటీ చేయకూడదు. దీంతో అక్కడ బీజేపీ-ప్రాంతీయ పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకొంటుంది. అయితే కేరళ తదితర కొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలే ప్రధాన రాజకీయ ప్రత్యర్థులుగా ఉంటే అక్కడ ఈ అవగాహన సాధ్యంకాకపోవచ్చని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.

# ట్రుబుల్ ఐటీగా బాసర

**ఆదిలాబాద్ :** బాసర ట్రిపుల్ ఐటీ మళ్లీ ట్రబుల్ ఐటీగా మారుతోంది. విద్యార్థుల ఆందోళనలతో గతేడాదంతా విశ్వవిద్యాలయంలో గొడవలు జరగ్గా, తాజా ఉన్నతాధికారుల మధ్య విభేదాలు వెలుగుచూశాయి. తెలంగాణ వర్సిటీ తరహాలో ట్రిపుల్ ఐటీలోనూ అధిపత్య వివాదం మొదలైంది. వర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్ మధ్య విభేదాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో గతేడాది ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ సతీష్ కుమార్‌ను ప్రభుత్వం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా నియమించింది. విద్యార్థుల వ్యవహారాలకు సంబంధించిన బాధ్యతలు ఆయనకు అప్పగించింది.

ఈ క్రమంలో నెల క్రితం డైరెక్టర్ సతీష్ కుమార్ చెక్ పవర్ రద్దయింది. దీంతో ఇద్దరు ఉన్నతాధికారుల మధ్య వివాదం మొదలైంది.మరో విద్యార్థుల సెలవులకు సంబంధించి కూడా వర్సిటీలో వివాదం చోటుచేసుకుంది. గత నెల నిర్వహించిన జేఈఈ పరీక్షల రాసేందుకు కొంత మంది విద్యార్థులు అనుమతి తీసుకుని వెళ్లారు. అయితే హఠాత్తుగా వారిని హాస్టల్ నుంచి చీఫ్ వార్డెన్ ఖాళీ చేయించారు. చీఫ్ వార్డెన్ వ్యవహారంపై తీరుపై డైరెక్టర్ సతీష్ కుమార్ సీరియస్ అయినట్లు తెలుస్తోంది.ఉన్నతాధికారుల మధ్య విభేదాలు, సెలవులు, విద్యార్థుల విషయంలో వివాదాల కారణంగా ట్రిపుల్ ఐటీ మరోసారి ట్రుబుల్ ఐటీగా మారుతుందేమోనని అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# ఎమ్మెల్యేపై లైంగిక వేధింపుల ఆరోపణలు..

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వర్సెస్ ఆరిజన్ డైయిరీ యాజమాన్యం వివాదం రోజురోజుకి పెద్దదవుతోంది. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని శేజల్ ఆరోపిస్తూ వస్తుంది. ఇక దీనికి సంబంధించి కొన్ని నెలల క్రితం సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేగింది.అయితే ఎమ్మెల్యే దీన్ని కొట్టి పారేశారు. ఆర్థిక లావాదేవీల విషయంలో ఆరిజన్ డైయిరీ యాజమాన్యమే స్థానిక రైతులను మోసం చేసిందని కేసులు పెట్టారు..ఎమ్మెల్యే పై శేజల్ కూడా లైంగిక వేధింపుల కేసు పెట్టింది. ఆ తరువాత నుంచి వారి మధ్య వార్ నడుస్తూనే ఉంది..ఎమ్మెల్యే అనుచరులు కూడా వేధిస్తున్నారని శేజల్ ఆరోపిస్తోంది.అయితే.. ఈ కేసులో శేజల్ లేటెస్టుగా మరో వీడియో విడుదల చేసింది..ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనను వేధింపులకు గురిచేశాడని ఆరోపించింది. బిజినెస్ మీటింగ్ పేరుతో పిలిచి మందు పార్టీ ఏర్పాటు చేశారని ఆరోపించింది. బిజినెస్ మీటింగ్‌లో మందు పార్టీ ఎందుకు పెట్టారని ప్రశ్నించింది. బిజినెస్ మీటింగ్ అన్నప్పుడు దాని గురించే మాట్లాడాలి కదా అంటూ నిలదీసింది. తాను అనవసరంగా ఈ ఆరోపణలు చేయడం లేదని హెచ్చరించింది. తన దగ్గర ఉన్న ఆధారాలను పోలీసులు డిలీట్ చేశారని..అయినా తన దగ్గర ఇంకా ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చింది శేజల్..ఇక ఇప్పుడు ఈ వ్యవహారం జాతీయ మహిళా కమిషన్ కూడా స్పందించి ఈరోజు కమిషన్ ఎదుట హాజరకావాలంటూ శేజల్‌కు మెసేజ్ పంపింది. దీంతో ఆమె కొద్దిసేపటి క్రితమే జాతీయ మహిళా కమిషన్ ముందు హాజరైంది..ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తున్న శేజల్..ఆ వేధింపులపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేసింది..మరీ శేజల్ ఫిర్యాదు తర్వాత జాతీయ మహిళా కమిషన్ రియాక్షన్, యాక్షన్ ఏంటన్నది ఇప్పుడు ఆసక్తి రేపుతోంది.

# ఇంటర్ విద్యార్థినిపై క్షుద్రపూజలు

**హైదరాబాద్ :** ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. బాలిక ఆత్మహత్య వెనుక అసలు కారణం తెలియనప్పటికీ.. తల్లిదండ్రులు మాత్రం గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో తమ కూతురిపై క్షుద్రపూజలు చేయడం వల్లనే మరణించిందని చెబుతున్నారు. ఈ విషాద ఘటన భరత్‌నగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే..హైదరాబాద్‌లోని కుల్సుంపుర పోలీస్‌స్టేషన్ పరిధిలోని భరత్‌నగర్‌కు చెందిన నవ్య అనే విద్యార్థిని స్థానిక జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ రెండో ఏడాది చదువుతోంది. ఐతే కారణం ఏమైఉంటుందో తెలియదుగానీ బుధవారం (జూన్ 7) రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని బలన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనపై తల్లీదండ్రులకు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. కూతురు నవ్య మృతిపై తల్లిదండ్రుల ఆరోపణలు వేరేలా ఉన్నాయి. తమ ఇంటి ముందు గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేశారని తెలిపారు. రోజూ రాత్రి వేళ నిమ్మకాయలు, దీపాలు పెట్టి వెళ్తున్నారని అన్నారు. ఎవరో చేతబడి లాంటి క్షుద్రపూజలు చేశారని, అందుకే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని నవ్య తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.మరోవైపు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిజంగా క్షుద్ర పూజల వల్లనే నవ్య ఆత్మహత్య చేసుకుందా లేక మరేదైనా కారణం వల్ల మృతి చెందిందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పొమ్మనకుండా పొగబెడుతున్నారా...

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ అధిష్టానంపై కేశినేని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహానాడుకు ఆహ్వానం కూడా అందలేదన్నారు నాని. విజయవాడ ఆఫీస్ ఓపెనింగ్‌కి కూడా పిలవలేదన్నారు. ప్రజలకు ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ ఇన్‌ఛార్జ్‌లు ఎవరు గొట్టంగాళ్లని ఎద్దేవా చేశారు. వేరే పార్టీ నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి. తాను ఏ లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానో తనకు తెలుసు అన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టినా తాను మాత్రం ప్రజల కోసం పని చేస్తున్నానని అన్నారు కేశినేని నాని. ప్రజలకు కోరుకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుస్తారనని ధీమా వ్యక్తం చేశారు. నీళ్ల ట్యాంకర్లను ప్రారంభించిన సందర్భంగా విజయవాడలోని తన ఆఫీస్ వద్ద కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ప్రయార్టీ లేదన్నట్టుగానే మాట్లాడిన నాని... మహానాడుకు తనను ఆహ్వానించలేదన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి కూడా ఆహ్వానం అందలేదన్నారు. ఓ పొలిట్ బ్యూరో సభ్యుడు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వచ్చారని అయినా తనను పిలవలేదన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో తనను పార్టీ వాళ్లే గొట్టంగాడని, చెప్పుతో కొడతానని తిట్టిన విషయాన్ని నాని గుర్తు చేశారు. దీన్ని ప్రజలు అర్థం చేసుకుంటే చాలన్నారు. లేకపోయినా నష్టం లేదని అభిప్రాయపడ్డారు. విజయవాడ ప్రజలు తనతో చాలా కంఫర్ట్‌బుల్‌గా ఉన్నారని చెప్పుకొచ్చారు. మహానాడులో తన కంట్రీబ్యూషన్ ఏమీ లేదన్నారు కేశినేని నాని. రాష్ట్రంలో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు, ఒక రాజ్యసభ సభ్యుడు ఉన్నప్పటికీ రామ్మోహన్ నాయుడికి ఉన్న ప్రయార్టీ ఎవరికీ లేదన్నారు. వేరే వాళ్ల పాత్ర అక్కడ ఏమీ కనిపించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఎందుకని విలేకర్లు ప్రశ్నిస్తే ఈ విషయాన్ని చంద్రబాబునో అచ్చెన్నాయుడినో అడగాలని సూచించారు నాని. సెంట్రల్ నియోజకవర్గంలో ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తి ఆఫీస్ ఓపెన్ చేస్తే తనకు ఆహ్వానం లేదన్నారు. సిట్టింగ్ ఎంపీగా తనకు ఆహ్వానం అందలేదని... అచ్చెన్న మాత్రం ఓపెనింగ్ వచ్చారన్నారు. దీని వల్ల ప్రజలకు ఏం మెసేజ్ ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై కూడా ఎవర్నీ తాను ఏమీ అడగలేదన్నారు. తన వెంట ప్రజలు ఉన్నారని ప్రజల కోసం పని చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. పొమ్మనలేక పొగబెడుతున్నారా అంటే దానికి కూడా అడగాల్సిన వాళ్లను అడగాలన్నారు. ప్రజలు అనుకుంటే ఇండిపెండెంట్‌గా గెలుస్తానన్నారు.బెజవాడ తెలుగు దేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాస్ (నాని) వ్యవహారం తీవ్ర స్థాయిలో చర్చనీయాశంగా మారుతోంది. వరుసగా ఆయన చేస్తున్న కామెంట్స్‌తో ఆయన పార్టీ మారతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాసుకొని తిరగడంతో పార్టీ మార్పుపై పుకార్లు మొదలయ్యాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బెజవాడ పార్లమెంట్ స్థానం నుంచి నాని పోటీ చేస్తారంటూ పొలిటికల్ వాట్సాప్ గ్రూపుల్లో తిరుగుతోంది. మొన్నటికి మొన్న ఢిల్లీ వెళ్లిన చంద్రబాబుతో కనిపించిన నాని వారం రోజుల్లోనే మరోసారి ఫైర్ అయ్యారు. అయితే తనుక చంద్రబాబు పీఏ పిలవడంతోనే ఆ మీటింగ్‌కు వెళ్లానని.. అసలు మీటింగ్ ఎందుకో ఎవరితోనో ఏం మాట్లాడుకున్నారో తనకు పూర్తిగా తెలియదని అన్నట్టు తెలుస్తోంది.

# చెరువుల వద్ద సంబరాలు

**హైదరాబాద్ :** అమృత్ సరోవర్ రూపంలో తెలంగాణ మోడల్ దేశవ్యాప్తంగా ఆవిష్కృతమైందన్నారు మంత్రి కేటీఆర్. చుక్క నీరు లేక శల్యమైన చెరువులకు ప్రాణం పోసిన నాయకుడు కేసీఆర్ అంటూ ఓ కవితను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పదేళ్ల క్రితం ఎక్కడ చూసిన చెరువుల ఎండిపోయి గుండె బరువెక్కేదన్నారు. ఇప్పుడు వాటిని కల్పతరువుగా మార్చేసి కరువును దూరం చేశారన్నారు. ఆయన ఏమన్నారంటే.... పదేళ్ల క్రితం... ఏ చెరువును చూసినా గుండెబరువువాటిపై ఆధారపడిన కులవృత్తులకు లేదు బతుకుదెరువుకానీ..దశాబ్ది ఉత్సవాల వేళ ప్రతి చెరువు... కరువును శాశ్వతంగా తీర్చిన కల్పతరువుచుక్కనీరు లేక చిక్కిశల్యమైన అమ్మలాంటి ఊరి చెరువుకు ఊపిరిపోసిన నాయకుడు...గొలుసుకట్టు చెరువుల గోస తీర్చిన పాలకుడు...ముఖ్యమంత్రి కేసిఆర్ గారు...చెరువులకు పట్టిన దశాబ్దాల శిలుమును వదిలించిన విప్లవం పేరే.. మిషన్ కాకతీయ"వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా" మెచ్చిన పథకమిది"మిచిగాన్ యూనివర్సిటీ"కి నచ్చిన పథకమిదిగ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాణం పోసిన తరుణమిదిపొలిమేరల్లో ఉన్న చెరువును ప్రతి గుండెకు చేరువ చేసిన చరిత్ర ఇది.అమృతోత్సవ వేళ మన మిషన్ కాకతీయ దేశానికే ఆదర్శమైంది.."తెలంగాణ మోడల్" "అమృత్ సరోవర్" రూపంలో దేశవ్యాప్తంగా ఆవిష్కృతమైంది. మండువేసవిలో మత్తడి దుంకుతున్న చెరువుల సాక్షిగా...ఈ మహాయజ్ఞంలో మనసుపెట్టి పనిచేసిన ప్రతిఒక్కరికి... దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చెరువుల పండుగ శుభాకాంక్షలు చెప్పారు కేటీఆర్. మరో మంత్రి హరీష్‌రావు కూడా చెరువుల పండుగ శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. ఒకప్పుడు ఎండిపోయిన చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయన్నారు. మిషన్ కాకతీయతో చెరువులు కళకళలాడుతున్నాయని తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే... "నాడు ఎండిపోయిన చెరువులు.. నేడు నిండు కుండల్లా చెరువులు.. నాటి పాలకుల నిర్లక్ష్యంతో గొలుసుకట్టు వ్యవస్థ చిన్నాభిన్నం.. నేడు సీఎం కేసీఆర్ చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువుల పునర్జీవం. అందుకే మన మిషన్ కాకతీయ దేశానికే ఆదర్శం అయ్యింది. అమృత్ సరోవర్‌గా దేశ వ్యాప్తంగా అమలవుతోంది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది" దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు చెరువుల పండుగ నిర్వహిస్తున్నారు. మిషన్ కాకతీయలో బాగుపడిన చెరువుల వద్ద సంబరాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నేతలు మిషన్ కాకతీయ విజయాలను గుర్తు చేస్తూ ట్వీట్‌లు చేశారు. మరికొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టారు.

# ఆగని ధరణి దుమారం

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్ వివాదం తెలంగాణలో పెను రాజకీయ ప్రకంపనలనే రేపుతోంది. ఇటీవల నిర్మల్ కలెక్టరేట్ ప్రారంభం, నాగర్ కర్నూల్ లో కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పై చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రతిపక్ష పార్టీలలో కాకరేపుతున్నాయి. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపేద్దాం అన్న పార్టీలనే బంగాళాఖాతంలో కలిపేయాలంటూ కాంగ్రెస్, బీజేపీలపై అగ్గిమీద గుగ్గిలంలా రెచ్చిపోయారు సీఎం కేసీఆర్. ధరణి పోర్టల్ గ్రామీణ స్థాయిలో అవినీతి వ్యవస్థకు చెక్ పెట్టిందని కేసీఆర్ అంటున్నారు.గత ప్రభుత్వాల హయాంలో రైతులు తమ భూములపై హక్కు పొందేందుకు, పాస్ బుక్ లో తమ భూములు నమోదు చేయించుకునేందుకు చెప్పులరిగేలా తిరగాల్సి వచ్చేదని, ధరణి పోర్టల్ వచ్చాక ఆ పరిస్థితి మారిపోందంటున్నారు. కేవలం ధరణి పోర్టల్ కారణంగా రైతులకు రైతు భరోసా మొదలు రైతు భీమా వరకు బటన్ నొక్కిన వెంటనే నేరుగా రైతుల ఖాతాల్లోకి చేరుతోందన్నారు. గత ప్రభుత్వాల్లో జరిగిన వీఆర్వోల దోపిడీకి ధరణి పోర్టల్ వల్లనే చెక్ పెట్టగలిగామని కేసీఆర్ పదే పదే చెబుతున్నారు. రైతుల భూములు ఒక్కసారి ధరణి పోర్టల్ లో నమోదైతే, వాటిని మార్చాలంటే ఎమ్మార్వో నుంచి రెవెన్యూ శాఖ మంత్రివరకు సైతం ఎవరూ మార్చలేరని, చివరికి సీఎం కేసీఆర్ సైతం మార్చడం సాధ్యంకాదన్నారు. కేవలం రైతు మాత్రమే తన వేలిముద్రతో మార్పులు చేసుకోవడం సాధ్యమవుతుందని.. అంతలా రైతు భూములను పారదర్శకంగా డిజిటలైజేషన్ చేశామంటున్నారు కేసీఆర్.అధికారపార్టీ బీఆర్ఎస్ వాదన ఇలా ఉంటే.. ప్రతిపక్ష పార్టీల గొంతు మరోలా వినిపిస్తోంది. ధరణి పోర్టల్ వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయని కాంగ్రెస్, బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. హక్కుదారుడి పేరుతో పట్టా ఉండి, కొన్ని దశాబ్దాలుగా భూమి సాగు చేస్తున్నా ధరణి పోర్టల్ లో మాత్రం హక్కుదారుడి పేరుతో కాకుండా వేరే వారి పేరుతో సాగుభూమి నమోదవుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా మండలాల్లో ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్ ఆపరేటర్ల వ్యవస్థలో అనేక లోపాలున్నాయంటున్నారు. భూములు రికార్డుల నుండి తొలగించి, వాటిని ధరణిలో చేర్చాలంటే లంచాలు డిమాండ్ చేస్తున్నారంటూ కొందరు ఆపరేటర్లపై విమర్శలు గుప్పిస్తున్నారు.వ్యవసాయ భూములు డిజిటలైజేషన్ చేయడం ద్వారా నేరుగా లబ్దిదారులైన రైతులకే ప్రభుత్వ పథకాలు వర్తించేలా చేయడంతో పాటు ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు చెక్ పెట్టాలనేది బీఆర్ఎస్ సర్కార్ ఉద్దేశ్యం. ఆలోచన మంచిదే అయినా ఆచరణలో సమస్యలు తలెత్తితే విమర్శలు తప్పదు. ధరణి పోర్టల్ విషయంలో ఇదే జరుగుతోందని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వం సంకల్పం మంచిదైనా క్షేత్రస్థాయిలో లబ్దిదారులు సమస్యలు ఎదుర్కోవడంతో తీవ్ర విమర్శలు ఎదుర్కుంటోంది.ధరణి పోర్టల్ వేగంగా అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో మండలానికో ఆపరేటర్లను నియమించింది కేసీఆర్ సర్కార్. ఎమ్మార్వోలకు సహకరిస్తూ సాంకేతిక లోపాలను సరిదిద్దుతూ రైతుల భూములను డిజిటలైజేషన్ చేయాలి. కానీ ఇప్పుడు అదే ఆపరేటర్ల వ్యవస్థ ధరణి పోర్టల్ ఇంతలా విమర్మలు ఎదుర్కోవడానికి ప్రధాన కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి. రికార్టులలో ఉన్న భూములు తొలగించి, తిరిగి వాటిని చేర్చడానికి లంచాలు డిమాండ్ చేయడమనేది ప్రధానంగా ధరణిపై వస్తున్న ఆరోపణ. రహదారుల ప్రక్కన ఉన్న భూములను ధరణి పోర్టల్ లో కలిపేయడం, భూ యజమానికి సమాచారం లేకుండా హక్కుదారుల పేర్లు తొలిగించడం, భూయజమాని బ్రతికే ఉన్నా.. చనిపోయినట్లుగా చిత్రీకరించి, ఆ భూమిని మరొకరిపేరుతో ధరణి పోర్టల్ లో నమోదు చేయడం ఇలా ఒకటేమిటి అనేక అవకతవకలున్నాయంటున్నాయి ప్రతిపక్షపార్టీలు.తాము అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపేస్తామంటూ తీవ్ర విమర్శలతో విరుచుకుపడుతోంది కాంగ్రెస్ పార్టీ. బీజేపీ సైతం నిరసనలు, ఆరోపణలతో ధరణి పోర్టల్ కు వ్యతిరేకంగా పోరాడుతోంది. అయితే ప్రతిపక్ష పార్టీలకు గట్టి కౌంటర్ ఇవ్వడంతోపాటు ధరణి పోర్టల్ విషయంలో వెనక్కు తగ్గబోమన్నట్లుగా తాజాగా కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. ధరణి పోర్టల్ ఎత్తివేస్తే తిరిగి మళ్లీ జమిందారీ వ్యవస్థ వస్తుంది. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలు సైతం ధరణి పోర్టల్ పై ప్రశంసల కురిపిస్తున్నాయి. సమస్యలు పరిష్కరిస్తాం కానీ ధరణి పోర్టల్ ఎత్తివేసే ప్రసక్తేలేదంటోంది బీఆర్ఎస్.ధరణి పోర్టల్ అంశంపై సీఎం కేసీఆర్ పదే పదే వ్యాఖ్యలతో తెలంగాణలో మరోసారి ధరణి పోర్టల్ పొలిటిక్ అగ్గి రాజేయడంతోపాటు రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ప్రధాన అస్త్రంలా మారుతుందా అనేది ఆసక్తికరంగా మారింది

# చేప ప్రసాదంపై మళ్లీ దుమారం

**హైదరాబాద్ :** చేప ప్రసాదం.. కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్‌లో సాగుతున్న తంతు ఇది. ఇప్పటికి కొన్ని కోట్ల మంది ఆస్థమా రోగులు ఈ ప్రసాదాన్ని స్వీకరించారు. ఎంతో నమ్మకంతో ఉత్తర రాష్ట్రాల నుంచి కూడా రోగులు ఈ ప్రసాదం కోసం హైదరాబాద్ వస్తున్నారు. ఈ ప్రసాదం ఎలా పనిచేస్తుందో ఏమో గానీ.. జనం మాత్రం ఎగబడుతున్నారు. అదే సమయంలో మరోసారి వివాదానికి కేరాఫ్ అయింది. చేప ప్రసాదానికి ఎలాంటి శాస్త్రీయత లేదనే వారు కొందరు. అద్భుతంగా పనిచేస్తుందని మరి కొందరు వాదిస్తున్నారు. ఇంతకీ ఇది మెడిసినా.. లేక ప్రసాదమా..? అన్న చర్చ తెరమీదకు వచ్చింది. ఈ విషయంలో కోర్టు తీర్పు ధిక్కరణకు గురవుతోందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.మృగశిర నెల ప్రారంభం కాగానే.. తెలుగు రాష్ట్రాల్లో ఆస్తమా రోగులకు గుర్తొచ్చేది బత్తిని సోదరులు. ఎందు కంటే మృగశిర కార్తెనాడు వాళు ఇచ్చే చేప ప్రసాదం అంత ఫేమస్. సుమారు 175 ఏళ్లుగా.. వాళ్లు ఈ చేప ప్రసాదాన్ని ఉచితంగానే పంపిణీ చేస్తున్నారు. ఏటా కొన్ని లక్షల మంది ఈ ప్రసాదాన్ని భారీ క్యూలైన్లలో నిలబడిమరీ స్వీకరిస్తున్నారు. వారిలో చాలా మంది ఆస్తమా అదుపులోకి వచ్చిందని చెప్తున్నారు. అయితే ఇదే చేప ప్రసాదంపై పలు విమర్శలు కూడా ఉన్నాయి. చేప ప్రసాద పంపిణీని జన విజ్ఞాన వేదిక మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఎలాంటి శాస్త్రీయ నిర్ధారణ లేకుండా చేప ప్రసాదాన్ని అక్రమంగా పంపిణీ చేస్తున్నారనేది వారి ఆరోపణ. దీనిపై 2013లో హైకోర్టును ఆశ్రయించింది జన విజ్ఞాన వేదిక. ఈ మందు వల్ల ఏమైనా నష్టాలు ఉన్నాయా అన్నదానిమీద కూడా ఎలాంటి నిర్ధారణ చేయలేకపోయారు. దీంతో దీన్ని 'మందు' అని పిలవద్దని హైకోర్టు ఆదేశించింది. కానీ 'ప్రసాదం' పేరుతో బత్తిన సోదరులు దీన్ని పంపిణీ చేస్తూ వస్తున్నారు.ఈ ఏడాది కూడా చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు బత్తిని సోదరులు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శుక్రవారం(ఈ నెల 9) నుంచి రెండ్రోజుల పాటు చేప ప్రసాదం పంపిణీ చేయనున్నారు. పంపిణీకి మూడ్రోజుల ముందు నుంచే ప్రసాదం కోసం యూపీ, బీహార్ తదితర రాష్ట్రాల నుంచి ఆస్తమా రోగులు హైదరాబాద్‌కు తరలివస్తున్నారు. అయితే చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తే కోర్ట్ దిక్కరణ కింద కేసు పెడతామంటోంది జన విజ్ఞాన వేదిక. ప్రభుత్వం దీనికి ఏర్పాట్లు చేయడం సరికాదంటున్నారు. చేప ప్రసాదం పంపిణీకి ముగింపు పలకాలని డిమాండ్ చేస్తున్నారు. బాలల హక్కుల సంఘం వంటి ఆర్గనైజర్స్ కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. పసుపు పేస్టుతో ఉన్న కొరమీను చేపను మనుషుల నోట్లోకి వదిలి జబ్బు పోగొడుతుందంటే ఎలా నమ్మేది అంటునారు జన విజ్ఞాన వేదిక సభ్యులు.నాంపల్లిలో ట్రాఫిక్ ఆంక్షలుజూన్ 9న శుక్రవారం నుంచి మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపప్రసాదం పంపిణీ ప్రారంభం కానుంది. శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమానికి ఏర్పాట్లను పూర్తి చేశారు అధికారులు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ఈ ప్రసాదం కోసం ప్రజలు తరలి వస్తారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు పంపిణీ ప్రారంభించనున్నారు. మరుసటి రోజు అంటే శనివారం ఉదయం వరకు ప్రసాదం పంపిణీ ఉంటుంది. ఉదయం 8 గంటలకు చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం మొదలు కానుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వెల్లడించారు. దీని కోసం రాష్ట్ర నుంచే కాకుండా దేశవ్యాప్తంగా భారీగా జనం వస్తారని అన్నారు. అందుకే ఎవరికీ ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. సాధారణ ప్రజలు, వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలకు వేర్వేరుగా కౌంటర్లు పెట్టామన్నారు. చేప ప్రసాదం కోసం భారీ సంఖ్యలో జనం రానున్న వేళ ఆ పరిసరాల్లో అధికారులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు ఇవాల్టి(గురువారం) సాయంత్రం 6 గంటల నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ డైవర్షన్స్ శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకు అమల్లో ఉంటాయి. పరిస్థితి బట్టి మార్పులు చేర్పులు చేస్తామని పోలీసు అధికారులు చెప్పారు. ఎంజే మార్కెట్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వైపు వెళ్లే వెహికల్స్?ను అబిడ్స్ జీపీవో, నాంపల్లి స్టేషన్? మీదుగా పోనిస్తారు. బేగంబజార్ ఛత్రి, ఎంజే బ్రిడ్జి నుంచి నాంపల్లి వైపు వచ్చే వెహికల్స్?ను దారుసలాం, ఏక్ మినార్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. అసెంబ్లీ జంక్షన్ నుంచి నాంపల్లి స్టేషన్, అఫ్జల్‌గంజ్ వైపు వచ్చే వెహికల్స్ ను బషీర్?బాగ్ ?ఏఆర్ పెట్రోల్ ?పంప్, బీజేఆర్ విగ్రహం మీదుగా డైవర్ట్ చేస్తున్నారు. చేప ప్రసాదం తీసుకునేందుకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం కల్పించారు పోలీసులు. నాంపల్లిలోని గృహకల్ప, గగన్ విహార్, చంద్రవిహార్, ఎంఏఎం గర్ల్స్ జూనియర్ కాలేజీ, ఇంటర్ బోర్డు వద్ద వాహనాలు పార్క్ చేసుకోవచ్చు. భారీ వాహనాలను మాత్రం గోషామహల్ పోలీస్ స్టేడియంలో పార్క్ చేయాలి. బైక్?లను భీమ్ నగర్, గృహకల్ప, బీజేపీ ఆఫీస్ వద్ద మాత్రమే పార్క్ చేయాలి. పాస్‌లు ఉన్న వీఐపీలు తమ వాహనాలను సీడబ్ల్యూసీ గోడౌన్స్ పార్కింగ్ ఏరియాలో ఉంచాలి.

# ఇంకా ఆచూకి దొరకని 83 మంది వివరాలు

**భువనేశ్వర్ :** ఒడిశాలోని మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో 288 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటివరకు మృతుల్లో 83 మందిని ఇంకా గుర్తించలేదు. అందుకోసం రైల్వేశాఖ అధునాతన సాంకేతికత వైపు ఆధారపడుతోంది. వేలిముద్రలు, సిమ్‌కార్డు సహా ఏదైన చిన్న ఆధారం దొరికినా మృత దేహాలను అప్పగించాలని ప్రయత్నాలు చేస్తోంది. మొదటగా మృతుల వేలి ముద్రలు సేకరించి.. వారి ఆధార్ కార్డు వివరాల ద్వారా కుటుంబ సభ్యులు గురించి తెలుసుకునేందుకు విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) బృందాన్ని బాలేశ్వర్‌కు పలిపించాలని అనుకున్నారు. కానీ ఈ ప్రమదంలో చాలామంది చేతి వేళ్లు బాగా దెబ్బతిన్నాయి. దీంతో ఇది ఫలించలేదు.ఇప్పుడు కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే సంచార్ సాథీ పోర్టల్‌ను వినియోగిస్తున్నారు.

64 మృతదేహాలను ఈ పోర్టల్ ఆధారంగా పరీక్షించగా 45 కేసుల్ని విజయవంతంగా గుర్తించారు. వినియోగదారులు తమ పేరుపై ఎన్ని సిమ్‌కార్డులు జారీ అయ్యాయో తెలుసుకునేందుకు, పోగొట్టుకున్న స్మార్ట్‌ఫోన్లను బ్లాక్ చేసేందుకు ఈ వెబ్‌సైట్‌ను ఉద్దేశించిన విషయం తెలిసిందే. ఐటీ శాఖకూ మంత్రిగా ఉన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవే దీనిని ఈ మధ్యే ప్రారంభించారు. మృతుల ఫొటోల ఆధారంగా వారి ఫోన్ నంబర్లు, ఆధార్ వివరాలను ఈ పోర్టల్ బయటపెట్టింది.

వీటి ఆధారంగానే కుటుంబ సభ్యుల్ని సంప్రదించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రమాదం జరగడానికి కొద్దిసేపటి ముందు అక్కడి సెల్‌ఫోన్ టవర్ల ద్వారా ఏయే కాల్స్ వెళ్లాయో తెలుసుకుని, ఆ తర్వాత ఆగిపోయిన ఫోన్లతో ఆ వివరాలను క్రోడీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

# మరి కాసేపట్లో పెళ్లి... అంతలోనే

**విజయనగరం :** పెళ్లి బజాలతో సంతోషంగా ఉండాల్సిన పెళ్లింట విషాదం నిండింది. మరికాసేపట్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన నవ వరుడు అనంతలోకాలకు వెళ్లిపోయాడు. ఇంతకీ ఏం జరిగిందంటే. విజయనగరం జిల్లా రాజంకి చెందిన సూర్యరావుకు ఇటీవల వివాహం నిశ్చయమైంది. గురువారం అర్ధ రాత్రి 12.55 గంటలకు ముహూర్తం ఖరారు చేశారు. అయితే రాత్రి ఇంట్లో ఉక్కపోతగా ఉందని భావించిన సూర్యరావు మేడపై పడుకుందామని వెళ్లాడు.అయితే అంతలోనే గాఢ నిద్రలోకి జారుకున్నాడు. డాబాకు రెయిలింగ్ లేకపోవడంతో నిద్ర మత్తులో దొర్లిన సూర్యరావు మేడపై నుంచి కింద పడిపోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్రంగా గాయాలబారిన పడిన సూర్యరావు ఆసుపత్రికి చేరుకునే లోపే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మరికాసేపట్లో పెళ్లి కొడుకుగా పెళ్లి పీటలు ఎక్కాల్సిన వ్యక్తి, అంతలోనే విగత జీవిగా మారడంతో విషాదం నెలకొంది.

## నూజివీడు మునిసినల్ వైస్ ఛైర్మన్‌గా

# కొమ్ము వెంకటేశ్వరరావు ఎన్నిక

**ఏలూరు** ఏలూరు జిల్లా నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ గా 22వ వార్డు కౌన్సిలర్ కొమ్ము వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూజివీడు మున్సిపల్ కౌన్సిల్ హాలులో గురువారం ఉదయం 11గంటలకు నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఎన్నికల అధికారిగా మున్సిపల్ కౌన్సిల్ సభ్యులచేత ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మొత్తం 32 మంది కౌన్సిల్ సభ్యుల్లో ఎన్నికకు వైసీపీ నుండి 24మంది, టిడిపి నుండి 4గురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు.వైస్ చైర్మన్ ఎన్నికకు ఎక్స్ అఫిషియో సభ్యుడుగా స్థానిక ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు హాజరయ్యారు.వైస్ చైర్మన్ అభ్యర్థి గా 22వ వార్డు కౌన్సిలర్ కొమ్ము వెంకటేశ్వరరావుకు చెందిన ఒకే ఒక నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ప్రకటించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కొమ్ము వెంకటేశ్వరరావు చేత సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ప్రమాణ స్వీకారం చేయించారు. నూజివీడు ఎమ్మెల్యే మేకా.వెంకట ప్రతాప్ అప్పారావు,మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, వైస్ చైర్మన్ పగడాల. సత్యనారాయణ,కౌన్సిలర్లు నూతన వైస్ చైర్మన్ ని అభినందించారు.

## నూకాలమ్మ ఆలయ పునర్మిర్మాణ శంకుస్థాపన

**అనకాపల్లి జిల్లా** శతాబ్దాల చరిత్ర కలిగిన అనకాపల్లి నూకాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన జరిగింది. కార్యక్రమానికి స్వామి స్వరూపానంద సరస్వతి చేతుల మీదగా నిర్వహించారు. ఆగమ శాస్త్ర పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ నుండి ఏడు కోట్ల రూపాయలు టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి టీటీడీ నిధులు నుండి మూడు కోట్ల రూపాయలు తో ఈ ఆలయ నిర్మాణం జరుగుతుందని మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు.

# ఎన్నికల వేళ చంద్రబాబుకు భద్రతను తొలగించనున్నారా?

**తిరుమల :** ఏపీ డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు భద్రతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కనీసం సందర్భం కూడా లేకుండా ఆయన చంద్రబాబు భద్రత గురించి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. నేడు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ చంద్రబాబుకీ గతంలో బెదిరింపులు వున్నాయని ఇచ్చిన భద్రతని నేటికీ కొనసాగించడం సబబు కాదని స్పీకర్ తమ్మినేని సీతారాం గతంలో చెప్పారని గుర్తు చేశారు. ఇది కేవలం తమ్మినేని సీతారాం వ్యక్తిగత అభిప్రాయమేమీ కాదని.. రాష్ట్ర ప్రజల్లో చాలా మంది ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి పేర్కొన్నారు. సమయం, సందర్భం లేకుండా ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల వేళ చంద్రబాబుకి భద్రత తొలిగించేందుకు ఏమైనా ప్రభుత్వం స్కెచ్ గీస్తోందా? అందుకే తమ్మినేని సీతారాం, వీరభద్ర స్వామి వంటి ప్రభుత్వ పెద్దలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

## దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు కల్నల్ సంతోషబాబు

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో కల్నల్ సంతోష్ బాబు విగ్రహావిష్కరణ జరిగింది.. భారతదేశ సరిహద్దుల్లో చైనా సైన్యం మన దేశ సరిహద్దుల్లోకి దూసుకొస్తుంటే వీరోచిత పోరాటం చేసి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి కల్నల్ సంతోషబాబు అని నల్లగొండ పార్లమెంటు సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్నల్ సంతోషబాబు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చైనా సరిహద్దులో కల్నల్ సంతోషబాబు తో పాటు అమరులైన 20 మంది జవాన్ల త్యాగాలు భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు. భారత రక్షణ శాఖకు పార్లమెంటు సలహా సంఘంలో సభ్యునిగా ఉన్న తను సంతోష్ బాబుతో సహా అమరులైన జవాన్ల జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, సంతోష్ బాబు పేరుతో మిలటరీ మ్యూజియం ఏర్పాటు చేయాలని పార్లమెంట్లో ప్రస్తావించానని తెలిపారు. భారతదేశ సరిహద్దును కాపాడటానికి దేశ సమైక్యత, సమగ్రతకు తమ ప్రాణాలను త్యాగం చేస్తున్నారని వారి సేవలను గుర్తు చేశారు. బోర్డర్లో జవాన్ల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం సుఖంగా జీవిస్తున్నామన్నారు. అంతకుముందు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై భావితరాలకు కల్నల్ సంతోషబాబు జీవిత చరిత్రను తెలుసుకునే విధంగా విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. అదేవిధంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,మాజీ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, బీఎస్పీ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లుట్ల శ్రీను హాజరై కల్నల్ సంతోషబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంతోష్ బాబు తల్లిదండ్రులు ఉపేందర్,మంజుల లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రిజియన్ చైర్మన్, ప్రోగ్రాం చైర్మన్ జగినీ ప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, భరత్ కుమార్, వంగవీటి వెంకట గురుమూర్తి,ఇరుకుల్లా రామకృష్ణ,సంతోష్ చక్రవర్తి, యాద నాగేశ్వరరావు,వంగవీటి రామారావు, గరినే శ్రీధర్,నాగేంద్రబాబు,వెంకటేశ్వర్లు , ఎస్ఎస్ రావు, ఓరుగంటి కిట్టు, పాల్గొన్నారు.

## కర్నూలులో కంచి విజయెంద్ర సరస్వతి పర్యటన



**కర్నూల్** 9 వ తేదిన ఆది శంకరచార్య పరంపర కంచి పీఠం అధిపతులు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయెంద్ర సరస్వతి స్వామి వారు 09వతేది ఉదయం కర్నూలు నగరం ఖండేరి వీధిలో కల శంకర మఠం నకు విచ్చేయి చున్నారు అని అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్యాన్నదాన సత్రం కార్యదర్శి ఆతీ వేణుగోపాల్ తెలిపారు. ఉదయం సాయంత్రం చంద్రమౌళేశ్వర స్వామి పీఠం పూజ, ఉంటుందని, స్వామి వారు శనివారం మధ్యాహ్నం వరకు శంకర మఠం లో ఉంటారని ఈ కార్యక్రమం లో కర్నూలు నగరము లోని హిందూబంధువులు హిందూ పరివార సంస్థలు పాల్గొని స్వామి వారి కృప కు పాత్రులు కావలెనని కరివేన సత్రం కార్యవర్గ సభ్యులు, జీజూ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కోశాధికారి హెచ్ కె మనోహర రావు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ కార్యదర్శి హెచ్ కె రాజశేఖర రావు వేద పండితులు విద్యార్థులు పాల్గొన్నారు

# లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని వంజరిలకు కూడా వర్తింపచేయాలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన చేతివృత్తులు మరియు కులవృత్తులు కలిగిన కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని వంజరి కులస్తులకు కూడా వర్తింపచేయాలని అఖిలభారత వంజరి సేవ సంఘం, తెలంగాణ వంజరి సేవా సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది ఈ మేరకు ఆ సంఘం జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణ వంజరి అధ్యక్షులు ఎదుగాని శంకర్ నారాయణ,ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజు ఉపాధ్యక్షులు పిట్టల అంజయ్య ఎదగని హరినాథ్ కార్యదర్శులుఎదుగానిరామకృష్ణ లండేరి శ్రీనివాస్ వాలేరు రామకృష్ణ లు విజ్ఞప్తి చేశారు.వ్యవసాయము, పశుపోషణ పశువర్ధకము వ్యవసాయ ఆధారిత పనులను ముఖ్యవృత్తిగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్న వంజరి కులస్తులను ఆదుకోవడానికి వ్యవసాయ వ్యవసాయేతర పనిముట్లు కొనుగోలు చేయడానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ 75 ఏళ్ల స్వాతంత్ర కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంజరి కులస్తులకు ఎటువంటి పథకాలను ప్రకటించలేదనిఅనేక చిన్న చిన్న వృత్తులు కొనసాగిస్తూ నిరుపేద మధ్యతరగతి జీవితాలు కడుతున్న మంజూరు కులస్తులను ఆర్థిక ఆర్థికంగా ఆదుకోవడానికి ఈ పథకాన్ని వంజరి కులానికి వర్తింపజేయాలని వారు సీఎం కేసీఆర్ కు, విజ్ఞప్తి చేశారు.

# ఏ పి సీ పీ ఎస్ రద్దు సాహసోపేత నిర్ణయం

**- సీ పీ ఎస్ టీ ఈ ఏ టీ ఎస్ ప్రచార కార్యదర్శి మాచన రఘునందన్**

**తిరుపతి :** ఉద్యోగులకు సీ పీ ఎస్ రద్దు చేయడం చారిత్రక పరిణామం అని నేషనల్ మూవ్మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ రెస్టొరేషన్ జాతీయ కార్యదర్శి, భాగస్వామ్య పింఛను పథకం ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాచన రఘునందన్ అభిప్రాయపడ్డారు.గురువారం తిరుపతి లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎనభై లక్షల పై చిలుకు ఉద్యోగులు సీ పీ ఎస్ పథకం లో ఉన్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీ పీ ఎస్ ను రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జగన్ సాహసోపేత నిర్ణయం అని శ్లాఘించారు.కొన్ని నిర్ణయాలు తీసుకునే ధైర్యం అందరికి ఉండదని,కానీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దేశం యావత్తు ఔరా..అనదగ్గ రీతిలో సరైన నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సీ పీ ఎస్ టెన్షన్ స్కీమ్ గా పరిణమించింది అని అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల కు పింఛను గ్యారంటీ అని భరోసా ఇచ్చి ఆర్థిక భద్రత భరోసా విషయం లో జగన్ మేలు మలుపు అటు రాష్ట్రాలకు, ఇటు ముఖ్యమంత్రులకు, దిశా నిర్దేశనం చేసేలా ఉందని అన్నారు.ఇటీవల నే హిమాచల్ ప్రదేశ్ కూడా పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కు నిర్ణయం తీసుకోవడం,అలాగే..ఇపుడు ఆంధ్ర ప్రదేశ్ కూడా మడమ తిప్పని విధంగా ముందడుగు వేయడం.ఉద్యోగ వర్గాలకు పండగ అని హర్షం వ్యక్తం చేశారు.ముమ్మందు రాబోయే రోజుల్లో తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాలు కూడా పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కు నిర్ణయం తీసుకునే అవకాశం లేకపోలేదని మాచన రఘునందన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

**- చదరంగం మేధో వికాసానికి దోహదం చేస్తుంది**

**- ఎంపీ పోచా**



**నంద్యాల** ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో గురువారం నంద్యాలలో రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో 19 సంవత్సరాల లోపు ఫిడే ర్యాంకింగ్ రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి ముఖ్యఅతిథిగా,రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, ఆంధ్ర చెస్ సంఘం అధ్యక్షులు కె.వి.వి.శర్మ గౌరవ అతిథులుగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, చెస్ క్రీడను పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.డాక్టర్ .జి .రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాల లో చెస్ పోటీలు తరచూ నిర్వహించడం అభినందనీయమని, నంద్యాల జిల్లా చెస్ సంఘం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి ర్యాంకింగ్ రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ తమ కళాశాలలో నిర్వహించడం సంతోషకరమన్నారు.ఆంధ్ర చెస్ సంఘం అధ్యక్షులు కె.వి.వి. శర్మ మాట్లాడుతూ జువనైల్ జైల్లో ఉన్న బాలలకు, అనాథ బాలల వసతి గృహాలలో రాష్ట్రవ్యాప్తంగా చదరంగం క్రీడ లో ఉచిత శిక్షణ కార్యక్రమాలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఈ చెస్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున జాతీయస్థాయి చెస్ పోటీలలో పాల్గొంటారని ప్రకటించారు.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని, నాలుగు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయని, ఆదివారం సాయంత్రం ముగింపు ఉత్సవంలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు బహూకరించడం జరుగుతుందని తెలిపారు. సభానంతరం ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి,నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి చెస్ బోర్డు పై పావులు కలిపి చదరంగం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్ర చెస్ సంఘం అధ్యక్షులుకె.వి.వి.శర్మ ను నంద్యాల జిల్లా సంఘం తరఫున, రామకృష్ణ విద్యా సంస్థల తరఫున ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రీడా ప్రాదేశిక అధికారి నరసింహారాజు, ఆంధ్ర రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నంద్యాల రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు చంద్రమోహన్, కార్యదర్శి కూరా ప్రసాద్ ,కోశాధికారి రత్నకుమార్ , లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎలక్ట్ సుధాకర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు సోమశేఖర రెడ్డి, కర్నూల్ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గోవింద జీయర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధికారి శేషి రెడ్డి, నిర్వాహకులు ఇమామ్ అధిక సంఖ్యలో సంఘం క్రీడాధికారులు, రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన చదరంగం క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలి



**తుగ్గలి** మూడు నెలలకు ఒకసారి మండల అభివృద్ధి పురోగతిపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని తుగ్గలి ఎంపీటీసీ మాసిపోగు రాజు,బొందిమడుగుల ఎంపిటిసి జల్లా సుంకన్న లు తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధికారిని సావిత్రి కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన తుగ్గలిలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం రోజున నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి విద్యుత్ శాఖ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులు,పోలీసు అధికారులు,ఎక్సైజ్ అధికారులు ఎవరూ హాజరు కావడం లేదని ఎంపీడీవో కు తెలియజేశారు.ఇప్పటివరకు జరిగిన నాలుగు సర్వసభ్య సమావేశాలకు కూడా సరిగా హాజరు కావడం లేదని వారు తెలియజేశారు.మండల వ్యాప్తంగా విద్యుత్, రోడ్డు తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజల తరపున ప్రజా ప్రతినిధులుగా మేము అధికారుల దృష్టికి తీసుకువెళదామంటే వారు సమావేశాలకు హాజరు కావడం లేదని ఎంపీటీసీలు తెలియజేశారు.ప్రజల సమస్యలు పరిష్కారం కాక,ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లలేక మేము చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఎంపీటీసీలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఎంపీడీవోకు తెలియజేశారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని మండల స్థాయి అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఎంపీటీసీలు రాజు, సుంకన్నలు తెలియజేశారు. ఈ సమస్యపై ఎంపీడీవో సావిత్రి మాట్లాడుతూ వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీటీసీలు తెలియజేశారు.

## గంగమ్మ ఆలయంలో ఎమ్మెల్యే దానం పూజలు



**హైదరాబాద్** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా ఈరోజు హుస్సేన్ సాగర్ పీవీ నరసింహారావు స్టాచు పక్కన ఉన్నటువంటి గంగమ్మ గుడికి ఖైరతాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే దానం నాగేందర్, గంగమ్మకు పూజ చేసారు. అదేవిధంగా దేవాలయాన్ని అభివృద్ధి పరచాలని. గంగతెప్పను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ గంగపుత్ర సంఘం , నగర గంగపుత్ర సంఘం , తెలంగాణ గంగ తెప్పోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. . ఈ పూజా కార్యక్రమంలో గడప శ్రీహరి చాట్ల సదానంద్ , ఎం మహేందర్ బాబు , అంబటి సుధాకర్ , మధునాల బాబురావు , పూస నరసింహ , మంగలి పెల్లి రాజు , చంద్ర ప్రకాష్ , పిల్లి శంకర్ , మల్కు అరుణ్ జ్యోతి , మదునాల చంద్రకళ , ఎం సబిత , తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**నెల్లూరు** జగనన్న భవన్ కార్యాలయాన్ని నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ గురువారం ప్రారంభించారు. నెల్లూరు నడిబొడ్డున మరో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వెలిసింది.నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఈ భవనాన్ని కట్టించి ఈ రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవనాన్ని డిప్యూటీ మేయర్ భవనంగా చూస్తున్నట్లు అన్నారు.మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్... రూప్ కుమార్ యాదవ్ బాబాయ్–అబ్బాయిలు కావడం విశేషం. అయితే వీరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరడంతో రూప్ కుమార్ యాదవ్ ప్రత్యేకంగా జగనన్న భవన్ అనే నూతన భవనాన్ని నెలకొల్పినట్లు ప్రచారం సాగుతుంది.ఏదేమైనా బాబాయి అబ్బాయి విరివిరిగా కార్యాలయాలను ప్రారంభించడం కోసమేరుపు. రాబోవు సాధారణ ఎన్నికల్లో అబ్బాయి గెలుపు కోసం బాబాయ్ ఏ విధంగా కష్టపడతాడో వేచి చూడాలి..

## వారాహి పోస్టర్ ఆవిష్కరించిన జనసేన నేతలు

**కావలి** నెల్లూరు జిల్లా కావలి లో వారాహి పోస్టర్ ను కావలి జన సేన నియోజకవర్గ ఇంచార్జీ అలహరి సుధాకర్ , జనసేన నాయకులు ఆవిష్కరించారు. గురువారం జర్నలిస్ట్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆలహరి సుధాకర్ మాట్లాడుతూ వారాహి యాత్ర జూన్ 14వా తేదీ నుండి ప్రారంభం అవుతుందని . ఈ యాత్ర తూర్పు గోదావరి , పర్చిమ గోదావరీ జిల్లా లలో కొనసాగుతుందని అన్నారు.వారాహి యాత్ర తో వైకాపా నాయకుల గుండెల్లో భయం మొదలైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మను వెంకటేశ్వర్లు , పట్టణ గౌరవ అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధికార ప్రతినిధి రిషి కేస్, ఆలా శ్రీ నాథ్ , లక్ష్మణ్, మురళీ తదితులు పాల్గొన్నారు.

# అనుమతులతో మట్టి రవాణా

**- రాజకీయం చేస్తున్న నిమ్మల**

**ఏలూరు** పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం పెరుగులంక లోని ప్రభుత్వ భూమిలో మట్టిని జగనన్న కాలనీ పూడిక కు మట్టిని తరలిస్తుంటే పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కావాలనే కొందరుతో కలసి రాజకీయం చేస్తున్నారు అని రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదల ఇండ్ల స్థలాలు పూడిక కు అన్ని శాఖల అనుమతులు తో ప్రభుత్వ భూమి నుండి మట్టి తరలిస్తుంటే దానిని అడ్డుకోవడం దారుణం అన్నారు.వైసీపి ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తున్నా వాటిని పూడ్చి ఇండ్ల నిర్మాణం చేస్తున్నా ప్రభుత్వానికి పేరు వస్తుంది అని అక్కసుతో ఏదో రకంగా టిడిపి నాయకులు ఓర్వలేక కోర్టుల్లో కేసులు వేయడం మట్టి తరలింపు ను అడ్డుకుని రాజకీయం చేస్తూన్నారు అన్నారు.యలలమంచిలి మండలం లో ప్రభుత్వం మట్టి తరలిస్తున్న భూమి పూర్తిగా ప్రభుత్వ భూమి అని దళితుల భూమి కాదని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తన స్వార్థ రాజకీయాలు కోసం అమాయకులు అయిన పేద ప్రజలను బలి చేయద్దు అని అన్నారు

## హసనాబాద్‌లో జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ

**- పాల్గొన్న మంత్రి చెల్లుబోయిన**

**రామచంద్రపురం** తనకంటూ సొంతగూడు ఏర్పాటు చేసుకోలేనటువంటి నిరుపేద కుటుంబాలకు నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం మంత్రి రామచంద్రపురం నియోజవర్గం రామచంద్రపురం మండలం హసనాబాద్ గ్రామంలో జగనన్న ఇళ్ల పట్టాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా భావించే ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గృహ నిర్మాణ రంగంలో పేదవానికి గృహ నిర్మాణం చేపట్టడంతో పాటు వాటిలో కావాల్సిన మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైయిన్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం లాంటి సదుపాయాలు కల్పించే విధంగా ఆయా శాఖలో అధికారులు కృషి చేస్తున్నారన్నారు. రామచంద్రపురం మండలంలో సుదీర్ఘకాలం తో పాటు వేచి చూస్తున్న పీడిత వర్గాలు వారికి జగనన్న కాలనీ ఒక వరంగా మంత్రి అభివర్ణించారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 15 వేల మంది అక్కాచెల్లెళ్లకు జగనన్న రూపంలో జగనన్న కాలనీలు నిలుస్తున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా ఒక దార్శనికునిగా పనిచేసే ముఖ్యమంత్రి ఆయా వర్గాలకు మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తారని మంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మండలం హసనాబాదులో 18 ఎకరాల స్థలాల్లో 747 మంది లబ్ధిదారులకు మంత్రి పట్టాలు అందించారు.

## సజ్జల రామకృష్ణా రెడ్డి నివాసానికి

# సీఎం జగన్ తల్లి విజయమ్మ

**- విజయమ్మ రావడంపై పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చ**



**అమరావతి :** ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి నివాసానికి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ వెళ్లడం ఆసక్తిని రేపుతోంది. అయితే విజయమ్మ వెళ్లిన సమయంలో సజ్జల ఇంటి వద్ద లేరు. దీంతో ఆమె తిరిగి వెళ్లిపోయారు. సజ్జల ఇంటికి విజయమ్మ రావడంపై పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అసలు సజ్జల ఇంటికి విజయమ్మ ఎందుకు వచ్చారని పార్టీ శ్రేణుల్లో జోరుగా చర్చ జరుగుతోంది. గత కొంత కాలంగా విజయమ్మ హైదరాబాద్‌లోని కుమార్తె వైఎస్ షర్మిల వద్దే ఉంటున్నారు.అయితే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిల మధ్య ఆస్తి వివాదాల పరిష్కారానికి సజ్జల రాయబారం నడిపారని గత కొద్ది రోజులుగా ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి చెప్పుకొచ్చింది. అది ఫలవంతం కావడంతో మరింతమంది ముఖ్యులు వైవీ సుబ్బారెడ్డి, చెన్నైలోని కజిన్ అనిల్ తదితరులు రాయబారం చేసినట్లు తెలుస్తోంది. అన్నాచెల్లెళ్ల మధ్య వివాదాలు సమసిపోవాలని, ప్రధాన అడ్డంకిగా ఉన్న ఆస్తుల పంపకాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తల్లి విజయమ్మ ఆకాంక్షించారు. ఈ క్రమంలో సజ్జల రాయబారం అనంతరం జగన్, షర్మిల స్తబ్దుగా ఉండిపోయారు. ఇదిలా జరుగుతుండగా సజ్జల నివాసానికి వైఎస్ విజయమ్మ రావడం పార్టీ వర్గాల్లో విస్మయాన్ని కలిగిస్తోంది. రానున్న ఎన్నికల్లో షర్మిల వ్యతిరేకంగా ఉంటే.. క్రైస్తవ ఓట్లలో ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉండటంతో అంతకు ముందే అన్నాచెల్లెళ్ల మధ్య వివాదాలను పరిష్కరించుకోవాలని పార్టీ పెద్దలతో జగన్ రాయబారం నడిపినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సజ్జలను కలిసేందుకు విజయమ్మ రావడం ఆసక్తి కలిగిస్తోంది. అయితే విజయమ్మ... సజ్జలను కలిసేందుకు వచ్చారా? లేక సజ్జల కుటుంబీకులను కలిసేందుకు వచ్చారా? అనేది తెలియాల్సి ఉంది. కాగా.. అన్నాచెల్లెళ్ల మధ్య సమస్యలను తొలగించేందుకు సజ్జల రాయబారం నడిపిన నేపథ్యంలో ఈ విషయంపై చర్చించేందుకు విజయమ్మ వచ్చినట్లు సమాచారం. దీనిపై పార్టీ వర్గాలు కానీ.. ప్రభుత్వ వర్గాలు కానీ ఎటువంటి స్పష్టత ఇవ్వని పరిస్థితి.

# సినిమా బండి డైరెక్టర్‌తో అనుపమ పరమేశ్వరన్ సెల్ఫీ.. నయా అప్‌డేట్ ఏంటో తెలుసా..?



ప్రేమమ్ సినిమాతో మూవీ లవర్స్ మనసు దోచేసింది మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ . ఈ భామ ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డతో కలిసి టిల్లు 2 సినిమాలో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఇప్పటివరకు యాక్టింగ్, డ్రెస్సింగ్ విషయంలో హద్దులు దాటకుండా హోమ్లీ అండ్ బబ్లీ లుక్‌లో కనిపించిన అనుపమ.. టిల్లు 2 సినిమాకు మాత్రం రూటు మార్చేసినట్టు పోస్టర్‌తో అర్థమవుతోంది.సిద్దుతో మంచి రొమాంటిక్ మూడ్‌లో ఉన్న స్టిల్‌తో హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే ఈ భామ తాజాగా సినిమా బండి డైరెక్టర్ ప్రవీణ్ కండ్రెగుల తో దిగిన సెల్ఫీ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ఈ సెల్ఫీ సీక్రెట్ ఏంటో తెలుసా..? అనుపమ తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అనుపమ హ్యాపీ మూడ్‌లో డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్‌తో చిల్ అవుట్ మూడ్‌లో దిగిన సెల్ఫీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రవీణ్–అనుపమ కాంబోలో రాబోతున్న సినిమా ఫీ మేల్ సెంట్రిక్ స్టోరీనా..? కాదా..? అనేది రానున్న రోజుల్లో క్లారిటీ రానుంది. సినిమా బండికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన విజయ్ దొంకడ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. వికాస్ వశిష్ట ప్రధాన పాత్రలో తెరకెక్కిన సినిమా బండి మంచి టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. మరి ఈ డైరెక్టర్ అనుపమతో ఎలాంటి సినిమా చేయబోతున్నాడన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

# అనుపమ సూపర్ హాట్ షో.. రూట్ మార్చేసిన కేరళ కుట్టి..

**ఈసారైనా కలిసొచ్చేనా?**





ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లకు టాలెంట్ బోలెడు ఉంటుంది.. కానీ అదృష్టం మాత్రం ఆవగింజలో సగం కూడా ఉండదు. అందుకే వాళ్లకు హిట్స్ సూపర్ హిట్స్ ఎన్ని ఉన్నా అవకాశాలు మాత్రం రావు. దానికి కారణం గ్లామర్ షోకు దూరంగా ఉండటమే. కావాలంటే అనుపమ పరమేశ్వరన్‌ను తీసుకోండి.. అందం ఉంది.. అభినయం ఉంది.. అద్భుతమైన టాలెంట్ కూడా ఉంది.. కానీ ఈమెకు అవకాశాలు మాత్రం రావట్లేదు. ఆమె కంటే తర్వాత వచ్చి అందాల ఆరబోతతో స్టార్ హీరోయిన్లు అయిన వాళ్లు చాలామంది ఉన్నారు. కెరీర్ మొదట్లో వరుస విజయాలతో దూసుకుపోయిన అనుపమ.. ఆ తర్వాత అదే జోరు కంటిన్యూ చేయడంలో దారుణంగా విఫలమైంది. పైగా రంగస్థలం లాంటి కొన్ని సినిమాలు చేజేతులా వదిలేసుకోవడంతో ఈ అమ్మడు కెరీర్ అప్పుడే గాడి తప్పింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు డజన్ సినిమాలు చేసింది కానీ.. ఒక్కటంటే ఒక్క హిట్ కూడా రాలేదు. మధ్యలో కొన్ని సినిమాలు అయితే ఎప్పుడు వచ్చి వెళ్లిపోయాయో కూడా తెలియదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ రేసులో ఉన్న అనుపమ పరమేశ్వరన్.. ఇప్పుడు కనీసం మీడియం రేంజ్ హీరోయిన్ కూడా కాదు. గ్లామర్ షో చేస్తున్నా.. ఈమెకు చెప్పుకోదగ్గ అవకాశాలు అయితే రావడం లేదు. దాంతో మరింత గ్లామర్ డోస్ పెంచాలని ఫిక్స్ అయిపోయింది అనుపమ. దానికి డీజే టిల్లు సీక్వెల్ నిదర్శనంగా నిలవనుంది. సిద్దు జొన్నలగడ్డ హీరోగా వస్తున్న ఈ సినిమాను మల్లిక్ రామ్ తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే చివరి దశకు వచ్చేసింది. సెప్టెంబర్ 15న సినిమా విడుదల కానుంది. రెండు రోజులుగా ఈ సినిమా గురించి సోషల్ మీడియాలో చర్చ జోరుగా జరుగుతుంది. దానికి కారణం సిద్దు కాదు.. అనుపమ అందాల ఆరబోత. కారులో ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం టాలీవుడ్ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఆ ఫోటోలో కనిపిస్తున్న తీరును బట్టి అనుపమ సినిమాలో ఏ రేంజ్ లో రెచ్చిపోయిందో అర్థం చేసుకోవచ్చు. కచ్చితంగా ఈ సినిమా తర్వాత అనుపమ మళ్లీ టాలీవుడ్ లో బిజీ అవుతుందని నమ్ముతున్నారు ఆమె అభిమానులు. మరోవైపు ఈ కేరళ కుట్టి కూడా అవకాశాల కోసం హాట్ షోతో పాటు ఇంటిమేట్ సీన్స్ చేయడానికి కూడా రెడీ అన్నట్టు సిగ్నల్స్ ఇచ్చేస్తుంది. మరి ఈ తెగింపు అనుపమ కెరీర్ కు ఎంత వరకు ఉపయోగపడుతుందో చూడాలి.

# ఇప్పటికీ లవర్ బాయ్‌లాగే చూస్తున్నారు



తెలుగు తెరపై 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 'బొమ్మరిల్లు' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించిన కథానాయకుడు సిద్ధార్థ్. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా 'టక్కర్'. దివ్యాంశ కౌశిక్ నాయికగా నటిస్తున్నది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్ పతాకాలపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. కార్తీక్ జి.క్రిష్ దర్శకుడు. ఈ సినిమా ఈ నెల 9న విడుదలవుతున్నది. ఈ సందర్భంగా తాజా ఇంటర్వ్యూలో చిత్ర విశేషాలు తెలిపారు హీరో సిద్ధార్థ్. ఆసక్తికరమైన కథ ఇది. ఇద్దరు వ్యక్తుల మధ్య సంఘర్షణ కొనసాగుతూనే ఉంటుంది. అది హీరో విలన్ మధ్య కావొచ్చు, హీరో హీరోయిన్ మధ్య కావొచ్చు. డబ్బు, వయసు, ఈగో వంటి అనేక అంశాలు ఈ ఘర్షణకు కారణమవుతుంటాయి. డబ్బు సంపాదించాలనే క్రమంలో హీరో ఒక కిడ్నాపర్‌గా మారిపోయే పరిస్థితులు ఎదురవుతాయి. లవ్, యాక్షన్, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ వంటి కమర్షియల్ అంశాలన్నీ కలిసిన చిత్రమిదని చెప్పుకోవచ్చు. తెలుగు ప్రేక్షకులు సినిమాను బాగా ప్రేమిస్తారు. కుటుంబంతో కలిసి థియేటర్స్‌కు వెళ్తారు. ఇప్పటికీ సిద్ధార్థ్ అంటే తెలుగు ఆడియెన్స్‌కు ఇష్టం. సిద్ధార్థ్ అంటే పక్కింటి కుర్రాడిలా ఉంటాడని, నాన్నతో సెంటిమెంట్ డైలాగ్స్ చెబుతాడని, లవర్ బాయ్‌లా కనిపిస్తాడనే ఇమేజ్ ఉంది. ఈ ముద్రతో అలాంటి అవకాశాలే వస్తుండేవి. నాకు అన్ని రకాల పాత్రల్లో నటించాలని, వైవిధ్యంగా తెరపై కనిపించాలని ఉండేది. అలా నా దారి మార్చి యాక్షన్, హారర్, థ్రిల్లర్ వంటి జానర్స్ ఎంచుకుంటున్నాను. ఈ క్రమంలోనే నిర్మాతగా మారాను. నేనొక ప్రేమ కథలో నటించి అది విజయవంతం అయితే మరో పదేండ్ల వరకు అలాంటి కథల్లోనే నటించమని అడుగుతుంటారు. ఆ టైప్ కాస్టింగ్‌ను బ్రేక్ చేసేందుకే 'టక్కర్' లాంటి వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నాను. తెలుగులో మంచి అవకాశాలు వస్తే తప్పకుండా ఇక్కడ వరుసగా సినిమాలు చేస్తాను. 'బొమ్మరిల్లు' సినిమా నా కెరీర్‌లో ఎంతో ప్రత్యేకం. అదొక అసాధారణ సినిమా. ఆ కథలోని భావోద్వేగాలను మరోసారి తీసుకురాలేం. అందుకే 'బొమ్మరిల్లు 2' అనే ప్రయత్నం చేయడం లేదు. ప్రస్తుతం మా నిర్మాణ సంస్థలోనే 'గృహం 2' చిత్రానికి సన్నాహాలు చేస్తున్నాం. అలాగే 'చిన్నా', 'ఇండియన్ 2', మాధవన్, నయనతారతో కలిసి 'టెస్ట్' అనే చిత్రంలో నటిస్తున్నా.

# డింపుల్ హయతికి హైకోర్టు షాక్..

## పోలీసుల విచారణకు రావాల్సిందేనని ఆదేశాలు



హైదరాబాద్, పోలీసు అధికారితో దురుసుగా ప్రవర్తించారనే అభియోగాలను ఎదుర్కొంటున్న సినీ నటి డింపుల్ హయతి, న్యాయవాది విక్టర్ డేవిడ్ పోలీసుల విచారణకు హాజరు కావాల్సిందేనని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ మేరకు వారిద్దరికీ సీఆర్‌పీసీ 41ఏ సెక్షన్ కింద నోటీసులు జారీ చేయాలని జూబ్లీహిల్స్ పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది. గత నెల 17న జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ వారిద్దరూ దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం జస్టిస్ జీ అనుపమా చక్రవర్తి విచారణ చేపట్టారు. పిటిషనర్లపై అసత్య అభియోగాలు నమోదు చేశారని, పోలీసులు అరెస్టు చేయకుండా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. ట్రాఫిక్ డీసీపీ ప్రోద్బలంతోనే ఆయన కారు డ్రైవర్ చేసిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపారు. ఏపీపీ గణేశ్ వాదిస్తూ, నటి డిపుల్ హయతికి పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేశారని చెప్పారు. కారును ధ్వంసం చేసినట్టుగా ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. వాదనల అనంతరం న్యాయమూర్తి పైఆదేశాలు జారీ చేశారు.

# పెళ్లి పీటలెక్కనున్న మరో టాలీవుడ్ భామ.. క్రేజీ గాసిప్‌లో నిజమెంత..?



నితిన్ హీరోగా వచ్చిన లై సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది చెన్నై సుందరి మేఘా ఆకాశ్ . ఈ సినిమా ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయింది. ఆ తర్వాత హిందీ, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసుకుంటూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఈ ఏడాది తెలుగులో రవితేజ నటించిన రావణాసురలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉన్న ఈ భామ వ్యక్తిగత జీవితంలో కీలక ముందడుగు వేయనుందట. మేఘా ఆకాశ్ పెళ్లి పీటలెక్కనుందన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ప్రముఖ రాజకీయవేత్త కుమారుడిని మేఘా ఆకాశ్ వివాహం చేసుకోబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై మేఘా ఆకాశ్ నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదు. మరి పెళ్లి వార్తలు పుకార్లేనా..? నిజమా..? అనే దానిపై మేఘా ఆకాశ్ ఏమైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. హీరోయిన్ లావణ్య త్రిపాఠి, టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ ఎంగేజ్‌మెంట్ జూన్ 9న జరగనున్న విషయం తెలిసిందే. మేఘా ఆకాశ్ ప్రస్తుతం శివ కందుకూరి నటిస్తోన్న మను చరిత్రలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. భరత్ పెదగాని డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన ఎక్కడ ఉంటాదిరో ఆ పిల్లా హమేషా హమేషా హఠాత్తుగా పాటలు మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుంటున్నాయి. తెలుగులో మరో సినిమాతోపాటు తమిళంలో కూడా ఓ ప్రాజెక్ట్ చేస్తోంది.

# ఇట్స్ అఫిషియల్.. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ఎంగేజ్‌మెంట్..

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి పెండ్లి పీటలు ఎక్కబోతున్నారని కొద్దిరోజులుగా ఫిలిం ఇండస్ట్రీలో వార్తలు వినిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ కూడా ఫిక్సయ్యిందని.. జూన్ 9న నిశ్చితార్థం ఉంటుందని ప్రచారం జరిగింది. ఇది నిజమేనని మెగా ఫ్యాన్స్ ఇప్పటికే ఫిక్సయినప్పటికీ.. అఫిషియల్ కన్ఫర్మేషన్ కోసం వెయిట్ చేస్తున్నారు. కానీ ఎంగేజ్‌మెంట్ డేట్ దగ్గరకు వచ్చినప్పటికీ అటు వరుణ్ తేజ్ గానీ.. ఇటు లావణ్య త్రిపాఠి గానీ ఇంతవరకు స్పందించలేదు. ఫిలిం ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్న ఈ వార్తలపై మెగా ఫ్యామిలీ కూడా రియాక్ట్ కాలేదు. దీంతో అసలు ఎంగేజ్‌మెంట్ ఉంటుందా? లేదా? అనే సందిగ్ధత ఫ్యాన్స్‌లో పెరిగిపోయింది. ఈ క్రమంలో మెగా టీమ్ నుంచి ఒక క్లారిటీ వచ్చింది. మెగా ఫ్యామిలీకి సన్నిహితుడైన శివచెర్రీ వరుణ్, లావణ్య ఎంగేజ్‌మెంట్‌ను కన్ఫార్మ్ చేశాడు.






# ఏడాదికి మూడు సినిమాలు చేస్తా!



ప్రభాస్ కథానాయకుడిగా నటించిన పౌరాణిక చిత్రం 'ఆదిపురుష్'. ఓం రౌత్ దర్శకత్వం వహించారు. రామాయణం ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రంలో ప్రభాస్ రాఘవుడి పాత్రలో కనిపించనున్నారు. కృతిసనన్ సీత పాత్రను పోషిస్తున్నది. ఈ నెల 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. మంగళవారం తిరుపతిలో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాస్ మాట్లాడుతూ 'ఈ సినిమా కోసం టీమ్ అంతా ఎనిమిది నెలలు శ్రమించాం. ఇలాంటి భారీ స్థాయి చిత్రాల్ని తీసే సందర్భంలో సమస్యలు రావడం సహజం. ఈ సినిమాకు ఆరంభం నుంచి కష్టాలు ఎదురయ్యాయి. అన్నింటిని తట్టుకొని దర్శకుడు ఓం రౌత్ గొప్ప సంకల్పంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఈ సినిమా నాకు ఓ భావోద్వేగ ప్రయాణం. ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చింది. ఈ సినిమా గురించి చిరంజీవి గారికి చెప్పినప్పుడు రామాయణ కథలో నటించడం అరుదైన అవకాశమని ప్రశంసించారు. ఇక నుంచి ఏడాదికి మూడు సినిమాలు చేస్తా. అందరూ నా పెళ్లి గురించే అడుగుతున్నారు. పెళ్లి ఎప్పుడు చేసుకున్నా తిరుపతిలో చేసుకుంటా (నవ్వుతూ)' అన్నారు. దర్శకుడు ఓం రౌత్ మాట్లాడుతూ 'భారతీయులందరూ మెచ్చే సినిమా ఇది. నిర్మాత భూషణ్‌కుమార్ గారు నాపై గొప్ప బాధ్యత పెట్టారు. ప్రభాస్ వల్లే ఈ సినిమాను ఇంత గొప్పగా తీర్చిదిద్దాను' అన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.? సెటిల్మెంట్ లేనా.?

## వేల్పుల సంజయ్



- నార్త్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని జోనల్ కమిషనర్
- అక్రమ నిర్మాణదారులతో సెటిల్మెంట్ల కు పాల్పడుతున్న జోనల్ సిపి
- అక్రమ నిర్మాణాలకు నోటీసులు కూడా ఇవ్వకుండా ప్రోత్సహిస్తున్న ఏసీపి ముంతాజ్ బేగం
- లంచాలే పరమావధిగా అక్రమ నిర్మాణాలే డ్యూటీ గా చైన్ మెన్ ల వ్యవహారం
- అవినీతిని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలమైన విజిలెన్స్ విభాగం





**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గం లోని సీతాఫలమండి డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని భూ పరిరక్షణ సమితి సభ్యుడు వేల్పుల సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతాఫలమండి డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్ వద్ద 12-10-229/3 అక్రమంగా 5 అంతస్తుల కమర్షియల్ నిర్మాణం తో పాటు ఏలాంటి అనుమతులు లేకుండా గోడౌన్ నిర్వహిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని గత నెల రోజుల నుంచి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి, డిప్యూటీ కమిషనర్ దశరథ్ కు, జోనల్ సిపి కి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకుండా కాలక్షేపం చేయడం వెనక ఎంత లంచాలు తీసుకున్నారో తెలపాలని డిమాండ్ చేశారు. స్థానిక కార్పొరేటర్ సామల హేమ కనుసైగల్లో వందలలో అక్రమ అపార్ట్మెంట్లో నిర్మాణం జరుగుతుందని కేవలం రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అక్రమ అపార్ట్మెంట్లు నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ కార్పొరేటర్ హేమ అవినీతికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు కూడా లంచాలకు ఆశపడి అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తే ఇక చర్యలు ఎవరు తీసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. నార్త్ జోన్ పరిధిలో లంచాలు తీసుకోవడమే అధికారులకు డ్యూటీగా మారిందని అందుకోసమే సీతాఫలమండి డివిజన్ లో ఒక్క అక్రమ నిర్మాణాలపై కూడా చర్యలు తీసుకొని కూల్చివేతలు చేయకుండా లంచాలు తీసుకొని సెటిల్మెంట్లు చేసుకుని మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తు జోనల్ కమిషనర్ను కలసి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకుంటే ఇక జోనల్ కమిషనర్ ఉండి ఎవరికి ప్రయోజనం అక్రమ నిర్మాణదారులకు తప్ప ప్రజలకు కాదన్నారు. ప్రజల సొమ్ము నీ జీతాలుగా తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం సిగ్గుచేటుగా ఉందన్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఏసీపి ముంతాజ్ బేగం అక్రమ నిర్మాణాలను బాగా ప్రోత్సహిస్తున్నారని చైన్ మెన్ లు భారీగా అక్రమ నిర్మాణదారుల నుండి లంచాలు తీసుకొని వాటిని కాపాడడం సిగ్గుచేటుగా మారిందన్నారు. కార్పొరేటర్ సామల హేమ కనుసైగల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే నార్త్ జోన్ కార్యాలయం ముందు భూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులను కలుపుకొని ధర్నా చినిరపిస్తామని వేల్పుల సంజయ్ హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లు చేయడం ఎంతవరకు సమంజసమో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలపాలన్నారు ఈ అక్రమ నిర్మాణం పై జరుగుతున్న అవినీతిని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామని సంజయ్ తెలిపారు.

# ఏ "త్రీ" బాల్ ఎవరి చేతిలో ఉంది.?

## - ఎవరెవరికి వాటాలు.?

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** వ్యవసాయ చట్టం అంటే ఏమిటి అంటున్నారు బోయిన్పల్లి మార్కెట్లో కొందరు. చట్టం చుట్టం పక్కకు పెడితే మాకేంటి అంటున్నారు మరి కొందరు.అసలు బోయిన్ పల్లి మార్కెట్ నిర్మాణం 2002 డిసెంబర్ నాటికి పూర్తి అయ్యింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మోండా మార్కెట్ నుంచి విడిపోయిన తర్వాత బోయిన్ పల్లి మార్కెట్ యార్డు గా ఆవిర్భావించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ గా నామకరణం చేసిన తెలంగాణ ప్రభుత్వం. ఇంత వరకు ఓకే.వ్యవసాయ మార్కెట్ నిబంధనల ప్రకారం కమీషన్ ఏజెంట్లకు , ట్రైడర్స్ కి అలైన్మెంట్ చేసిన ధృవపత్రంలో క్లుప్తంగా పొందుపరిచిన నియమ నిబంధనలు.అవి ఏమిటంటే సదరు షాపు యాజిమాని అనివార్య కారణాల వల్ల వ్యాపారం చేయలేకపోతే అతని వారుసులు వ్యాపారం నిర్వహించే ప్రక్రియ అలైన్మెంట్ ధృవపత్రంలో సెక్షన్ తో సహా లిఖించబడినది, అయిన కూడా బోయిన్పల్లి మార్కెట్లో మాత్రం రూల్స్ కి విరుద్ధంగా





దుకాణాలు విక్రయిస్తున్నారు. బోయిన్పల్లి మార్కెట్లో ట్రేడర్స్ గాని, కమీషన్ ఏజెంట్లు గాని వ్యాపారం చేయలేకపోతే తిరిగిమార్కెట్ శాఖ కు అప్పగించి, అప్పటి మార్కెట్ వాల్యూని తీసుకుని దుకాణం అప్పజెప్పాలి. కానీ ఇక్కడే అసలు ట్రిక్ ప్లే చేస్తున్నారు మార్కెట్ అధికారులు, కమీషన్ ఏజెంట్లు.కేటాయించిన షాపు విక్రయించే ముందు పార్టనర్ పేరుతో తొంభై ఎనిమిది శాతం, మిగతాది వర్జినల్ యాజిమానికి సంబంధించిన వాటా రెండు శాతం గా లిఖితపూర్వకంగా రాసుకొనిఇష్టానుసారంగా వ్యాపారం నిర్వహిస్తున్నారు.ఇదే మార్కెట్లో గత పన్నెండు సంవత్సరాల క్రితం ఓ కమీషన్ ఏజెంట్ తనతో వ్యాపారం కొనసాగించిడం కష్టమని తెలుసుకుని స్వచ్ఛందంగా వ్యవసాయ శాఖ అధికారులకు తనకు కేటాయించిన దుకాణం అప్పజెప్పాడంతో అప్పటి మార్కెట్ ధర ప్రకారం సంబంధింత యజిమానికి (అలైన్మెంట్ అయిన వ్యక్తి) రుసుము చెల్లించారు మార్కెట్ అధికారులు.కానీ ప్రస్తుతం బోయిన్ పల్లి మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు వ్యాపారం చేయలేక ఇతరులకు విక్రయిస్తుంటే అధికారులు చట్టం లో ఉన్న లొసుగులు ఆధారంగా మాకేంటి అంటూ బాహాటంగానే నిలదీయడంతో, తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా తయారైంది బోయిన్ పల్లి మార్కెట్ యార్డు అధికారులది. అదిగాక గత నాలుగు నెలలుగా పాలకమండలి అధికారులకు సహకరించకపోవడంతో పాలకమండలిలో చీలికలు తెచ్చి ఓ వర్గాన్ని రెచ్చగొడుతూ ఆ వర్గం తో పనులకు పదును పెడుతున్నారు.దీనికి తోడు పాలక మండలి లో వైస్ చైర్మన్ ఆట రసవత్తరంగా సాగుతోంది.ఆయనకు తోడు మరో డైరెక్టర్ తోడుకావడంతో విషయం మరింత బలంగా మారి , అస్మదీయులకు మనం కలిసి సహాయ సహకారం అందించాలని తీర్మానం చేసుకున్నారు . అసలు ఏ "త్రీ" ఎవరిది ? ఎవరు పై కప్పులు ఊడుతున్నాయని ఉన్నత శ్రేణి అధికారి ఎల్ శ్రీనివాస్ కి ఫిర్యాదు చేశారు.అసలు ఫిర్యాదు చేసింది మిర్యాల నరేంద్రనే నా అంటే కాదు, వారి వారసుల అంటే అది కూడా కాదు . అసలు నిజంగా కేటాయించిన దుకాణం యజమాని మిర్యాల నరేంద్రనే అంటే జవాబు లేదు అధికారుల వద్ద, అసలు ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తి ఏ కమీషన్ ఏజెంట్ అయిన సరే వ్యవసాయ చట్టానికి అనుగుణంగా వ్యవహరించాలే తప్ప,1966 వ్యవసాయ చట్టం ప్రకారం వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటే మాత్రం గ్రేడ్ వన్ అధికారి చర్యలు చేపట్టాలని చట్టంలో ఉంది.కానీ ఇక్కడే అధికారులు, ఓ వర్గం ఒక్కటై వ్యవసాయ చట్టానికి తూట్లు పొడిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు తెలంగాణ ప్రభుత్వం పరువూ ప్రతిష్ఠ కి భంగం కల్గిస్తున్నారంటే వారి రికవరీ ఏ విధంగా ఉందో ఆలోచిస్తేనే భయపడాల్సిన దుస్థితి ఏర్పడింది.అసలు ఈ బాల్ రెడ్డి ఎవరు ? ఆయనకు ఏ "త్రీ"తో సంబంధం ఏమిటి ? గతంలో మిర్యాల నరేంద్ర వద్ద ఏ "త్రీ" షాపు లో పార్టనర్ గా ఉన్న వ్యక్తా.అయితే పూర్తి బాధ్యతలు ఆయనకు ఉంటాయా ? గతంలో మార్కెట్ యార్డు నిధులతో ఏ "త్రీ" దుకాణం ముందు హ్యాండ్ పంపు బోర్ వేస్తే, సార్ (బాల్ రెడ్డి) దాన్ని తొలగించి ఆ స్థలంలో కిరాయి కి ఇవ్వడం జరిగింది,అదిగాక మరొఎత్తగడ తో పబ్లిక్ టాయిలెట్స్ ని తొలగించిన ఈ మేధావి.మార్కెట్కి వచ్చే రైతులకు, కమీషన్ ఏజెంట్లకు, గుమాస్తాలకు,హమాలీలకు,చాటగాండ్లకు, నిత్యం వేలాదిమంది కొనుగోలు దారులు మార్కెట్ యార్డు కు వచ్చే వాళ్లకు సంబంధించిన మూత్రశాలను తొలగించి అందరి ఇబ్బందులకు కారణం అయ్యారు.గతంలో అందరికీ ఉపయోగపడే హ్యాండ్ పంపు, మూత్రశాల తొలగించిన నా పై ఎలాంటి చర్యలు తీసుకోలేదుమార్కెట్ యార్డు. కాబట్టి ఈ సారి మరొ అడుగు ముందుకు వేసి ఉన్నత అధికారుల అనుమతులు లేకుండానే ( ప్రభుత్వం ఆస్తి ని సొంత నిర్ణయంతో దుకాణం పై కప్పు తొలగించడం చట్టరీత్యా నేరం) షాపు పై కప్పు తొలగించడం ఆయనకు ఆయనే సాటి. అసలు ఇలాంటి వ్యక్తులు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన అధికారులు నిమ్మకు నిరెత్తకుండా వ్యవహరించడం , అలాంటి అస్మదీయులకు చేదోడు వాదోడుగా ఉండడం వల్ల అందరికీ అధికారుల పట్ల నమ్మకం కోల్పోతుంది.విశ్వసనీయ సమాచారం మొన్న బోయిన్ పల్లి మార్కెట్లో పాలకమండలి సమావేశంలో ముఖ్యంగా చర్చకి వచ్చిన అంశం ఏమిటంటే అనుమతి లేకుండా పై కప్పు కూల్చడం , మిర్యాల నరేంద్ర పార్టనర్ బాల్ రెడ్డికి వత్తాసు పలుకుతూ నిర్ణయం తీసుకోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. ఏదేమైనా ఏ "త్రీ" విషయం లో దూకుడు గా వ్యవహరించిన వైస్ చైర్మన్, డైరెక్టర్ ఇద్దరికీ మార్కెట్ చట్టం తెలియక పోతే అధికారులు చెప్పాలి

కానీ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు మరొ రకంగా ఉంటాయని చెప్పాల్సిన అధికారులు బాధ్యత మరచి వ్యవసాయ చట్టానికే తూట్లు పొడుచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు.గతంలో పై కప్పులు ఊడిపోతే గ్రేడ్ వన్ అధికారి సందర్శించిన తరువాత అనుమతి మంజూరు చేశారు,అది కూడా అలైన్మెంట్ అయిన కమీషన్ ఏజెంట్ కి మాత్రమే అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అసలు బోయిన్ పల్లి మార్కెట్లో పైకప్పు లు ఊడిపడిపోతున్న దుకాణాలు ఎన్ని ? ఇప్పటి వరకు ఎంతమంది పై కప్పు విషయం లో ఫిర్యాదు చేశారు. వారికి యార్డు అధికారులు ఇచ్చే సమాధానం ఏమిటి ? పరిశీలించిన తర్వాత అనుమతులు మంజూరు చేస్తామనడం వారిని ఇబ్బందులకు గురి చేస్తు కాలయాపన చేస్తూ కమీషన్ ఏజెంట్లను నానారకాలుగా పరిషాన్ చేస్తున్న యార్డు అధికారులు.అనుకూలమైన వ్యక్తులు వారి దృష్టి కి వస్తే మాత్రం ఆగమేఘాల పై అనుమతులు మంజూరు చేయడం పట్ల అందరికీ అర్థం అవుతుంది వారి చిత్తశుద్ధి.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్ యార్డు లో వ్యాపారం చేయాలంటే గట్స్ ఉన్న బిజినెస్ మ్యాన్ కావాల్సిందే.ఇప్పటి కైనా ఉన్నత అధికారులు స్పందిస్తే కానీ మార్కెట్ పూర్వ వైభవం వస్తుందని కమీషన్ ఏజెంట్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రపంచం గమనిస్తోంది: జైశంకర్

- విదేశాలకు వెళ్లినప్పుడు భారత్‌పై విమర్శలు రాహుల్ కు అలవాటేనన్న జైశంకర్
- దేశ అంతర్గత విషయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రస్తావించడం దేశప్రయోజనం కాదని హితవు
- రాహుల్ గాంధీ ఇటీవల అమెరికాలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన జైశంకర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) :** విదేశాలకు వెళ్లిన సందర్భంలో భారత్‌పై విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి అలవాటేనని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ అంతర్గత విషయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రస్తావించడం దేశ ప్రయోజన హితం కాదన్నారు. అమెరికాలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను జైశంకర్ ప్రస్తావిస్తూ... ఆయన వ్యాఖ్యలను ప్రపంచం గమనిస్తోందన్నారు.

## తెలంగాణలో పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు



**హైదరాబాద్,(ప్రశ్న న్యూస్)** రానున్న రెండు రోజుల్లో తెలంగాణలో పలుచోట్ల తేలిక పాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. నేటి నుండి శుక్రవారం ఉదయం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, మహబూబ్ నగర్, నాగ ర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరు పులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదిలాబాద్, కుమురం బీమ్ అసిఫా బాద్, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడా వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం నుండి శనివారం ఉదయం వరకు సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, మెదక్, నాగర్ కర్నూలు, జోగులాంబ గద్వాల తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదిలాబాద్, కుమురం బీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నల్గొండ, సూర్యాపేట తదితర జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ఇక్కడ ఎల్లో అలర్ట్ ను జారీ చేసింది వాతావరణ కేంద్రం.

## రెజర్ల 5 డిమాండ్లు.. 15 వరకూ వేచిచూడమన్న కేంద్రం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషన్ సింగ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళన మరో కీలక మలుపు తిరిగింది. కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆహ్వానం మేరకు రెజర్లు బజ్రంగ్ పూనియా సాక్షి మాలిక్ సుమారు ఆరు గంటల సేపు ఆయన నివాసంలో సమావేశమయ్యారు. 5 డిమాండ్లతో కూడిన లిఖిత పూర్వక ప్రతిపాదనను మంత్రికి రెజ్లర్లు సమర్పించినట్టు తెలుస్తోంది. కాగా, ఈనెల 15వ తేదీతో దర్యాప్తు పూర్తవుతుందని, అంతవరకూ వేచిచూడాలని కేంద్రం రెజ్లర్లను కోరింది.

**బజ్రంగ్ పూనియా ఏం చెప్పారంటే..?** కేంద్ర మంత్రితో సమావేశానంతరం రెజ్లర్ బజ్రంగ్ పూనియా మాట్లాడుతూ, పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించామని, పోలీసు విచారణ జూన్ 15తో పూర్తవుతుందని, అంతవరకూ ఎలాంటి నిరసన చేపట్టవద్దని మంత్రి కోరారని చెప్పారు. మహిళా రెజ్లర్ల భద్రతను తాము చూసుకుంటామని కూడా హామీ ఇచ్చారని తెలిపారు. తాము సైతం రెజ్లర్లపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను వెనక్కి తీసుకోవాలని కోరామని, అందుకు మంత్రి అంగీకరించారని చెప్పారు.

**15న దర్యాప్తు పూర్తి, 30న డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు** కాగా, రెజ్లర్లతో సమావేశానంతరం మీడియాతో మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆరు గంటల సేపు సుదీర్ఘంగా రెజ్లర్లతో తాను చర్చలు జరిపినట్టు చెప్పారు. ఈనెల 15వ తేదీ కల్లా దర్యాప్తు పూర్తవుతుందని, చార్జిషీటు సమర్పిస్తారని తాను రెజ్లర్లకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు ఈనెల 30న జరుపుతామని మంత్రి తెలిపారు.

**రెజర్ల డిమాండ్లివే..** కాగా, జాతీయ మీడియా కథనాల ప్రకారం, మంత్రి అనురాగ్ ఠాకూర్ ముందు రెజ్లర్లు 5 డిమాండ్లను ఉంచారు.

బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవిని మహిళకు అప్పగించాలని, సమాఖ్యలో బ్రిజ్ భూషణ్, ఆయన కుటుంబ సభ్యులకు చోటు కల్పించరాదని, రెజ్లింగ్ సమాఖ్యలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో పాలక మండలికి ఎన్నికలు నిర్వహించాలని, జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తతల కారణంగా తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588